# మన నేషనలిస్ట్ వాయిస్
తెలుగు దిన పత్రిక

RNI : TGTEL/25/A4284

www.manananationalistvoice.com epaper.manananationalistvoice.com

రిపోర్టర్లు కావలెను
తెలుగులో రాయగల సమర్థత, సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు.
తెలుగు రాష్ట్రాలలో సంచనాలు సృష్టిస్తున్న నేషనలిస్ట్ వాయిస్ మీకు సరైన వేదిక.. అన్ని జిల్లాల, మండలాల మరియు నియోజకవర్గాల పరిధిలో పనిచేసేందుకు అవకాశం కల్పింస్తోంది. రిపోర్టర్లు కావాలి.
ఇంకెందుకు ఆలస్యం...
9666023180.8096660656 నంబర్లకు

ప్రచురణ: తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ | సంపుటి : 01 | సంచిక : 171 | 19 మంగళవారం, మే 2026 | పేజీలు :12 | వెల: రూ. 3/-

హైదరాబాద్, నిజామాబాద్, వరంగల్, కరీంనగర్, రంగారెడ్డి, ఆదిలాబాద్, మెదక్, నల్గొండ, మహబూబ్ నగర్, ఖమ్మం, విజయవాడ, గుంటూరు, అమరావతి, క్రిష్ణ, గోదావరి, కర్నూలు, చిత్తూరు, కడప, ప్రకాశం, శ్రీకాకుళం


02

## నిర్ణీత గడువులోగా ప్రాజెక్టులు పూర్తి

అధికారులకు సిఎం చంద్రబాబు ఆదేశం

## ముంబై-అహ్మదాబాద్ హైవేపై ఘోర రోడ్డు ప్రమాదం..
## 12 మంది దుర్మరణం




## మహారాష్ట్రలో ఘోర ప్రమాదం ట్రక్కును ఢీకొన్న కంటెయినర్ 12 మంది మృతి

**ముంబై,మే18నేషనలిస్ట్ వాయిస్**

మహారాష్ట్రలోని పాల్ఘర్ జిల్లాలో రోడ్డు ప్రమాదం జరిగింది. పెల్లిఒ బృందందతో వెళు తున్న ట్రక్కును కంటెయినర్ ఢీకొనడంతో పదిమంది దుర్మరణం చెందారు. వివరాలు 2లో

## మ్యూజియాలు జీవన విధానానికి అద్దం పట్టే జ్ఞాన కేంద్రాలు

- భావితరాలకు భద్రపరచిన అమూల్య వారసత్వ సంపద
- అంతర్జాతీయ మ్యూజియం దినోత్సవంలో మంత్రి జూపల్లి



**హైదరాబాద్,మే18నేషనలిస్ట్ వాయిస్**

మ్యూజియాలు అనేవి కేవలం పురాతన వస్తువుల నిల్వ కేంద్రాలు మాత్రమే కావని, అవి మన నాగరికత, సంస్కృతి, చరిత్ర, సంప్రదాయాలు, జీవన విధానానికి అద్దం పట్టే జ్ఞాన కేంద్రాలని పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. ప్రపంచ వారసత్వ సంపదను రక్షించడం అనేది కేవలం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదని, సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని గుర్తు చేశారు. వివరాలు 2లో

## రోడ్లపై నమాజ్ చేస్తామంటే కుదరదు

ముస్లింలకు సిఎం యోగీ ఆదిత్యానాథ్ హెచ్చరిక


02



## కేరళం సిఎంగా సతీశన్ ప్రమాణం

- ఆయనతోపాటు 20 మంది మంత్రులకు ఛాన్స్
- హాజరైన రాహుల్, ప్రియాంక, ఖర్గే, రేవంత్ రెడ్డి

02

## ప్రమాదాల సమయంలో 'గోల్డెన్ అవర్' కీలకం

- తక్షణం స్పందిస్తే ప్రమాదాల నివారణ సాధ్యం
- మాక్ డ్రిల్ ప్రారంభించిన మంత్రి పొంగులేటి

**హైదరాబాద్,మే18నేషనలిస్ట్ వాయిస్**

ప్రకృతి విపత్తుల సమయంలో ప్రజల ప్రాణాలను కాపాడడం, వీలైనంత వరకూ ఆస్తులకు నష్టం కలగకుండా చూడడమే లక్ష్యంగా ప్రభుత్వ పనిచేస్తోందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. వివరాలు 2లో




## మరింత పటిష్టంగా భారత్-నార్వే బంధం

- ఇంధనం, ఆవిష్కరణలు, సాంకేతికతలలో సహకారం
- ఇరు దేశాల మధ్య గ్రీన్ స్ట్రాటజిక్ పార్ట్నర్‌షిప్ ఏర్పాటు
- నార్వే పర్యటనలో ప్రధాని మోడీ కీలక ప్రకటన


02

## బెంగాల్ ప్రభుత్వం కీలక నిర్ణయం

- మత ఆధారిత సంక్షేమ పథకాలు రద్దు
- ఇమామ్‌లు, పూజరులకు గౌరవ వేతనం రద్దు
- అన్నపూర్ణ పథకం కింద అర్హులైన మహిళలకు 3వేల సాయం



02

## ఈపీసెట్ 2026 లో ఎంజేపి విద్యార్థుల హవా

516 ర్యాంక్ సాధించిన హర్షిణి

అగ్రికల్చర్, ఫార్మసీ విభాగంలో ఐదువేల లోపు ర్యాంకులు

ఇంజనీరింగ్ లో 10వేల లోపు ర్యాంకులు

విద్యార్థులకు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం అభినందన


02



## నక్సల్స్ రహిత రాష్ట్రంగా తెలంగాణ

02

- కృషి చేసిన పోలీస్ అధికారులను సన్మానం
- వారి కృషి అసామాన్యమని మంత్రి అమిత్ షా కితాబు

## కేరళ లోనూ మహిళలకు ఉచిత బస్సు



- సీనియర్ సిటిజన్స్ కోసం ప్రత్యేక విభాగం
- ఆశావర్కర్ల గౌరవ వేతనం 3వేలకు పెంపు
- కేరళ సిఎం సతీశన్ కీలక నిర్ణయాలు

**తిరువనంతపురం,మే18నేషనలిస్ట్ వాయిస్**

కేరళలోనూ మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం అందుబాటులోకి వచ్చింది. కేరళం ముఖ్యమంత్రిగా సోమవారం నాడు ప్రమాణస్వీకారం చేసిన వీడి సతీశన్ తొలి క్యాబినెట్ సమావేశంలోనే కీలక సంక్షేమ, పాలనా సంబంధిత నిర్ణయాలను ప్రకటించారు. వివరాలు 2లో

# వరంగల్ పోలీసుల వినూత్న చర్య రౌడీ షీటర్లతో రోడ్డుపై కవాతు

**వరంగల్ నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి మే 1 8**

వరంగల్ మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్ పరిధిలో గల రౌడీషీటర్లను స్టేషన్కు పిలిపించి కౌన్సిలింగ్ ఇచ్చిన మిల్స్ కాలనీ సీఐ రమేష్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రౌడీ షీటర్లు ఇకనైనా బుద్ధి మార్చుకొని ఇలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా ఉండాలని ఎవరైనా అవాంఛనీయ సంఘటనలు చేసినట్టు తెలిస్తే కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్ నుండి ఇలా వరంగల్ ఎమ్మార్వో ఆఫీస్ వరకు రౌడీషీటర్లను మండుటెండలో నడిపించుకుంటూ వెళ్లి ఎమ్మార్వో ఇక్బాల్ ముందు హాజరు పరిచి బైండోవర్ చేశారు. ఈ చర్యతో రౌడీషీటర్లకు వణుకు పుట్టే విధంగా చేసిన మిల్స్ కాలనీ సీఐ రమేష్ ను ప్రజలు అభినందించారు.

మొదటిపేజీ తరువాయి

# నిర్ణీత గడువులోగా ప్రాజెక్టులు పూర్తి

**అమరావతి,మే18నేషనలిస్ట్ వాయిస్**

నిర్దేశిత గడువులోగా ఇరిగేషన్ ప్రాజెక్టులు పూర్తి కావాలని సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు. పోలవరం సహా సాగునీటి ప్రాజెక్టులను త్వరగా పూర్తి చేయాలన్నారు. ఇందుకు కార్యాచరణతో ముందుకు సాగాలన్నీరు. ఈ మేరకు ప్రాజెక్టులపై సోమవారం ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో జలవనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, సీఎస్ సాయి ప్రసాద్, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. నీటి నిర్వహణలో సాగునీటి సంఘాలతోపాటు ప్రజలను కూడా భాగస్వాములను చేసేలా చర్యలు చేపట్టాలని సీఎం దిశానిర్దేశర చేశారు. భూగర్భ జలాలను సద్వినియోగం చేసుకునేలా స్వల్ప, మధ్య, దీర్ఘకాలిక ప్రణాళికలను సిద్ధం చేయాలని ఆదేశించారు.

మొదటిపేజీ తరువాయి

## మ్యూజియాలు జీవన విధానానికి అద్దం పట్టే జ్ఞాన కేంద్రాలు

తెలంగాణలో పరమార జగద్దేవుని శాసనాలు, స్టకో స్కప్చర్స్ ఇన్ సెంటెనరీ మ్యూజియం అనే పుస్తకాలతో పాటు బ్రోషర్లను మంత్రి జూపల్లి ఆవిష్కరించారు. సందర్భంగా మంత్రి జూపల్లి మాట్లాడుతూ.. ఒక దేశ గొప్పతనం, నాగరికత, సంస్కృతి, సాంప్రదాయాలు అన్నీ మ్యూజియాలు, వారసత్వ సంపద ద్వారానే భావితరాలకు చేరుతాయని అన్నారు. ఎటువంటి సాంకేతిక పరిజ్ఞానం, పరికరాలు లేని కాలంలో అద్భుతమైన కట్టడాలను మన పూర్వీకులు నిర్మించారని, వాటిని చూసి తరించక పోతే జీవితం సంపూర్ణం కాదని తెలిపారు. ÷ామప్ప దేవాలయానికి ప్రపంచ వారసత్వ జాబితాలో స్థానం లభించడం తెలంగాణ చరిత్రకు అంతర్జాతీయ గుర్తింపును తీసుకువచ్చిందని, ఈ వారసత్వ కట్టడాలను ప్రపంచానికి పరిచయం చేయడం ద్వారా తెలంగాణను అంతర్జాతీయ పర్యాటక పటంలో మరింత ప్రతిష్టాత్మకంగా నిలపాలని ప్రభుత్వం సంకల్పించిందని పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం వారసత్వ సంపద పరిరక్షణ, మ్యూజియాల అభివృద్ధి, చారిత్రక కట్టడాల సంరక్షణకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని చెప్పారు.

మొదటిపేజీ తరువాయి

## మరింత పటిష్టంగా భారత్-నార్వే బంధం

**న్యూఢిల్లీ,మే18నేషనలిస్ట్ వాయిస్**

భారత్-నార్వే సంబంధాలను కొత్త స్థాయికి తీసుకెళ్లే దిశగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కీలక ప్రకటన చేశారు. ఇరు దేశాల మధ్య గ్రీన్ స్ట్రాటజిక్ పార్ట్నర్షిప్ను ఏర్పాటు చేస్తున్నట్టు ప్రకటించారు. అలాగే స్వచ్ఛ ఇంధనం, సముద్ర రంగం, ఆవిష్కరణలు, సాంకేతికతలలో సహకారాన్ని మరింత బలోపేతం చేయనున్నట్లు ప్రధాని తెలిపారు.పహల్గాం ఉగ్రదాడి అనంతరం భారత్కు మద్దతుగా నిలిచినందుకు నార్వే ప్రభుత్వానికి మోదీ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా రాజకీయ, ఆర్థిక అస్థిరత పెరుగుతున్న సమయంలో భారత్-యూరప్ భాగస్వామ్యం మరింత కీలకమైందని మోదీ పేర్కొన్నారు. ప్రజాస్వామ్యం, అంతర్జాతీయ నిబంధనలు, శాంతి భద్రతల పరిరక్షణలో భారత్, యూరప్ కలిసి పనిచేస్తున్నాయని తెలిపారు. భారత్-ఈయూ మధ్య చారిత్రక ఒప్పందంతో భారత్, నార్వేకు అనేక ప్రయోజనాలున్నాయని ప్రధాని మోదీ పేర్కొన్నారు. భారత్-నార్వే మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యం కుదిరిందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఇస్రో-నార్వే స్పేస్ ఏజెన్సీ మధ్య ఒప్పందం కుదిరిందని, పరిశోధనల కోసం నార్వే సహాయం తీసుకుంటామని పేర్కొన్నారు. నార్వే సంస్థలు భారతదేశంలో గ్రీన్ ఎనర్జీ, షిప్పింగ్, బ్లూ ఎకానమీ, డిజిటల్ టెక్నాలజీ రంగాల్లో పెట్టుబడులు పెట్టాలని మోదీ ఆహ్వానించారు. అలాగే ఆర్కిటిక్ పరిశోధనలు, అంతరిక్ష రంగం, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, సెమీకండక్టర్లు, డిజిటల్ ఇన్నోవేషన్ వంటి రంగాల్లో కూడా భారత్-నార్వే కలిసి పనిచేయనున్నట్లు తెలిపారు.

మొదటిపేజీ తరువాయి

## ఈపీసెట్ 2026 లో ఎంజేపి విద్యార్థుల హవా

**హైదరాబాద్,మే18నేషనలిస్ట్ వాయిస్:**

మహాత్మా జ్యోతిబా పూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ రెసిడెన్షియల్ విద్యాసంస్థల సోసైటీ విద్యార్థులు ఈఏపీసెట్-2026 ఫలితాల్లో ప్రతిభ కనబరిచారు. అగ్రికల్చర్ , ఫార్మసీ మరియు ఇంజనీరింగ్ విభాగంలో ఉన్నత విద్యా కోర్సుల కోసం నిర్వహించిన ఈ ప్రవేశ పరీక్షలో 3781 మంది విద్యార్థులు క్వాల్గి÷ అయ్యారు. వీరిలో ఐదువేల లోపు ర్యాంక్ 46మంది విద్యార్థులు, పదివేల లోపు ర్యాంక్ 178 మంది విద్యార్థులు సాధించారు. అగ్రికల్చర్, ఫార్మసీ విభాగంలో హర్షిణి (516వ ర్యాంక్), కల్పిత (1315 ర్యాంక్), కె. శ్రవణ్ కుమార్ (1377 ర్యాంక్), టి. నవ్య(1692 ర్యాంక్) అత్యుత్తమ ర్యాంక్ సాధించగా, ఇంజనీరింగ్ విభాగంలో బి. అనిరుధ్ (3513 ర్యాంక్ ), జి. వినోద్ కుమార్ (3568 ర్యాంక్ ), ఎన్. రుషిక్ వర్మ (4433 ర్యాంక్) సాధించారు. అగ్రికల్చర్, ఫార్మసీ విభాగంలో మొత్తం 1626 మంది ఎంజెపి విద్యార్థులు క్వాల్గి÷ కాగా వీరిలో ఐదు వేల లోపు ర్యాంక్ సాధించిన వారు 43 మంది విద్యార్థులు, పదివేల లోపు ర్యాంక్ సాధించిన వారు 122 మంది విద్యార్థులు ఉన్నారు. 20000 లోపు ర్యాంక్ 247 మంది విద్యార్థులు, 40000 లోపు ర్యాంక్ 703 మంది విద్యార్థులు సాధించారు. ఇంజనీరింగ్ విభాగంలో 2155 మంది విద్యార్థులు క్వాల్గి÷ కాగా వారిలో 5000 లోపు ర్యాంక్ ముగ్గురు విద్యార్థులు, 10000 లోపు ర్యాంక్ 56 మంది విద్యార్థులు, 20000 లోపు ర్యాంక్ 167 మంది విద్యార్థులు, 40000 లోపు ర్యాంక్ 412 మంది విద్యార్థులు సాధించారు. ఉన్నత విద్యా కోర్సుల్లో చేరేందుకు అరజత సాధించిన విద్యార్థులను, బోధన సిబ్బందిని బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గారు, ముఖ్య కార్యదర్శి బాల మాయా దేవి గారు, ఎం జె పి కార్యదర్శి బడుగు సైదులు గారు అభినందించారు. ఈ ఫలితాలు బీసీ గురుకుల విద్యాసంస్థల్లో అందిస్తున్న నాణ్యమైన విద్య, ప్రత్యేక శిక్షణ, క్రమశిక్షణకు నిదర్శనంగా నిలుస్తున్నాయని వారు కొనియాడారు. ప్రభుత్వం గురుకుల విద్యా వ్యవస్థను బలోపేతం చేయడానికి ప్రత్యేక దృష్టి సారించిందని, విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మౌలిక వసతులు మెరుగు పరిచామని, ప్రత్యేక ఆన్ లైన్ కోచింగ్ ద్వారా విద్యార్థులకు అవసరమైన పోటీ పరీక్షల శిక్షణ అందిస్తున్నామని సోమవారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. గతంలో రాష్ట్ర వ్యాప్తంగా రెండు కాలేజీ ఆఫ్ ఎక్సలెన్స్ మాత్రమే ఉండగా గత ఏడాది కొత్తగా పది సిఓఇలు లు, ఈ ఏడాది మరో పది సిఓఇలు ఏర్పాటు చేశామన్నారు. వచ్చే ఏడాది మరింత ఎక్కువ సంఖ్యలో బీసీ గురుకుల విద్యార్థులు ఉన్నత విద్యా కోర్సులకు శిక్షణ తీసుకుని అత్యుత్తమమైన ఫలితాలు సాధిస్తారని ఆయన ఆకాంక్షించారు.

# పెబ్బేరులో ఉత్సాహంగా సాగిన '2కే రన్'

## -ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్

**పెబ్బేరు, మే18 నేషనలిస్ట్ వాయిస్**

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న యూత్ మరియు స్పోర్ట్స్ వారోత్సవాలు పెబ్బేరు పట్టణంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. ఇందులో భాగంగా సోమవారం పెబ్బేరు మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో భారీ '2కే రన్' (2ఖ =బఅ) నిర్వహించారు. యువతలో క్రీడా స్ఫూర్తిని, శారీరక దృఢత్వాన్ని పెంపొందించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్ జెండా ఊపి 2కే రన్ను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా యువతను, క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ఈ క్రీడా వారోత్సవాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. యువత కేవలం చదువులకే పరిమితం కాకుండా క్రీడల్లో కూడా రాణించాలని, శారీరక మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతగానో దోహదపడతాయని ఆయన పిలుపునిచ్చారు. ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా పట్టణంలో క్రీడా మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తామన్నారు.చైర్మన్ పిలుపుతో పెబ్బేరు పట్టణ యువతీ యువకులు, విద్యార్థులు, క్రీడాకారులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి 2కే రన్లో అత్యంత ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై వెంకటేష్ గౌడ్, ఎంపీడీవో వెంకటేష్, ఎంఈఓ జయరాములు, ఎంపీఓ రోజా మార్కెట్ వైస్ చైర్మన్ ఎద్దుల విజయ వర్ధన్ రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు జములమ్మ దాసరీ రాముడు, పర్వీన్ షకీల్, వెంకట్ రాములు, దయాకర్ రెడ్డి, యుగంధర్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ మోతే రాములు, బుర్రమోని రాములు యాదవ్, మాజీ డైరెక్టర్ రాములు, ఉపాధ్యాయ సంఘం సభ్యులు, కేఎల్ఆర్ స్పోర్ట్స్, శంకర్, దామోదర్, అకాడమీ క్రీడాకారులు వివిధ సంఘాల నాయకులు, మున్సిపల్ అధికారులు, క్రీడా ప్రేమికులు మరియు స్థానిక ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.





# రాసిమెట్ట గ్రామపంచాయతి రోడ్గూడలో హ్యాండ్ బోర్ను ప్రారంభించిన ఆత్రం సుగుణక్క

**మంచిర్యాల జిల్లా ప్రతినిధిప18 మే (నేషనలిస్ట్ వాయిస్ )**

జైనూర్ మండలం రాసిమెట్ట గ్రామ పంచాయతీ పరిధిలోని రోడ్గూడలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని ఇటీవల గ్రామస్తులు డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్కను సంప్రదించారు. సమస్యపై స్పందించిన సుగుణక్క సంబంధిత అధికారులతో మాట్లాడి గ్రామంలో హ్యాండ్ బోర్ ఏర్పాటు చేయించారు. ఈ మేరకు సోమవారం సుగుణక్క రోడ్గూడకు వెళ్లి నూతనంగా ఏర్పాటు చేసిన హ్యాండ్ బోర్ను ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఆమెకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ కృషి చేస్తానని సుగుణక్క పేర్కొన్నారు. గ్రామాల్లో తాగునీటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఉయిక చందు, ఉప సర్పంచ్ ఆత్రం జమున, గ్రామ పెద్దలు కుంరం దుందే రావు, కడం రాము గ్రామ పటేల్, కుంరం సోనేరావు, భూసిమెట్ట సర్పంచ్ దుర్వ సింధు తదితరులు పాల్గొన్నారు.







మొదటిపేజీ తరువాయి

## బెంగాల్ ప్రభుత్వం కీలక నిర్ణయం

**కోల్కతా,మే18నేషనలిస్ట్ వాయిస్**

సువేందు అధికారి నేతృత్వంలోని వెస్ట్ బెంగాల్ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో మత ఆధారిత సంక్షేమ పథకాలను రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది. సోమవారం సీఎం సువేందు అధికారి అధ్యక్షతన బెంగాల్ కేబినెట్ భేటీ జరిగింది. ఈ సమావేశంలో మత ఆధారిత సంక్షేమ పథకాలను నిలిపివేయాలని మంత్రి మండలి నిర్ణయించింది. 2026, జూన్ నుంచి ఈ పథకాలు నిలిపివేయనున్నట్లు ప్రభుత్వం తెలిపింది. సంక్షేమ కార్యక్రమాలకు మతం రంగు పులమకూడదనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది. బెంగాల్లో మమతా బెనర్జీ నేతృత్వంలోని గత టీఎంసీ సర్కార్ ఇమామ్లు, ముఅజ్జిన్లు, ఆలయ పూజారులకు నెలవారీ గౌరవ వేతనాన్ని అందించిన విషయం తెలిసిందే. పశ్చిమ బెంగాల్ వ్యాప్తంగా ఉన్న ఇమామ్లకు ప్రభుత్వం నెలవారీ గౌరవ వేతనాన్ని అందించింది. మొదటిపేజీ తరువాయి

## కేరళలోనూ మహిళలకు ఉచిత బస్సు

వృద్ధతరం పెరుగుతుండటం, వారి సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలిపారు. సీనియర్ సిటిజన్ల హెల్త్కేర్, సామాజిక భద్రత, పునరావాసం, సంక్షేమ పథకాలను ఈ ప్రత్యేక శాఖ సమన్వయం చేస్తుందని చెప్పారు. ఆశావర్కర్ల గౌరవ వేతనాన్ని రూ. 3,000కు పెంచుతున్నట్టు కూడా ముఖ్యమంత్రి సతీశన్ ప్రకటించారు. కేరళం హెల్త్కేర్ సిస్టంలో ఆశా వర్కర్లు చేస్తున్న కృషికి గుర్తింపుగా ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలిపారు. వర్కర్లు, హెల్పర్లకు రూ. 1,000 చొప్పున వేతనం పెంచుతున్నామని, పాఠశాలల్లో వంటపనులు చేస్తున్న వారు, సహాయక సిబ్బంది, ప్రీ-ప్రైమరీ టీచర్లకు అదనంగా రూ. 1,000 వేతనం పెంచుతున్నామని చెప్పారు. 2023 నవ కేరళం యాత్ర సందర్భంగా యువజన కాంగ్రెస్ నేతలపై జరిగిన దాడులపై ప్రత్యేక విచారణ బృందం ఏర్పాటు చేస్తున్నట్టు సీఎం సతీశన్ ప్రకటించారు. ప్రజాస్వామ్య సంస్థలపై ప్రజల నమ్మకాన్ని పునరుద్ధించేందుకు, జవాబుదారీతనాన్ని పాదుకొలిపేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్టు చెప్పారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై శ్వేతపత్రాన్ని త్వరలోనే విడుదల చేస్తామని, రుణాలు, వ్యయం, రాష్ట్ర ఆర్థిక స్థితిగతులపై పారదర్శకతకు కట్టుబడి ఉంటామని తెలిపారు. మొదటిపేజీ తరువాయి

## కేరళం సిఎంగా సతీశన్ ప్రమాణం

**తిరువనంతపురం,మే18నేషనలిస్ట్ వాయిస్**

కేరళ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత వీడీ సతీశన్ కేరళం రాష్ట్ర కొత్త ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. సోమవారం ఉదయం గవర్నర్ ఆయనతో ప్రమాణ స్వీకారం చేయించారు. తిరువనంతపురంలోని సెంట్రల్ స్టేడియంలో జరిగిన ఈ కార్యక్రమంలో రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, మల్లికార్జున ఖర్గే.. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు పాల్గొన్నారు. కాగా, మొత్తం 20 మందితో మంత్రివర్గం ఏర్పాటు అయింది. సతీశన్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయగా.. 20 మంది మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. 20 మందిలో 14 మంది తొలిసారిగా బాధ్యతలు చేపట్టినవారే కావడం గమనార్హం. సామాజిక, ప్రాంతీయ, మిత్రపక్షాల సమీకరణాలను పరిగణనలోకి తీసుకుని కాంగ్రెస్ అధిష్ఠానం మంత్రులను ఎంపిక చేసింది. దీంతో దశాబ్దం తర్వాత రాష్ట్రంలో కాంగ్రెస్ నేతృత్వంలోని యునైటెడ్ డెమోక్రటిక్ ఫ్రంట్ (యూడీఎఫ్) తిరిగి అధికారంలోకి వచ్చింది. కేరళ ప్రతిపక్ష నాయకుడిగా బాధ్యతలు చేపట్టిన మాజీ ముఖ్యమంత్రి పినరయి విజయన్, కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు రేవంత్రెడ్డి, సిద్ధరామయ్య, సుఖ్వీందర్ సింగ్ సుఖు, కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ తదితరులు హాజరయ్యారు. పార్టీ వర్గాలు వెల్లడించిన వివరాల ప్రకారం.. సీఎం సతీశన్ ఆర్థిక, ఓడరేవుల శాఖలతో సహా పలు కీలక పోర్ట్ఫోలియోలను తనవద్దే ఉంచుకునే అవకాశం ఉంది. సీనియర్ కాంగ్రెస్ నేత రమేష్ చెన్నితాలకు విజిలెన్స్తో పాటు హోం శాఖ బాధ్యతలను అప్పగించనున్నట్లు తెలుస్తోంది. కేరళ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు సన్నీ జోసెఫ్కు రెవెన్యూశాఖ కేటాయించాలని యూడీఎఫ్ నిర్ణయం తీసుకుంది. ఇకపోతే కొచ్చికి సమీపంలోని నెట్టూర్లో 1964లో వీడీ సతీశన్ జన్మించారు.

మొదటిపేజీ తరువాయి

## ప్రమాదాల సమయంలో 'గోల్డెన్ అవర్'కీలకం

సిఎం రేవంత్ రెడ్డి సూచనల మేరకు ప్రపంచస్థాయి సాంకేతికతతో విపత్తు రక్షణ వ్యవస్థను బలోపేతం చేస్తున్నామని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న విపత్తు నిర్వహణ మాక్ ఎక్సర్సైజ్లలో భాగంగా, హైదరాబాద్లోని నె÷-లకెస్ రోడ్ హెచ్ఎండీఏ గ్రౌండ్స్ వద్ద సోమవారం నిర్వహించిన మాక్ డ్రిల్ను మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రారంభించారు. అనంతరం కమాండ్ కంట్రోల్ సెంటర్లో వివిధ శాఖల ఉన్నతాధికారులతో విపత్తు నిర్వహణపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... వివిధ రాష్ట్రాలలో అమలు చేస్తున్న అత్యుత్తమ విధానాలకు అనుగుణంగా తెలంగాణలో విపత్తు నిర్వహణ వ్యవస్థను మరింత బలోపేతం చేస్తామని మంత్రి వెల్లడించారు. ప్రకృతి విపత్తులు, అగ్నిప్రమాదాలను సమర్థవంతంగా ఎదుర్కొవడానికి ప్రపంచవ్యాప్తంగా అందుబాటులో ఉన్న అత్యుత్తమ సాంకేతిక పరిజ్ఞానాన్ని, అత్యాధునిక పరికరాలను పరిశీలించి, వాటి వివరాలతో కూడిన సమగ్ర నివేదికను, ప్రతిపాదనలను వెంటనే సమర్పించాలని అధికారులను ఆదేశించారు. నేషనల్ డిజాస్టర్ మేనేజ్మెంట్ అథారిటీ సహకారంతో నిర్వహిస్తున్న ఈ మాక్ డ్రిల్ ద్వారా లభించే అనుభవాలతో అధికారులు విపత్తుల సమయంలో మరింత బాధ్యతాయుతంగా, సమర్థవంతంగా సేవలు అందించాలని సూచించారు. వరదలు, అగ్నిప్రమాదాలు, పారిశ్రామిక ప్రమాదాలు వంటి అత్యవసర పరిస్థితులు ఎదురైనప్పుడు వేగవంతమైన స్పందన, వివిధ శాఖల మధ్య సమన్వయం, ముందస్తు సన్నద్ధత ఎంతో కీలకమని ఆయన అన్నారు.

మొదటిపేజీ తరువాయి

# రోడ్లపై నమాజ్ చేస్తామంటే కుదరదు

**లక్నో,మే18నేషనలిస్ట్ వాయిస్**

ఇకపై రోడ్లపై నమాజ్ చేయడం ఉదరదని యూపి ప్రభుత్వం హెచ్చరించింది. రోడ్లపై నమాజ్ చేసే ముస్లింలకు ఉత్తర్ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ కీలక హెచ్చరికలు చేశారు. రోడ్లపై నమాజ్ చేయకుండా సంయమనం పాటించాలని, చట్టం అందరికీ సమానమేని అన్నారు. లఖ్నవూలో సోమవారంనాడు జరిగిన ఒక కార్యక్రమంలో పేర్కొన్నారు. 'రోడ్లున్నవి ప్రజల రాకపోకల కోసం. వారికి అసౌకర్యం కలిగిస్తే ఊరుకోం. ముస్లింలు జనాభాను నియంత్రించుకోవాలి' అని అన్నారు. 'ఉత్తర్ప్రదేశ్లోని రోడ్లపై నమాజ్లు చేయరా అని తరచూ కొందరు నన్ను అడుగుతుంటారు. అలాంటివి ఇక్కడుండవని చెబుతుంటాను. కావాలంటే వెళ్లి చూసుకోమంటాను. రోడ్లున్నవి ప్రజా రవాణా కోసం. ఎవరైనా రోడ్ల కూడళ్ల వద్దకు వచ్చి ట్రాఫిక్ను దిగ్బంధించవచ్చా? ప్రజారవాణాకు అంతరాయం కలిగించే హక్కు వారికి ఎవరిచ్చారు?. మరికొందరు అడుగుతుంటారు. తాము ఎక్కువ మంది ఉన్నప్పుడు ఇలా నమాజ్ చేయకుండా ఉండటం సాధ్యం కాదు కదా అంటారు. దానికి మా సమాధానం ఒక్కటే. మసీదుల్లో షిఫ్టుల ప్రకారం నమాజ్ చేసుకోండి. ఇంట్లో జాగా లేకుంటే దానికి తగ్గట్టుగా జనాభా ఉండేలా చూసుకోండి. జనాభాను పెంచుకోకండి. చట్టం అందరికీ సమానమే. ప్రభుత్వ నిబంధనలు కూడా చట్టంతో సమానం' అని యోగి వ్యాఖ్యానించారు. ఇందుకు సంబంధించిన వీడియోను సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో ఆయన పోస్ట్ చేశారు. ఇటీవల పశ్చిమబెంగాల్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో కూడా యోగి ఆదిత్యనాథ్ ఇదే తరహా వ్యాఖ్యలు చేశారు. రోడ్లపై నమాజ్లను మమతా బెనర్జీ సారథ్యంలోని టీఎంసీ ప్రభుత్వం అనుమతించ డాన్ని తప్పుపట్టారు. ఆయన వ్యాఖ్యలను టీఎంసీ తోసిపుచ్చింది. మైనారిటీలను యోగి ఆదిత్యనాథ్ బెదిరిస్తున్నారంటూ వ్యాఖ్యానించింది. ఇకపోతే కోర్టు కూడా గతంలో ఇలాంటి వ్యాఖ్యలే చేసింది. రోడ్లపై నమాజుతో ప్రజలకు ఇబ్బంది క లిగించవద్దని హెచ్చరించింది.

# బొమ్మ శ్రీ రామ్ చక్రవర్తికి అభినందనలు తెలిపిన వొడితల ప్రణవ్

## డైరెక్టర్లలో హుజురాబాద్ కి అవకాశం ఇవ్వండి

మున్నూరు కాపుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది

కరీంనగర్ ఆత్మీయ అభినందన సభలో హుజురాబాద్ ఇంచార్జ్ వొడితల ప్రణవ్

**జమ్మికుంట, మే 18, నేషనలిస్ట్ వాయిస్ :**

కష్టపడ్డ కార్యకర్తలకు పదవులు ఇస్తూ, రాష్ట్రంలో ఒకేసారి 11 కార్పొరేషన్ చైర్మెన్ లను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నియమించారని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడతల ప్రణవ్ అన్నారు. సోమవారం రోజున కరీంనగర్ పట్టణంలోని ఇందిరా (డీసీసీ) భవన్ లో ఇటీవల మున్నూరు కాపు కార్పొరేషన్ చైర్మెన్ గా ఎన్నికైన బొమ్మ శ్రీ రామ్ చక్రవర్తి అభినందన సభకు రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రణవ్ మాట్లాడుతూ, శ్రీ రామ్ చక్రవర్తికి మా కుటుంబానికి చాలా దగ్గరి వ్యక్తి.. ఆయనకు ఈ పదవి రావడం సంతోషమని. మున్నూరు కాపుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని. డైరెక్టర్ల జాబితాలో హుజూరాబాద్ ప్రాంతానికి కూడా అవకాశం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, డిసిసి అధ్యక్షుడు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, ఎమ్మెల్యేలు కవ్వంపల్లి సత్యనారాయణ, మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, సుడ చైర్మెన్ నరేందర్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మెన్ మల్లేష్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు అంజన్ కుమార్, మాజీ ఎమ్మెల్యేలు కోడూరి సత్యనారాయణ, ఆరేపల్లి మోహన్, అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి, మున్సిపల్ చైర్మెన్ లు, మార్కెట్ కమిటీ చైర్మెన్ లు, కార్పొరేటర్లు, సర్పంచ్ లు, ఉప సర్పంచ్ లు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.



# దివ్యాంగుల సాధికారతకు సహాయ ఉపకరణాలు ఎంతో దోహదం

-జడ్పీహెచ్ఎస్ బాలికల పాఠశాలలో ఉచిత ఉపకరణాల పంపిణీ కార్యక్రమం

-75 మంది దివ్యాంగులకు 94 సహాయ ఉపకరణాల పంపిణీ

-దివ్యాంగుల స్వావలంబనకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు

-జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

**పెద్దపల్లి జిల్లా బ్యూరో,మే 18,నేషనలిస్ట్ వాయిస్**

దివ్యాంగుల సాధికారతకు సహాయ ఉపకరణాలు ఎంతో దోహదం అవుతాయని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు.పెద్దపల్లి పట్టణంలోని జడ్పీహెచ్ఎస్ బాలికల పాఠశాలలో ఏఎల్ఐఎంసిఓ సంస్థ ఆధ్వర్యంలో,సమగ్ర శిక్ష మరియు జిల్లా విద్యాశాఖ కార్యాలయం పెద్దపల్లి సంయుక్తంగా నిర్వహించిన దివ్యాంగులకు ఉచిత సహాయ ఉపకరణాల పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పాల్గొన్నారు.ఈ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ప్రారంభించి దివ్యాంగులకు ఉపకరణాలు పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ

దివ్యాంగుల సాధికారత కోసం ప్రభుత్వం పలు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు.దివ్యాంగులు విద్య, ఉపాధి రంగాల్లో ముందుకు రావడానికి అవసరమైన సహకారం అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు.సహాయ ఉపకరణాలు వారి దైనందిన జీవితాన్ని సులభతరం చేయడంతో పాటు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు.ఈ క్యాంప్‌లో మొత్తం 75 మంది దివ్యాంగులకు 94 ఉపకరణాలు అందజేశారు.వాటిలో ట్రై సైకిళ్లు,6 సీపీ చెయిర్లు,40 టీఎల్ఎం కిట్లు,1 విజువల్లి ఇంపెయిర్డ్ కిట్ (సుగమ్య కేన్),18 వీల్ చెయిర్లు,28 హియరింగ్ ఎయిడ్స్,1 రోలేటర్ పంపిణీ చేశారు.దివ్యాంగులకు అవసరమైన సహాయక ఉపకరణాలు అందించడం ద్వారా వారి దైనందిన జీవితంలో మరింత స్వావలంబన కల్పించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి శారద,సీఎంఓ కవిత,కోఆర్డినేటర్ మల్లేష్ గౌడ్,హెచ్ఎం అరుణ,అన్ని మండలాల ఐఈఆర్‌పీలు పాల్గొన్నారు.



# రామగుండంలో పిరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే నిర్వహణ

ఉమ్మడి జిల్లా గణాంక శాఖ అధికారి గుర్రం శ్రీనివాస్ గౌడ్

**గోదావరిఖని మే 18 నేషనలిస్ట్ వాయిస్**



జిల్లా వ్యాప్తంగా చేస్తున్న సర్వేలో భాగంగా రామగుండంలో గణాంక శాఖ ఆధ్వర్యంలో పిరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వేను గణాంక శాఖ అధికారి గుర్రం శ్రీనివాస్ గౌడ్ సర్వే నిర్వహించారు. రామగుండం మున్సిపల్ కమిషనర్ అరుణ శ్రీ గారిని తన కార్యాలయంలో కలిసి సర్వే కరపత్రాలను అందించి సర్వే ప్రాముఖ్యతను వివరించారు. జాతీయ గణాంక శాఖ 2026వ సంవత్సరానికి గాను ప్రజల ఉపాధి స్థితిగతులపై పిరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే రామగుండంలో సర్వే చేశారు.ఈ సందర్భం గా ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా పట్టణాలను,గ్రామాలను ఎంపిక చేసుకుని ప్రజల ఉపాధి స్థితిగతులపై సర్వేలో మొదట సాధారణ వివరాలతో సర్వే చేసిన,అనంతరం మొబైల్ ట్యాబ్ ద్వారా గ్రామంలోని కొన్ని కుటుంబాలను ఎంపిక చేసి మూడు నెలల పాటు నెలకు ఒకసారి పూర్తి సర్వే చేసి ప్రత్యేక ట్యాబ్లో వివరాలు నమోదు చేస్తామని తెలిపారు.తొలి విడతలో కుటుంబ యజమాని పేరు,సభ్యులు వారి విద్యా అర్హతల గురించి,చదువు మానేసిన,ఉన్నత చదువులు,వృత్తివిద్య కోర్సులు,ఉద్యోగం,స్వయం ఉపాధి,వివరాలు రోజువారి కూలీ అయితే వారంలో ఏ పని చేశారో,ఎన్ని గంటలు పని చేశారో,ఎంత వేతనం పొందారో వివరాలతో పాటు మహిళలు స్వయం ఉపాధి పొందే వాళ్ళు అయితే వారి ఆదాయ వివరాలు , మరియు ఆన్లైన్ ఆర్డర్స్ ,ప్లాట్ఫారం వర్కర్స్, గిగ్గ వర్కర్స్ జొమాటో, స్విగ్గి , రాపిడో ,ఓలా , ఉబర్ వంటి ఆన్లైన్ ఆర్డర్స్ లోలిపనిచేసేటువంటి వ్యక్తులయొక్క విషయాలను నమోదు చేసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ చిదురాల నాగరాజ్ , మున్సిపల్ వార్డ్ ఆఫీసర్ మహేందర్, మున్సిపల్ బిల్ కలెక్టర్ శ్రావణ్ మరియు మున్సిపల్ మెప్మాసెక్షన్ సిబ్బంది లిఅధ్యక్షురాలు పర్స రజిత , ఆర్పీ ఠాకూర్ నాగరాణి మున్సిపల్లిసిబ్బంది తదితరులు

# అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి

## ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**పెద్దపల్లి జిల్లా బ్యూరో,మే 18,నేషనలిస్ట్ వాయిస్**

అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని,ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. పెద్దపల్లి పట్టణానికి చెందిన పడాల పద్మ రెండవ కూతురు కళ్యాణ లక్ష్మి దరఖాస్తు తీసుకునేందుకు ఆధార్ నెంబర్ తీసుకోవడం లేదని దీనికి సంబంధించి సవరణ చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా మీసేవ రెవెన్యూ అధికారులకు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.శ్రీరాంపూర్ మండలం భీమారం పల్లి గ్రామానికి చెందిన ఎడ్ల రమ్య తమకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా పిడి హౌసింగ్ అధికారికి రాస్తూ అర్హత పరిశీలించే చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ముత్తారం మండలం ఇప్పలపల్లి గ్రామానికి చెందిన సంతోష్ కుమార్ తమ గ్రామంలోని సర్వే నెంబర్ 107/బి/2/2 లో మూడు ఎకరాల విస్తీర్ణం భూమి ఉందని ఇక్కడ కాల్వ లేకున్నా ఉన్నట్లు చూపుతూ 47 గుంటల భూమి మా పేరు నుంచి తొలగించారని దీని సవరించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా కలెక్టరేట్ డీ విభాగం పర్యవేక్షకులకు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు,తదితరులు పాల్గొన్నారు.





# ఫోన్‌పే కంపెనీలో ఉద్యోగాల భర్తీకి ఈ నెల 22న జాబ్ మేళా

## జిల్లా ఉపాధి కల్పనాధికారి ఎం.రాజశేఖర్

**పెద్దపల్లి జిల్లా బ్యూరో,మే 18,నేషనలిస్ట్ వాయిస్**



పెద్దపల్లి జిల్లాలోని నిరుద్యోగ యువకులకు ఫోన్‌పే కంపెనీలో ఉద్యోగాలు కల్పించుటకు ఈ నెల 22 శుక్రవారం రోజున జిల్లా ఉపాధి కార్యాలయం లో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పనాధి కారి ఎం.రాజశేఖర్ సోమ వారం ఒక ప్రకటనలో తెలిపారు. ఫోన్‌పే కంపెనీలో మొత్తం 50 బిజినెస్ డెవలప్‌మెంట్ సేల్స్ ఎగ్జిక్యూటివ్ ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని తెలిపారు.ఇంటర్మీడియట్ లేదా ఏదైనా డిగ్రీ విద్యార్హత కలిగిన వారు అర్హులని,వయస్సు 18 నుంచి 38 సంవత్సరాల మధ్య ఉండాలని అన్నారు.కేవలం పురుష అభ్యర్థులు మాత్రమే అర్హులని తెలిపారు.ఎంపికైన వారికి నెలకు రూ.18 వేల నుండి రూ.22 వేల వరకు వేతనం అందజేయ నున్నట్లు, ఎంపికైన అభ్యర్థులు పెద్దపల్లి, రామగుండం,జమ్మికుంట,మంథని, కాళేశ్వరం,కాటారం, హుజూరాబాద్,హుస్నాబాద్ ప్రాంతాలలో విధులు నిర్వహించాల్సి ఉంటుందని తెలిపారు.ఆసక్తి ఉన్నవారు మే 22న ఉదయం 11 గంటలకు సర్టిఫికేట్స్ జిరాక్స్ కాపీలు,అప్‌డేటెడ్ బయోడేటా/రెజ్యూమే,ఆధార్ కార్డు జిరాక్స్ కాపీతో పాటు అనుభవం ఉంటే ఎక్స్‌పీరియన్స్ లెటర్ తీసుకొని రూమ్ నెంబర్ 233,మొదటి అంతస్తు,జిల్లా ఉపాధి కల్పన కార్యాలయం,సమీకృత జిల్లా కలెక్టర్ కార్యాలయం పెద్దపల్లిలో హాజరై తమ పేరు నమోదు చేసుకోవాలని,మరిన్ని వివరాలకు 8985336947, 8121262441 ఫోన్ నెంబర్లలో సంప్రదించాలని జిల్లా ఉపాధి అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# మంథని మండలం బట్టుపల్లి గ్రామంలో 'జన జాతీయ గరిమా ఉత్సవం' ప్రారంభం

మే 18 నుండి 25 వరకు గిరిజన సంక్షేమ ప్రత్యేక అవగాహన క్యాంపులు

గిరిజన ప్రజలందరూ ప్రభుత్వ పథకాలను వంద శాతం సద్వినియోగం చేసుకోవాలి

-అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు చేర్చడమే ముఖ్య ఉద్దేశ్యం

-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**పెద్దపల్లి జిల్లా బ్యూరో,మే 18,నేషనలిస్ట్ వాయిస్**

మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "జన జాతీయ గరిమా ఉత్సవం 2026" (జన భాగీదారి అభియాన్) కార్యక్రమంలో భాగంగా పెద్దపల్లి జిల్లా మంథని మండలం బట్టుపల్లి గ్రామం ఎంపిక చేయబడినట్లు,ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమాన్ని సోమవారం రోజున జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అధికారికంగా ప్రారంభించినట్లు జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూమే 18 నుండి మే 25 వరకు బట్టుపల్లి గ్రామంలో గిరిజన ప్రజల కోసం ప్రత్యేక అవగాహన శిబిరాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్క గిరిజన లబ్ధిదారునికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు,సేవలను వంద శాతం చేరవేయడమే ఈ అభియాన్ యొక్క ముఖ్య ఉద్దేశ్యమని స్పష్టం చేశారు.?ఈ ప్రత్యేక క్యాంపుల ద్వారా ఆధార్ కార్డ్, ఆయుష్మాన్ భారత్ కార్డ్,పి యం కిసాన్ సమ్మాన్ నిధి,కిసాన్ క్రెడిట్ కార్డ్,పి యం జన ధన యోజన, అటవీ హక్కుల చట్టం పట్టా,రేషన్ కార్డ్,కుల ధ్రువీకరణ పత్రాలతో పాటు ఉచిత ఆరోగ్య సేవలు ప్రతి ఒక్క అర్హునికి అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.బట్టుపల్లి గ్రామ గిరిజన ప్రజలందరూ ఈ సువర్ణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి సంగీత,వివిధ శాఖల జిల్లా అధికారులు,తదితరులు పాల్గొన్నారు.




# ఐకేపీ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన సింగిల్ విండో చైర్మన్ బగ్గారి నరసింహా రెడ్డి

**నేషనలిస్ట్ వాయిస్ దినపత్రిక మే 18 చిన్నంబావి**

చిన్నంబావి మండలంలోని అమ్మాయిపల్లి గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సింగిల్ విండో చైర్మన్ బగ్గారి నరసింహారెడ్డి, సర్పంచ్ మాధగౌని కవిత ప్రభంజన్ గౌడ్, ఉపసర్పంచ్ ఆరెపల్లి మాధవి మాధవరెడ్డి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సింగిల్ విండో చైర్మన్ బగ్గారి నరసింహా రెడ్డి మాట్లాడుతూ. రైతులు పండించిన వరి ధాన్యానికి గిట్టుబాటు ధర అందేలా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందని తెలిపారు. రైతులు మధ్యవర్తులపై ఆధారపడకుండా నేరుగా కొనుగోలు కేంద్రాల ద్వారా తమ పంటను విక్రయించుకోవడం వల్ల నష్టాలు తగ్గి లాభాలు పెరుగుతాయని పేర్కొన్నారు.అమ్మాయిపల్లి గ్రామ రైతులకు ఈ కొనుగోలు కేంద్రం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, సమయానికి ధాన్యం కొనుగోలు జరిగేలా అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినట్లు తెలిపారు. రైతులు తమ వరి ధాన్యాన్ని నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా శుభ్రపరచి తీసుకురావాలని సూచించారు. వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయడం ప్రభుత్వం ముఖ్య లక్ష్యమని, రైతుల సంక్షేమం కోసం ఇలాంటి కొనుగోలు కేంద్రాలు కొనసాగుతాయని సింగిల్ విండో చైర్మన్ బగ్గారి నరసింహా రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు దర్గయ్య, పావని కవీందర్ గౌడ్, మహేశ్వరమ్మ సత్యారెడ్డి, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మోహన్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు విష్ణువర్ధన్ గౌడ్, సుకుమార్, మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు, రైతులు, గ్రామ పెద్దలు, ఐకేపీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఉమ్మడి ఆదిలాబాద్ మైనారిటీల సమస్యలపై జిల్లా ఇన్చార్జ మంత్రి జూపల్లి కృష్ణారావు ఉన్నత స్థాయి సమీక్ష

**ఆదిలాబాద్ జిల్లా నేషనలిస్ట్ వాయిస్ దినపత్రిక మే 18**

ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రణాళికలు రూపొందించుకొని, పకడ్బందీగా అమలు చేయాలనీ జిల్లా ఇన్చార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. సోమవారం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని మైనారిటీల సమస్యలు, విద్యాసంస్థల బలోపేతం, మౌలిక వసతుల కల్పనపై ఉన్నత స్థాయి వీడియో కాన్ఫరెన్స్ ఆయన సమీక్షించారు.ఈ సందర్భంగా ఇటీవల విడుదలైన 10వ తరగతి, ఇంటర్మీడియట్ ఫలితాలతో పాటు, ప్రధానమంత్రి జన్ వికాస్ కార్యక్రమం కింద జిల్లాకు మంజూరైన మూడు టెమ్రీస్ పాఠశాలల భవనాల ప్రారంభోత్సవాలు, నియాజక వర్గాల వారీగా సమస్యలపై మంత్రి సమీక్షించారు. ప్రత్యేక మైనారిటీ డిగ్రీ కాలేజ్, ఖబ్రస్తాన్‌లకు కాంపౌండ్ వాల్స్, నీరు, లైటింగ్ వసతులు, యువత కోసం స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్, బోథ్ నియోజకవర్గ పరిధిలోని బోథ్, నెరడిగొండ, ఇచ్చోడ షాదీ ఖానా పనులకు నిధుల విడుదల, పేద వితంతువులకు ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపు పై సుదీర్ఘంగా చర్చించి, నివేదికలను సమర్పించాలని జిల్లా కలెక్టర్ కు సూచించారు.ఈ సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టర్ రాజర్షిషా, స్థానిక ఎమ్మెల్యే పాయల్ శంకర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజేశ్వర్, టెమ్రీస్ సెక్రటరీ ఫహీమ్ ఖురేషి, సెక్రటరీ షఫీయుల్లా, మైనారిటి సంక్షేమ అధికారి కలీం, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ భర్త భూ కబ్జా బాగోతం పై మంత్రి, ఎస్పీకి బాధితురాలి ఫిర్యాదు

-నిబంధనలకు విరుద్ధంగా తహసీల్దార్ ఆఫీసులో రిజిస్ట్రేషన్...

-సెల్ డీడ్ నం. 7362/2017 రద్దు చేయాలని గంగవ్వ డిమాండ్

-పోలీసుల జోక్యం వద్దంటూ మంత్రి అదేశం..!

-విచారణ జరిపి చర్యలు తీసుకుంటామన్న ఎస్పీ..

**జగిత్యాల జిల్లా ప్రతినిధి,మే,18 నేషనలిస్ట్ వాయిస్:**

జగిత్యాల జిల్లా బుగ్గారం మండలం చిన్నాపూర్ సర్పంచ్ భర్త గట్టు గంగారం తన అధికారాన్ని అడ్డం పెట్టుకుని నిరుపేద వృద్ధురాలి కొడుకుల భూమిని కబ్జా చేశాడని అతనినుండి మా భూములు కాపాడి దొంగ రిజిస్ట్రేషన్ చేసుకున్న వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలనీ సోమవారం జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ కు ప్రజావాణిలో భాధితురాలు ముస్కె గంగవ్వ పిర్యాదు చేసింది.
ఆదివారం చిన్నాపూర్ పర్యటనకు వచ్చిన రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌ను కలిసిన గంగవ్వ సర్పంచ్ భర్త, పెద్ద కొడుకు రాజేశం చేసిన మోసం పై ఫిర్యాదు చేసింది.

భాధితురాలు గంగవ్వ పిర్యాదులో పేర్కొన్న వివరాల ప్రకారం...
చిన్నాపూర్ లో నివాసం ఉంటున్నా ముస్కె గంగవ్వ కు నలుగురు కొడుకులు.ఇంటి స్థలం 12 గుంటల భూమిని నా భర్త చెరి 3 గుంటలు రిజిస్ట్రేషన్ చేయగా
ఇద్దరు రాజేశం, రాజయ్యలు ఇక్కడే ఇంటి నిర్మాణం చేసుకుని నివాసముంటున్నారు. మరో ఇద్దరు కొడుకులు లింగం, రాజలింగం రుద్రంగిలో స్థిరపడ్డారు. వారికి చెందిన 3 గుంటల చొప్పున మొత్తం 6 గుంటల ఇంటి స్థలాన్ని నా పెద్ద కుమారుడైన రాజేశంతో కుమ్మక్కయి నాకు పింఛన్ ఇప్పిస్తానని నమ్మించి బుగ్గారం తహసీల్దార్ ఆఫీసుకు తీసుకెళ్లి రిజిస్ట్రేషన్ చేసుకున్నారు.
అయితే అట్టి భూమిని తర్వాత సర్పంచ్ భర్త గట్టు గంగారం ఇంకొకరితో కలిసి అక్రమంగా డబ్బులు ఇవ్వకుండా తన పేరున రిజిస్ట్రేషన్ చేయించుకున్నాడు. ఈ విషయమై గంగారాం ను ఇంటికి వెళ్లి అడుగగా నన్నే భేదిరించాడని గంగవ్వ బోరున విలపిస్తూ కన్నీటి పర్యాంతమయ్యారు.
సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో జరగాల్సిన రిజిస్ట్రేషన్‌ను నిబంధనలకు విరుద్ధంగా తహసీల్దార్ ఆఫీసులో సెల్ డీడ్ నం. 7362/2017 ద్వారా చేయించుకున్నట్లు

ఆ తర్వాత ఆ భూమిని గడ్డం మహేష్‌కు, మహేష్ వెన్నెలకు విక్రయించారు. వరుసగా చేతులు మారిన ఆ భూమిలో ప్రస్తుతం గంగవ్వ నివాసం ఉంటున్నారు.

**"ఇల్లు నాది, పన్ను కడుతున్నా" - బాధితురాలు గంగవ్వ**



"ఆ 6 గుంటల భూమిలోనే నా ఇల్లు ఉంది. ఇంటి నం. 1-46కు ప్రతి ఏటా పంచాయతీకి ఇంటి పన్ను కడుతున్నాను. సబ్ రిజిస్ట్రార్ ఆఫీసు ఈసీ లో మా కొడుకుల పేర్లే ఉన్నాయి. అయినా మా భూమిని కాజేశారని గంగవ్వ కన్నీటి పర్యంతమయ్యారు.

**ప్రహారీ గోడతో బయటపడ్డ కబ్జా**

ఇటీవల తన స్థలానికి బౌండ్రీ కోసం ప్రహరీ గోడ నిర్మిస్తుండగా వెన్నెల అడ్డుకుని పోలీసులకు ఫిర్యాదు చేయడంతో వివాదం ముదిరింది. దీంతో గంగవ్వ మంత్రి లక్ష్మణ్ కుమార్ ను ఆశ్రయించారు.
బుగ్గారం తహసీల్దార్ స్వయంగా డాక్యుమెంట్లు పరిశీలించి "గంగవ్వ కొడుకులకే భూమి చెందెలా చూస్తానని చెప్పగా, మంత్రి స్పందించి ఇది సివిల్ వివాదం, పోలీసులు జోక్యం చేసుకోవద్దని చెప్పినట్లు తెలిపింది.

మంత్రి ఈ విషయంపై బుగ్గారం తహసీల్దార్ కు విచారణకు ఆదేశిశీచారు. భూమి విషయంలో విచారణ చేసి ఆక్రమణ రిజిస్ట్రేషన్ రద్దుచేసి, బౌండ్రి ఏర్పాటుకు గంగవ్వ చేసుకోవాలని మంత్రి అధికారులకు చెప్పారని గంగమ్మ తెలిపారు.

మంత్రి హామీ మేరకు సోమవారం ప్రహరీ గోడ పనులు మొదలు పెట్టగా వెన్నెలతో పాటు ఆమే కుటుంబ సభ్యులు అడ్డుకుని నన్ను తోడివేశారాని తెలిపింది. దీంతో గంగవ్వ ప్రజావాణిలో జిల్లా ఎస్పీకి పిర్యాదు చేసింది. స్పందించిన ఎస్పీ అశోక్ కుమార్ నమ్మించి, మోసం చేసి అక్రమంగా రిజిస్ట్రేషన్ విషయమై విచారణ చేసి చీటింగ్ చేసిన వారిపై చర్యలు తీసుకుంటానని చెప్పినట్లు గంగవ్వ తెలిపారు.

# ఆటోలోనే 'చలివేంద్రం డ్రైవర్ సలీం సేవలు అభినందనీయం మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి

**పెద్దపల్లి జిల్లా బ్యూరో,మే 18,నేషనలిస్ట్ వాయిస్**

సమాజంలో ఎంత సంపాదించామన్నది ముఖ్యం కాదు.ఎంతమందికి సేవ చేశామన్నదే ముఖ్యమని నిరూపిస్తున్నాడు ఓసామాన్య ఆటో డ్రైవర్.మండుతున్న ఎండల్లో ప్రజల దాహార్తిని తీరుస్తూ.పెద్ద మనసు చాటుకుంటున్న ఆటో డ్రైవర్ సలీంను పెద్దపల్లి మాజీ శాసనసభ్యులు దాసరి మనోహర్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు.

**ఆకట్టుకున్న 'ఆటోమొబైల్ చలివేంద్రం'**

పెద్దపల్లి జిల్లా కాల్వ శ్రీరాంపూర్ మండలంలో మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి విస్తృతంగా పర్యటించారు.ఈ సందర్భంగా రోడ్డు మార్గంలో వెళ్తుండగా,ఆటో డ్రైవర్ సలీమ్ తన ఆటోలోనే వినూత్నంగా ఏర్పాటు చేసిన 'ఆటోమొబైల్ చలివేంద్రాన్ని' ఆయన గమనించారు. వెంటనే తన వాహనాన్ని ఆపి,ఆటో వద్దకు వెళ్లి సలీం చేస్తున్న సేవా కార్యక్రమాన్ని అడిగి తెలుసుకున్నారు. ఆటోలోనే ప్రయాణికులకు,బాటసారులకు చల్లని తాగునీరు అందిస్తున్న తీరును చూసి దాసరి ఎంతో ముగ్ధులయ్యారు.

**చిన్న స్థాయిలో ఉన్నా గొప్ప ఆలోచన**

ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ.ప్రస్తుత భానుడి భగభగలకు జనం అల్లాడిపోతున్నారని,ఇలాంటి మండుటెండల్లో ప్రజలకు,ప్రయాణికులకు చల్లని తాగునీరు అందించడం అన్ని దానాల కన్నా మిన్నయిన గొప్ప సేవా కార్యక్రమమని కొనియాడారు.ఆర్థికంగా చిన్న స్థాయిలో ఉన్నప్పటికీ,సమాజం పట్ల బాధ్యతతో ముందుకు వచ్చి ఇలా చలివేంద్రం నిర్వహించడం అభినందనీయమన్నారు.ఆటో డ్రైవర్ సలీమ్ చేస్తున్న ఈ సేవ సమాజంలో ప్రతి ఒక్కరికీ ఆదర్శంగా నిలుస్తుందని ఆకాంక్షించారు.సమాజంలో మార్పు కోసం,తోటివారికి సహాయం చేయడం కోసం ఇలాంటి సేవా కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ తమ వంతు భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి వెంట మాజీ ఎంపీపీ నూనెటి సంపత్ యాదవ్,సర్పంచ్ సదాశివ్ రెడ్డి,జక్కె రవి,విష్ణువర్ధన్,కుంభం రాజులతో పాటు పలువురు స్థానిక నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.ఆటో డ్రైవర్ సలీంను నాయకులు శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు.



# చౌడమ్మ తల్లికి ఎమ్మెల్యే జిఎంఆర్ పూజలు

**దేవరకద్ర, మే 18 నేషనలిస్ట్ వాయిస్:**

మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గ పరిధిలోని భూత్పూర్ మండలం పోతులమడుగు గ్రామపంచాయతీ గోపన్నపల్లి లో సోమవారం చౌడమ్మ తల్లి ఉత్సవాలలో దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి (జిఎంఆర్) పాల్గొన్నారు. ఈ సందర్భంగా అక్కడ జరిగిన పలు పూజా కార్యక్రమాలలో ఎమ్మెల్యే జిఎంఆర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు.



# బొమ్మ శ్రీరామ్ చక్రవర్తికి సన్మానం ఆలయ చైర్మెన్ ఇంగిలే రామారావు

**జమ్మికుంట, మే 18, నేషనలిస్ట్ వాయిస్ :**

సోమవారం కరీంనగర్ ఇందిరా భవన్ లో కాంగ్రెస్ పార్టీ ఆత్మీయ సన్మానం కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు కార్పొరేషన్ చైర్మన్ గా నియమితులై కరీంనగర్ కు మొదటి సారి వచ్చిన సందర్భంగా బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి కి శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సన్మానించిన శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థాన చైర్మన్ ఇంగిలే రామారావు. ఈ సందర్బంగా దేవస్థానం చైర్మెన్ ఇంగిలే రామారావు మాట్లాడుతూ, బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి ఇంకా మరెన్నో పదవులు అధిరోహించాలని. మున్నూరు కాపు కుల ఐక్యత కోసం, వారి అభివృద్ధి కొరకు పాటుపడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ప్రజా పాలన కార్యక్రమాలలో చురుకుగా పాల్గొని కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా సెక్రెటరీ మేకమల్ల అశోక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పూదరి శివకుమార్ గౌడ్, యూత్ కాంగ్రెస్ నాయకులు ఉమ్మడి సందీప్ తదితరులు పాల్గొన్నారు.



# కేంద్రమంత్రి పిఆర్ ఓ గా రాజ్ కుమార్

**హైదరాబాద్ నేషనలిస్ట్ వాయిస్ దినపత్రిక, మే 18:**



రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా(ఏ) జాతీయ అధ్యక్షుడు, కేంద్ర సామాజిక న్యాయం, సాధికారత శాఖ మంత్రి రాందాస్ ఆత్వలే రెండు తెలుగు రాష్ట్రాల (తెలంగాణ, ఆంధ్రప్రదేశ్) ప్రజా సంబంధాల అధికారి (పీఆర్ఓ)గా టి.రాజ్ కుమార్ నియమితులయ్యారు. ఈ మేరకు సోమవారం పార్టీ జాతీయ కార్యదర్శి, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల ఇంచార్జీ పేరం శివనాగేశ్వర రావు గౌడ్ చేతుల మీదుగా రాజ్ కుమార్ నియామకపు పత్రాన్ని అందుకున్నారు. పార్టీ అధినేత, కేంద్రమంత్రి ఆదేశాల మేరకు రాజ్ కుమార్ ను నియమించినట్లు శివనాగేశ్వర రావు గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా కాచిగూడలో రాజ్ కుమార్ మాట్లాడుతూ.. కేంద్ర మంత్రి ఆదేశాల మేరకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పార్టీ అభివృద్ధి తో పాటు కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లో విస్తృతంగా తీసుకువెళ్ళి పార్టీకి మంచి పేరు తీసుకువచ్చే విధంగా కృషిచేస్తానని తెలిపారు. ప్రజలకు, పార్టీకి, కేంద్ర ప్రభుత్వానికి మధ్య వారధిలా పనిచేస్తానని, ప్రజా సమస్యల పరిష్కారారం కోసం తనవంతుగా కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.

# ద్విచక్ర వాహనాల దొంగ అరెస్ట్

**సదాశివపేట నేషనలిస్ట్ వాయిస్ దినపత్రిక మే 18 :**



సంగారెడ్డి:-సదాశివపేట మండలం పెద్దాపూర్ గ్రామంలో మరియు పటాన్చెరు పరిధిలో మోటార్ సైకిల్ దొంగతనాలు చేసినటువంటి వ్యక్తిని సదాశివపేట పోలీసులు పట్టుకొని అతడి నుంచి రెండు ద్విచక్రవాహనలను స్వాధీనం చేసుకున్నారు. సదాశివపేట పట్టణ ఇన్స్పెక్టర్ ణ. వెంకటేష్ కేసు వివరాలను మీడియాకు వెల్లడించారు. నేరస్తుడు కొండాపూర్ మండలం తోగోర్పల్లి చెందిన పిచ్చకుంట్ల సురేష్ అను అతను జల్సాలకు, మద్యానికి అలవాటు పడి, బలాదూర్ గా తిరుగుతూ సులభంగా డబ్బులు సంపాదించాలని నిర్ణయించుకొని ఇదే నెలలో మొదటగా పెద్దాపూర్ లో రాత్రి పూట భారత్ పెట్రోల్ పంప్ వద్ద పార్క్ చేసిన ప్యాషన్ ప్లస్ బైక్, పటాన్ చెరు లో రుద్రవరం దెగ్గర గ్లామర్ బైక్ ని దొంగతనం చేసినట్లు పోలీసులు గుర్తించారు. అతని వద్ద నుండి రెండు బైకులను స్వాధీనం చేసుకొని నేరస్తుడిని రిమాండ్ కు తరలించినట్లు సదాశివపేట ఇన్స్పెక్టర్ డి.వెంకటేష్ తెలిపారు దొంగను పట్టుకున్న క్రైమ్ టీమ్ వెంకటేశం, అమానుల్లా, నహీద్ పాషలను ఇన్స్పెక్టర్ అభినందించారు.

# ఇప్పలగుంపు గిరిజనుల హక్కులను పరిరక్షించాలి హైకోర్టు ఆదేశాల అమలుకు అధికారులకు వినతి

**మణుగూరు, మే 18, నేషనలిస్ట్ వాయిస్**

పగిడేరు గ్రామ పంచాయతీ పరిధిలోని ఇప్పలగుంపు గ్రామానికి చెందిన కోయ గిరిజనుల జీవన హక్కులు, సంప్రదాయ సాగు భూములపై హక్కులను పరిరక్షించాలని మాజీ జెడ్పీటీసీ పాల్వంచ దుర్గ డిమాండ్ చేశారు.సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా ఫారెస్ట్ ఏవో కె.ఎస్.ఎన్. మూర్తికి ఆమె వినతిపత్రం సమర్పించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ, తరతరాలుగా అడవి అంచున భూములను సాగు చేసుకుంటూ జీవిస్తున్న గిరిజనులను అటవీ శాఖ అధికారులు భూముల నుంచి తొలగించే ప్రయత్నం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో గ్రామస్థులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని తెలిపారు.ఈ సమస్యపై గ్రామస్థులు తెలంగాణ హైకోర్టును ఆశ్రయించగా, ఔ్యా. చీశీ.7250/2026 కేసులో ఈ ఏడాది మార్చి 10న హైకోర్టు కీలక ఉత్తర్వులు జారీ చేసిందని ఆమె పేర్కొన్నారు. గ్రామస్థుల అభ్యర్థనలను పరిశీలించి, సంబంధిత పత్రాలను స్వీకరించి, వ్యక్తిగత విచారణ నిర్వహించి చట్టపరమైన నిర్ణయం తీసుకోవాలని హైకోర్టు అధికారులను ఆదేశించినట్లు తెలిపారు.హైకోర్టు ఉత్తర్వుల ధృవీకృత ప్రతిని మే 13న అందుకున్నామని, నిర్ణీత గడువులోపు జిల్లా యంత్రాంగం తక్షణ చర్యలు చేపట్టాలని పాల్వంచ దుర్గ కోరారు.ఈ సందర్భంగా ఆమె ప్రధానంగా మూడు డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. ఫారెస్ట్ రైట్స్ యాక్ట్-2006 ప్రకారం గిరిజనుల వ్యక్తిగత, సామూహిక అటవీ హక్కులను గుర్తించి పట్టాలు మంజూరు చేయాలని, సమస్య పూర్తిగా పరిష్కారం అయ్యే వరకు గ్రామస్థులను భూముల నుంచి తొలగించకుండా రక్షణ కల్పించాలని, హైకోర్టు ఆదేశాలను వెంటనే అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు.పేద గిరిజన కుటుంబాల జీవనోపాధి, సంప్రదాయ హక్కులను కాపాడేందుకు ప్రభుత్వం మానవతా దృక్పథంతో స్పందించాలని పాల్వంచ దుర్గ కోరారు.



# ఉత్తమ ప్రదర్శన కనబర్చిన విద్యార్థినిని సన్మానించిన ఎస్పీ

**సంగారెడ్డి నేషనలిస్ట్ వాయిస్ దినపత్రిక మే 18 :**

ఇంటర్మీడియట్ పరీక్షల్లో 99.31 శాతం మార్కులతో రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ప్రదర్శన కనబర్చిన విద్యార్థిని సాహిత్య ను జిల్లా ఎస్పీ పారితోష్ పంకజ్ అభినందిస్తూ ప్రశంసా పత్రాన్ని అందచేశారు. ఆదివారం నాడు పోలీసు కుటుంబాలకు చెందిన పిల్లల ప్రతిభను ప్రోత్సహిస్తూ, వారి విద్యా ప్రగతికి తోడ్పడాలనే ఉద్దేశ్యంతో నిర్వహించిన "స్పార్క్-(సపోర్టింగ్ పొటెన్షియల్ అకడమిక్ రైజ్ ఫర్ ఖాకీ కిడ్స్)" కార్యక్రమంలో సంగారెడ్డి పట్టణానికి చెందిన భాగ్యలక్ష్మి శామ్ కుమార్ గౌడ్ దంపతుల కుమార్తె సాహిత్య ను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఇదే పట్టుదలతో తన విద్యాభ్యాసాన్ని కొనసాగించి, భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన ఆకాంక్షించారు. ఉత్తమ ప్రతిబ కనబర్చిన పోలీసుల పిల్లలను జిల్లా ఎస్పీ అభినంచడం పట్ల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.




# తిలక్ సేవలు చిరస్మరణీయం

సర్వీసులో ఉన్నప్పుడు సెంట్రల్ ఎక్సైజ్, కస్టమ్స్, జి.ఎస్.టి ఉద్యోగుల సంఘ అధ్యక్షుడుగా, ఉద్యోగ విరమణ తర్వాత పెన్షనర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా ఉద్యోగుల, పెన్షనర్ల సమస్యల పరిష్కారం కోసం చిత్త శుద్ధితో పాటుపడిన మహోన్నత నేత గద్దె తిలక్ అని విజయవాడ తూర్పు శాసన సభ్యులు గద్దె రామ్మోహన్ అన్నారు. కానూరులోని ఓ ఫంక్షన్ హాలులో దివంగత సెంట్రల్ జి.ఎస్.టి సూపరింటెండెంట్ గద్దె తిలక్ సంస్మరణ సభ సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎం.ఎల్. ఏ గద్దె రామ్మోహన్ మాట్లాడుతూ.. అమూల్యమైన సేవలతో, అనితర సాధ్యమైన పనితీరుతో డిపార్ట్మెంట్ లో సుస్థిరమైన స్థానాన్ని పొందిన వ్యక్తి తిలక్ అని ప్రశంసించారు. సి బి ఐ సి పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు టి.వివేకానంద మాట్లాడుతూ.. ఉద్యోగులందరి శ్రేయస్సు కోసం పరితపించే అందరివాడు, అన్నీ రంగాలలో ప్రావీణ్యం ఉన్న అపర చాణక్యుడు తిలక్ అని కొనియాడారు. జి.ఎస్.టి విశ్రాంత అసిస్టెంట్ కమిషనర్ ఎం. నాగరాజు మాట్లాడుతూ .. తిలక్ సారథ్యంలో ఉద్యోగుల సంఘం, పెన్షనర్ల సంఘం మరింత బలపడిందన్నారు. ఉద్యోగుల సంక్షేమం కోసం సొంత ఖర్చులతో ఢిల్లీ వెళ్ళేవారన్నారు. తొలుత తిలక్ చిత్ర పటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. పలువురు ఉద్యోగులు, పెన్షనర్లు తిలక్ చేసిన సేవలు ప్రస్తుతించారు. కార్యక్రమంలో కస్టమ్స్ అసిస్టెంట్ కమిషనర్ నందిపాటి శ్రీనివాస్, విశ్రాంత అసిస్టెంట్ కమిషనర్లు భువనేశ్వరరావు, వెంకటేశ్వరరావు, నగేష్ బాబు, రంగారావు, ఆర్.వి. ఎల్ నరసింహారావు, విల్సన్ బాబు, శివప్రసాదరావు, అజీమ్, సురేష్ సూపరింటెండెంట్లు మురళీ, కిషోర్, పి.వి.సత్యనారాయణ, పి.కోటేశ్వరరావు, గుమ్మడి సీతారామయ్య, భీమ్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా పాలన--ప్రగతి ప్రణాళికలో 99 భాగంగా

## యోగ, వాకింగ్‌తో ఆరోగ్య పరిరక్షణ : ఎంపీడీవో ఆదర్శ్ గౌడ్

**నేషనలిస్ట్ వాయిస్ దినపత్రిక చిన్నంబావి, మే 18:**

ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమాల్లో భాగంగా చిన్నంబావి మండల కేంద్రంలో సోమవారం 2కే రన్ నిర్వహించారు. ఎంపీడీవో సూర్య ఆదర్శ్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, అంగన్‌వాడీ టీచర్లు, క్రీడాకారులు, వివిధ శాఖల సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో ఆదర్శ్ గౌడ్ మాట్లాడుతూ ప్రతిరోజూ యోగ, రన్నింగ్, వాకింగ్. శ్వాస ధ్యానం వంటి వ్యాయామాలు చేయడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చన్నారు. శారీరక దృఢత్వంతో పాటు మానసిక ప్రశాంతత కూడా లభిస్తుందని తెలిపారు. ప్రజల్లో ఆరోగ్య చైతన్యం పెంపొందించేందుకే ప్రభుత్వం ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తోందన్నారు. కార్యక్రమంలో ఎంపీఓ రామస్వామి, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాసులు, కంప్యూటర్ ఆపరేటర్లు సంపంగి ఈశ్వర్, నరేష్ నాయుడు, సర్పంచులు, ఉపసర్పంచులు, గ్రామ కార్యదర్శులు, 108 సిబ్బంది, అంగన్‌వాడీ టీచర్లు, ప్రభుత్వ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.






# ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికి ప్రజావాణి కార్యక్రమం..

**(సంగారెడ్డి జిల్లా నేషనలిస్ట్ వాయిస్**

ప్రత్యక్షంగా మాట్లాడి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్న జిల్లా ఎస్పీ ప్రజల సమస్యల సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఎస్. హెచ్. ఓలకు సూచనలుజిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపిఎస్ సంగారెడ్డి జిల్లా సురక్ష ప్రతినిధి: ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఫిర్యాదుదారుల సమస్యలను ఓపికగా విన్న ఎస్పీ, సంబంధిత అంశాలపై స్థానిక ఎస్. హెచ్. ఓలతో ఫోన్ ద్వారా మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ప్రతి ఫిర్యాదును నిష్పక్షపాతంగా విచారణ జరిపి, బాధితులకు త్వరితగతిన న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రజలను ఉద్దేశించి ఎస్పీ మాట్లాడుతూ, స్థానిక పోలీస్ స్టేషన్‌లలో సమస్యలు పరిష్కారం కాకపోయిన పక్షంలో ఎలాంటి భయాందోళనలకు గురికాకుండా నేరుగా జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని సూచించారు. అలాగే మధ్యవర్తులను నమ్మకుండా, తమ సమస్యలను నేరుగా పోలీసు అధికారుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు.



# రాష్ట్రస్థాయి 'తెలంగాణ మోడల్ యునైటెడ్ నేషన్స్'లో కమాన్‌పూర్ విద్యార్థుల ఘనకీర్తి. డీ. చరిష్మా, కే. రవిత్రేణిలకు అవార్డులు

## అంతర్జాతీయ వేదికపై మెరిసిన కమాన్‌పూర్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు

## ఎంఈఓ విజయ్ కుమార్ అభినందనలు

**పెద్దపల్లి జిల్లా బ్యూరో,మార్చి 18,నేషనలిస్ట్ వాయిస్**

సమకాలీన ప్రపంచ సమస్యలపై ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు అంతర్జాతీయ ప్రతినిధుల తరహాలో గళం విప్పి తమ అద్భుత ప్రతిభను చాటారు. హైదరాబాద్ లోని టీజీఐఆర్‌డీ వేదికగా సర్వశిక్ష అభియాన్ పాఠశాల విద్య ఆధ్వర్యంలో, రాష్ట్ర సోషల్ ఫోరమ్ సహకారంతో మే 15 నుండి 17 వరకు అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన "తెలంగాణ రాష్ట్ర మోడల్ యునైటెడ్ నేషన్స్" జనరల్ అసెంబ్లీ సెషన్స్‌లో పెద్దపల్లి జిల్లా, కమాన్‌పూర్ మండల కేంద్రానికి చెందిన ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయిలో అత్యున్నత ప్రతిభ కనబరిచి సంచలనం సృష్టించారు. అంత ర్జాతీయ వేదికపై దేశాల ప్రతినిధులుగాఈ మూడు రోజుల సదస్సులో రాష్ట్రవ్యాప్తంగా ఎంపిక చేసిన 'పీఎం శ్రీ' పాఠశాలల నుండి విద్యార్థులు హాజరయ్యారు. ఇందులో భాగంగా విద్యార్థులు వివిధ దేశాల రాయబారులుగా, అంతర్జాతీయ మీడియా ప్రతినిధులుగా మారి సమకాలీన ప్రపంచాన్ని వేధిస్తున్న మానవ హక్కుల ఉల్లంఘన,మహిళా సాధికారత,బాలల హక్కుల పరిరక్షణ,నాణ్యమైన విద్య, అంతర్జాతీయ బాలల ఆరోగ్య సంరక్షణ వంటి అత్యంత కీలకమైన అంశాలపై విశ్లేషణా త్మకంగా ప్రసంగించారు. అంతర్జాతీయ వేదికలపై దేశాల వాణిని ఎలా వినిపిస్తారో అదే శైలిలో విద్యార్థులు తమ వాదనా పటిమను ప్రదర్శించి అందరినీ అబ్బురపరిచారు.

**రాష్ట్రస్థాయిలో తృతీయ స్థానంలో డి. చరిష్మా..బెస్ట్ మీడియా ప్రతినిధిగా రవిత్రేణి**

ఈ కఠినమైన పోటీల్లో కమాన్‌పూర్ ఉన్నత పాఠశాల విద్యార్థిని డి.చరిష్మా అంతర్జాతీయ అంశాలపై అద్భుతమైన ప్రసంగం,విశ్లేషణతో "బెస్ట్ డెలిగేట్"గా నిలిచి,రాష్ట్రస్థాయిలో తృతీయ స్థానాన్ని కైవసం చేసుకుంది. సమగ్ర శిక్ష డైరెక్టర్ రాధా మేడం చేతుల మీదుగా ఆమె ప్రతిష్టాత్మక అవార్డును అందుకుంది. అదేవిధంగా, ఇంటర్నేషనల్ ప్రెస్ మీడియా ప్రతినిధి పాత్రను అత్యంత సమర్థవంతంగా పోషించి,సమాజంలోని సమస్యలను ప్రశ్నించిన కమాన్‌పూర్ పాఠశాలకే చెందిన మరో విద్యార్థిని కే.రవిత్రేణి"బెస్ట్ మీడియా ప్రతినిధి"గా ఎంపికై అవార్డును సొంతం చేసుకుంది.

**విద్యార్థులను అభినందించిన ఎంఈఓ ఇల్లందుల విజయ్ కుమార్**

రాష్ట్రస్థాయిలో పాఠశాల కీర్తిని చాటిన విద్యార్థినులు డి.చరిష్మా, కే.రవిత్రేణిలను కమాన్‌పూర్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాధికారి (ఎంఈఓ) ఇల్లందుల విజయ్ కుమార్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ఇలాంటి "మోడల్ యునైటెడ్ నేషన్స్" కార్యక్రమాలు ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల్లో దాగి ఉన్న నాయకత్వ లక్షణాలను బయటకు తీస్తాయన్నారు .అంతర్జాతీయ సమస్యలపై విద్యార్థులకు అవగాహన పెంపొందించడమే కాకుండా, భవిష్యత్తులో దేశాన్ని నడిపించే ఉత్తమ నాయకులుగా, వక్తలుగా తీర్చిదిద్దేందుకు







వారిలో వాదనా నైపుణ్యాలు, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడానికి ఇవి ఎంత గానో దోహదపడతాయని ఆయన కొనియాడారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులు రాష్ట్రస్థాయిలో ఇంతటి ప్రతిభ కనబరచడం పట్ల పాఠశాల ఉపాధ్యాయ బృందం,విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు తగ్గించాలి సీపీఎం..

**కేసముద్రం, మే18,నేషనలిస్ట్ వాయిస్**

గ్యాస్ ధరలు తగ్గించాలని కేసముద్రం, అంబేద్కర్ సెంటర్లో సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో ఆటోను తాళ్లు కట్టి లాగుతు ఆందోళన,నిరసన తెలుపుతూ.. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి గోడిశాల వెంకన్న మాట్లాడుతూ పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలు,ప్రతి నెల పెంచడం వల్ల,జీవనోపాధి కోసం ఆటోలు నడుపుతున్న కార్మికుల కుటుంబాలు రోడ్డున పడతాయన్నారు. అంతర్జాతీయంగా క్రూడ్ ఆయిల్ ధరలు తగ్గినప్పుడు,పెట్రోల్ డీజిల్ గ్యాస్ వినియోగదారులకు ధరలు తగ్గించ లేదు క్రూడ్ ఆయిల్ ధరలు పెరుగుతున్నాయని పొదుపుసూత్రాలుచెబుతూన్నారు. పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలు పెరగడం వల్ల నిత్యవసర సరుకులు ధరలుపెరుగుతాయని,కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ ఆయిల్ కంపెనీల లాభం కోసం ప్రజా వ్యతిరేకవిధానాలు మానుకొని ధరలు తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు సీనియర్ నాయకులు బొబ్బల యాకుబ్ రెడ్డి,చాగంటి కిషన్, నీరుటి జలంధర్,జల్లే జయరాజ్,సోమరపు ఎల్లయ్య,ఎండి యాకుబ్ పాషా,ఆటో కార్మికులు బెజ్జం నాగరాజు,ఎండి రబ్బాని, యాకన్న,పాషా తదితరులు పాల్గొనడం జరిగింది.



# ఇందిరమ్మ ఇళ్ల బిల్లులు లబ్ధిదారులకు అందని ద్రాక్ష!

## నిరుపేదలను అప్పుల ఊబిలోకి నెట్టుతున్న ప్రభుత్వం!

## ఇల్లు మంజూరు చేసి బిల్లులు ఇవ్వకపోవడం దారుణం!

## ఇల్లు కట్టమంటారు బిల్లు మాత్రం ఇవ్వరు!

## ఎమ్మార్పీఎస్ వనపర్తి జిల్లా అధ్యక్షులు

## కొమ్ము చెన్నకేశవులు మాదిగ

**నేషనలిస్ట్ వాయిస్ దినపత్రిక వనపర్తి న్యూస్ మే 18**

వనపర్తి మండలం అచ్యుతాపురం గ్రామానికి చెందిన మచ్చ చంద్రయ్య /. ఎల్లయ్య) కి ప్రభుత్వం ఎంతో ప్రచారం చేసిన ఇందిరమ్మ ఇండ్ల పథకంలో మొదటి దఫాలో ఇల్లు మంజూరు చేయబడినప్పటికీ, ఇప్పటి వరకు మొదటి బిల్లు విడుదల కాకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని ఎమ్మార్పీఎస్ వనపర్తి జిల్లా అధ్యక్షులు కొమ్ము చెన్నకేశవులు మాదిగ తీవ్రంగా విమర్శించారు. పేదలకు ఇళ్లు ఇస్తామని చెప్పి, బిల్లులు మాత్రం నెలల తరబడి ఆపివేయడం వల్ల లబ్ధిదారులు తీవ్ర ఆర్థిక ఇబ్బం దులు ఎదుర్కొంటున్నారని అన్నారు. మచ్చ చంద్రయ్య అప్పులు చేసి ఇంటి నిర్మాణ పనులు ప్రారంభించి నప్పటికీ ప్రభుత్వం నుండి రావలసిన ఆర్థిక సాయం అందక అప్పుల భారంతో ఇబ్బందులు పడు తున్నారని తెలిపారు. సంబంధిత అధి కారులను ఎన్నిసార్లు కలిసినా "త్వరలో వస్తుంది" అనే మాట తప్ప ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పేదల ఇళ్ల విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం బాధాకరమని అన్నారు. ఇల్లు కట్టమంటారు... బిల్లు మాత్రం ఇవ్వరు! పేదల ఆశలతో ప్రభుత్వం ఆటలు ఆడుతోందివెంటనే మొదటి బిల్లు విడుదల చేయాలి. కావున జిల్లా కలెక్టర్ ఓ మెజిస్ట్రేట్ గారు ఈ విషయాన్ని అత్యవసరంగా పరిశీలించి, మచ్చ చంద్రయ్య కి రావలసిన మొదటి బిల్లును వెంటనే విడుదల చేయించి న్యాయం చేయాలని ఎమ్మార్పీఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అనుబంధ సంఘాల సమన్వయకర్త గంధం గట్టయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మీసాల నాగరాజు మాదిగ , లబ్ధిదారుడు మచ్చ చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణఉద్యమకారులను గుర్తించడానికి కమిటీ వేసినందుకు హర్షం వ్యక్తం చేసిన ఉద్యమకారులు:

**కేసముద్రం, మే18,నేషనలిస్ట్ వాయిస్:**

తెలంగాణ ఉద్యమకారులను గుర్తించడానికి కె.కేశవరావ్ అధ్యక్షతన కమిటీ ఏర్పాటు చేసినందుకు కేసముద్రం మండల తెలంగాణ ఉద్యమకారులు హర్షం వ్యక్తం చేశారు. కేసముద్రం పట్టణంలోని అమరవీరుల స్మారక స్థూపం వద్ద తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో ఉద్యమకారుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు చాగంటి కిషన్ మాట్లాడుతూ, తెలంగాణ ఉద్యమకారులను త్వరితగతిన గుర్తించి, ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని తెలిపారు. కమిటీ వెంటనే విధివిధానాలు ప్రకటించి, కాంగ్రెస్ పార్టీ 2023 ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచిన అంశాలైన తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల నివాస స్థలం,డబుల్ బెడ్ రూం,ఉద్యమకారుల గుర్తింపు,మరణించిన ఉద్యమకారులకుటుంబాలకు 10 లక్షల ఆర్థిక సహాయం, అర్హత ఉన్నఉద్యమకారులకు ఉద్యోగ అవకాశాల్లో రిజర్వేషన్లు కల్పించాలని కోరారు. పిసిసి సభ్యులు గుగులోత్ దస్రూనాయక్ మాట్లాడుతూ ఎన్నికల హామీలను నెరవేర్చాలని, కమిటీ కాలయాపన చేయకుండా వెంటనే హామీలను అమలు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కేసముద్రం మండల ఉద్యమకారుల ఫోరం ప్రధాన కార్యదర్శి షేక్ ఖాదర్,జెఏసి పూర్వ కన్వీనర్ మోడెం రవీందర్ గౌడ్, విద్యార్థి యువజన జెఏసి పూర్వ కన్వీనర్ దండు శ్రీనివాస్,కర్పూరపు మురళి, తోట సుధాకర్,జల్లె జయరాజ్,బాలు మోహన్, సోమారపు వెంకటయ్య, చుంచు సూరయ్య,కీర్తి సమ్మయ్య,మాందాటి ఆంజనేయులు,నానబాల దూడయ్య,నాగరబోయిన చంద్రకళ పాల్గొన్నారు.



# దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలని ప్రజావాణిలో వినతి

**జగిత్యాల జిల్లా ప్రతినిధి మే 18,నేషనలిస్ట్ వాయిస్:**

1950 రాష్ట్రపతి ఉత్తర్వులలోని ఆర్టికల్ 341 కారణంగా దళిత క్రైస్తవులు తీవ్ర అన్యాయానికి గురవుతున్నారని, వారికి తక్షణమే ఎస్సీ హోదా కల్పించాలని కోరుతూ మానవ హక్కుల నేర నిరోధక సంఘం జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో సోమవారం జగిత్యాల జిల్లా కేంద్రంలో నిర్వహించిన 'ప్రజావాణి' కార్యక్రమంలో కలెక్టర్‌కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మానవ హక్కుల నేర నిరోధక సంఘం జిల్లా అధ్యక్షుడు పర్లపల్లి ఏలీయా మాట్లాడుతూ 1950 రాష్ట్రపతి ఉత్తర్వుల ప్రకారం షెడ్యూల్డ్ కులాల రిజర్వేషన్లు మొదట హిందూ దళితులకు మాత్రమే పరిమితం చేయబడ్డాయని గుర్తుచేశారు. కేవలం మతం మారారనే కారణంతో దళిత క్రైస్తవులను సామాజిక, ఆర్థిక, మరియు రాజకీయ న్యాయానికి దూరం చేయడం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని స్పష్టం చేశారు. ఆర్టికల్ 341 పేరా 3 ను తక్షణమే రద్దు చేయాలని, లేదా సదరు చట్టానికి సవరణ చేసి దళిత క్రైస్తవులకు కూడా ఎస్సీ రిజర్వేషన్లను విస్తరింపజేయాలి. ఈ న్యాయమైన డిమాండ్‌పై రాష్ట్ర ప్రభుత్వం స్పందించి, దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించేలా కేంద్ర ప్రభుత్వానికి తగిన సిఫారసులు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మానవ హక్కుల నేర నిరోధక సంఘం సభ్యులు చిర్ర డేవిడ్ రాజు, చిర్ర చింటు, బొడ్డెల్లి స్తెఫను, చిర్ర యేసుదాస్, ఎలగుర్తి జాన్సన్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.




# నార్కోటిక్ స్నిఫర్ డాగ్‌తో బస్టాండ్,బస్సులు,పార్సిల్ కేంద్రాల్లో పెద్దపల్లి పోలీసుల విస్తృత తనిఖీలు

**పెద్దపల్లి జిల్లా బ్యూరో,మే 18,నేషనలిస్ట్ వాయిస్**

పెద్దపల్లి జిల్లా,రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి జోన్ పరిధిలోని పెద్దపల్లి పోలీస్ స్టేషన్ ప్రాంతంలో బస్టాండ్ ఏరియా,కార్గో పార్సిల్ ఏరియా,దుకాణాలు,పాన్ షాపులతో పాటు పలు బస్సుల్లో కూడా పెద్దపల్లి టౌన్ ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్ కుమార్,నార్కోటిక్ వింగ్ ఇన్‌స్పెక్టర్ ఎం.రాజ్‌కుమార్ సమన్వయంతో సోమవారం నార్కోటిక్ స్నిఫర్ డాగ్ సహాయంతో విస్తృత తనిఖీలు నిర్వహించారు. అనంతరం పెద్దపల్లి ఐటీఐ కళాశాల పరిసరాలు,కళాశాల వెనుక ఉన్న ఖాళీ ప్రదేశాల్లో కూడా స్నిఫర్ డాగ్‌తో ప్రత్యేక తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ గంజాయి సరఫరా,వినియోగాన్ని నియంత్రించడమే లక్ష్యంగా ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహించడంతో పాటు నార్కోటిక్ స్నిఫర్ డాగ్‌లతో ప్రత్యేక తనిఖీలు కూడా చేపడుతున్నామని తెలిపారు. ఎవరైనా గంజాయి,మత్తు పదార్థాలు,అలాగే చిన్నపిల్లలకు మత్తు పదార్థాలు కలిపిన చాక్లెట్లు,గుట్కా,సిగరెట్లు వంటి నిషేధిత వస్తువులు విక్రయించినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ హెచ్చరించారు. బస్టాండ్‌లో ఉన్న ప్రయాణికుల బ్యాగులను,అనుమానాస్పద వ్యక్తులను తనిఖీ చేసి వారి వివరాలను సేకరించడం జరిగింది. గంజాయి మరియు మత్తు పదార్థాలను బస్సులు,రైల్వే మార్గాలు,ప్రైవేట్ వాహనాలు,కార్ల ద్వారా తరలిస్తున్నారని తెలిపారు. బస్సులు,రైళ్లలో ప్రయాణించే సమయంలో ఎవరైనా అనుమానాస్పదంగా బ్యాగులతో తిరుగుతున్న వ్యక్తులు కనిపించినా లేదా మత్తు పదార్థాల సరఫరాకు సంబంధించిన సమాచారం తెలిసినా స్థానిక పోలీసులకు లేదా తెలంగాణ యాంటీ నార్కోటిక్ బ్యూరో టోల్ ఫ్రీ నంబర్ 1908 లేదా డయల్ 100 ద్వారా సమాచారం అందించాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని తెలిపారు. యువత మత్తు పదార్థాలకు బానిస కాకుండా తమ భవిష్యత్తును కాపాడుకోవాలని సూచించారు. చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నార్కోటిక్ టీమ్ ఇన్‌స్పెక్టర్ రాజ్‌కుమార్,పెద్దపల్లి టౌన్ ఎస్ఐలు,పోలీస్ సిబ్బంది,నార్కోటిక్ టీమ్ సిబ్బంది పాల్గొన్నారు.





# అన్నదాతకు అండగా ఆడబిడ్డలు హమాలీలుగా పనిచేయడం అభినందనీయం

**-కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పెండ్యాల మహేష్-రామగుండం ఎమ్మెల్యే ఠాగూర్ మక్కాన్సింగ్ పనితీ రు బేస్ అంటున్నా రైతులు**

**గోదావరిఖని మే 18 నేషనలిస్ట్ వాయిస్**

రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు ఎమ్మెస్ రాజ్ ఠాకూర్ గారి నాయకత్వంలో ఈరోజు అంతర్గా మండలం పెద్దంపేట్ గ్రామంలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కాంగ్రెస్ పార్టీ ఓబిసి సెల్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు పెండ్యాల మహేష్ ఈ సందర్భంగా వరి ధాన్యం కొనుగోలు లో జాప్యం జరగకుండా ఒకవేళ అకాల వర్షం వస్తే వరి ధాన్యం తడిసి రైతులకు నష్టం జరగకుండా కొనుగోలును వేగవంతం చేయాలనే ఆలోచనతో హమాలి కూలీల కొరతను పరిగణలోకి తీసుకొని వారికి అండగా ఆడబిడ్డలను ప్రోత్సహించి ఈ సోమవారం నుంచి వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో హమాలీ అన్నలతో పాటు ఆడబిడ్డలు కూడా పనిచేయడానికి ముందుగా వచ్చిన నేపథ్యంలో ఆడబిడ్డలు అందరిని శాలువాతో సత్కరించి సన్మానించడం జరిగింది. అన్నదాతకు అండగా నిలిచిన ఆడబిడ్డలను రైతులందరూ చప్పట్లతో ప్రసంశించడం జరిగిందిఅనంతరం జిల్లా అధికార ప్రతినిధి పెండ్యాల మహేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటైన రోజు నుండి రామగుండంలో రాజ్ ఠాకూర్ అన్న శాసనసభ్యుడిగా గెలిచిన రోజునుండి ఒక్క గింజ కూడా కోత లేకుండా వరి ధాన్యం కొనుగోలు చేసి రైతులకు అండగా నిలవడమే కాకుండా సన్నాలకు బోనసులు రైతుల రుణమాఫీ చేసి దేశానికి అన్నం పెట్టే రైతన్నలకు అండగా నిలిచిన ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమని తెలియజేశారు ఈ మధ్యకాలంలో మాజీ శాసనసభ్యులు కోరు కంటి చందర్ పెద్దంపేటలో పర్యటించి జరగని విషయాన్ని జరిగినట్టుగా అబూత కల్పన చేసే ప్రయత్నం చేసిన విషయాన్ని ప్రజలకు వివరించి గత పది సంవత్సరాల కాలంలో ఒక రేషన్ కార్డు ఇవ్వకుండా ఒక డబల్ బెడ్ రూమ్ ఇవ్వకుండా అనేక ధరలు పెంచి ఉచిత కరెంటు ఇవ్వకుండా



ఏ ఒక్క హామీని నెరవేర్చకుండా కల్లబొల్లి మాటలతో కాలం వెల్లదీసిన ప్రభుత్వం బిఆర్ఎస్ అయితే ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని ఒకవేళ నీకు మేము చేసే అభివృద్ధి మేము చేసే సంక్షేమ పథకాలు కనబడకపోతే బహిరంగ చర్చకు రావాలని కోరు కంటి చందర్ కి సవాల్ విసిరిన పెండ్యాల మహేష్ ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి పెండ్యాల మహేష్ తో పాటు అంతర్గా మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సింగం కిరణ్ పెద్దంపేట గ్రామం మాజీ సర్పంచ్ ఆవుల శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ గ్రామ శాఖ అధ్యక్షులు పల్లె రవీందర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పైడిపల్లి ప్రసాద్ తమ్మనవేని మధు వేల్పుల కుమార్, పెండ్యాల వెంకటేష్ మెరుగు కుమార్ గౌడ్ తమ్మనవేని రవి యాదవ్ ఆడెపు సంతోష్ అగ్గిల రవి అఖిల మహేష్ పట్టాని మహేష్ రైతులు మహిళలు తదితరులు పాల్గొన్నారు

# అలియాబాద్, కంది గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించిన జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, ఎస్పీ పరితోష్ పంకజ్

**( సంగారెడ్డి జిల్లా నేషనలిస్ట్ వాయిస్ దినపత్రిక మే 18)**

ధాన్యం కొనుగోలులో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని అధికారులకు పలు సూచనలు. కొండాపూర్ మండలం అలియాబాద్, కంది గ్రామాలలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, ఐఎఎస్., మరియు జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపిఎస్., సందర్శించారు. ఈ సందర్భంగా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. రైతులకు అండగా నిలుస్తూ అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని, పోలీస్ శాఖ తరఫున అన్ని రకాల భద్రతా పరమైన ఏర్పాట్లకు సిద్ధంగా ఉన్నామని ఎస్పీ తెలిపారు. అవసరాన్ని బట్టి రవాణా వాహనాలు అందుబాటులో ఉండేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఇతర రాష్ట్రాలకు చెందిన ధాన్యాన్ని అక్రమంగా తెలంగాణ రాష్ట్రంలో విక్రయించకుండా చెక్‌పోస్టుల వద్ద కట్టుదిట్టమైన తనిఖీలు నిర్వహిస్తున్నట్లు ఎస్పీ వెల్లడించారు. పోలీస్, రెవెన్యూ, వ్యవసాయ శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో విధులు నిర్వహిస్తూ శాంతిభద్రతలు పరిరక్షించడంతో పాటు రైతుల ప్రయోజనాలను కాపాడేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ సూచించారు.



# ప్రజావాణి సమస్యల సత్వర పరిష్కారంపై దృష్టి సారించాలి:: అడిషనల్ కలెక్టర్ సంగీత

**సంగారెడ్డి, నేషనలిస్ట్ వాయిస్ దినపత్రిక మే 18**

ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించే దిశగా అధికారులు దృష్టి సారించాలని అడిషనల్ కలెక్టర్ సంగీత అధికారులను ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమానికి వచ్చే ప్రతి ఫిర్యాదును బాధ్యతగా స్వీకరించి, నిర్ణీత గడువులో పరిష్కరించాలని సూచించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ లోని గ్రీవెన్స్ హాల్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదిషనల్ కలెక్టర్ ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. వివిధ సమస్యలతో వచ్చిన ప్రజల నుంచి వివరాలు తెలుసుకుని, సమస్యల పరిష్కారం కోసం సంబంధిత శాఖల అధికారులకు తగిన సూచనలు జారీ చేశారు. జిల్లాలో డివిజన్ వారీగా నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమాల్లో మొత్తం 80 ఫిర్యాదులు అందినట్లు అధికారులు తెలిపారు. అందులో కలెక్టరేట్‌కు 38, సంగారెడ్డి డివిజన్‌కు 12, ఆందోల్ డివిజన్‌కు 03, నారాయణ ఖేడ్ డివిజన్‌కు 19, జహీరాబాద్ డివిజన్‌కు 08 ఫిర్యాదులు అందినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమం లో జిల్లా అధికారులు, రెవెన్యూ అధికారులు,,



మున్సిపల్ కమిషనర్లు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ లో ఉత్తమ ప్రదర్శన కనబర్చిన విద్యార్థినిని సన్మానించిన ఎస్పీ

**(సంగారెడ్డి నేషనలిస్ట్ వాయిస్ దినపత్రిక మే 18 ):**

ఇంటర్మీడియట్ పరీక్షల్లో 99.31 శాతం మార్కులతో రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ప్రదర్శన కనబర్చిన విద్యార్థిని సాహిత్య ను జిల్లా ఎస్పీ పారితోష్ పంకజ్ అభినందిస్తూ ప్రశంసా పత్రాన్ని అందచేశారు. ఆదివారం నాడు పోలీసు కుటుంబాలకు చెందిన పిల్లల ప్రతిభను ప్రోత్సహిస్తూ, వారి విద్యా ప్రగతికి తోడ్పడాలనే ఉద్దేశ్యంతో నిర్వహించిన "స్పార్క్-(సపోర్టింగ్ పొటెన్షియల్ అకడమిక్ రైజ్ ఫర్ ఖాకీ కిడ్స్)" కార్యక్రమంలో సంగారెడ్డి పట్టణానికి చెందిన భాగ్యలక్ష్మి శామ్ కుమార్ గౌడ్ దంపతుల కుమార్తె సాహిత్య ను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఇదే పట్టుదలతో తన విద్యాభ్యాసాన్ని కొనసాగించి, భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన ఆకాంక్షించారు. ఉత్తమ ప్రతిబ కనబర్చిన పోలీసుల పిల్లలను జిల్లా ఎస్పీ అభినంచడం పట్ల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు



# ప్రమాద బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలి

## జాయింట్ కలెక్టర్‌కు బాధితుల వినతి

**ఆలూర్ మే 18 నేషనలిస్ట్ వాయిస్**

ఆర్మూర్ మండలంలోని గుత్ప గ్రామంలో మూడు నెలల క్రితం జరిగిన అగ్ని ప్రమాదంలో పది ఇళ్లు పూర్తిగా దగ్ధమై భారీ ఆస్తి నష్టం సంభవించినప్పటికీ ఇప్పటివరకు ప్రభుత్వ తరపున ఎటువంటి ఆర్థిక సహాయం అందలేదని బాధిత కుటుంబాలు ఆవేదన వ్యక్తం చేశాయి. ఈ మేరకు సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో గుత్ప గ్రామానికి చెందిన కొండ్ర దశరథ్, శశికుమార్ ఆధ్వర్యంలో బాధిత కుటుంబ సభ్యులు జాయింట్ కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ ప్రమాదంలో గొజ్జ లక్ష్మి, గొల్ల సరిత, గొల్ల గంగాజమున, గొల్ల నర్సు, గుజ్జ లక్ష్మి, గొజ్జ లత, గొజ్జ రాజభాయి, గొల్ల లసుంబాయి, గొజ్జ లక్ష్మి, గొల్ల శివరంజనీ కుటుంబాలకు చెందిన ఇళ్లు పూర్తిగా కాలిపోవడంతో దాదాపు కోటి రూపాయల వరకు ఆస్తి నష్టం వాటిల్లిందని తెలిపారు. ప్రమాదం జరిగిన సమయంలో ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వినయ్ రెడ్డి, ఆలూర్ తహసీల్దార్, రెవెన్యూ అధికారులు సంఘటన స్థలాన్ని పరిశీలించినప్పటికీ ఇప్పటి వరకు ఎలాంటి సహాయం అందలేదని బాధితులు పేర్కొన్నారు. ఇళ్లను కోల్పోయి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న తమకు ప్రభుత్వం తక్షణమే ఆర్థిక సాయం అందించి న్యాయం చేయాలని బాధిత



కుటుంబాలు జాయింట్ కలెక్టర్‌ను కోరాయి. సంబంధిత అధికారుల ద్వారా నష్టాన్ని అంచనా వేసి తగిన పరిహారం మంజూరు చేయాలని వినతిపత్రంలో అభ్యర్థించారు.

# కమ్మర్‌పల్లిలో నూతన తహసీల్దార్‌కు బీఆర్ఎస్ నేతల ఘన సన్మానం

**నేషనలిస్ట్ వాయిస్**

బాల్కొండ నియోజకవర్గం కమ్మర్‌పల్లి మండల కేంద్రంలో నూతన తహసీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన ఎం.నరేష్‌ను బీఆర్ఎస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. మండల అభివృద్ధికి అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని నాయకులు ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ కొత్తపల్లి అశోక్,మాజీ ఎంపీటీసీ మైలారం సుధాకర్‌తో పాటు బీఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



# రామన్నపేటలో ధాన్యం కొనుగోలుపై సమీక్షఅధికారులు, మిల్లర్లతో ప్రభుత్వ విప్ నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం రివ్యూ మీటింగ్

**(యాదగిరిగుట్ట నేషనలిస్ట్ వాయిస్ దినపత్రిక మే 18 )**

రామన్నపేట మండల కేంద్రంలోని వీణా కార్యాలయంలో మండలానికి సంబంధించిన ధాన్యం కొనుగోలు అంశంపై అధికారులు, మిల్లర్లతో ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం రివ్యూ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ రైతులు తీసుకొచ్చే ధాన్యాన్ని ఎలాంటి ఇబ్బందులు లేకుండా త్వరితగతిన కొనుగోలు చేయాలని అధికారులకు సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో తగిన సౌకర్యాలు కల్పిస్తూ, రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మిల్లర్లు కూడా సమన్వయంతో పనిచేసి ధాన్యం తరలింపు ప్రక్రియ వేగవంతం చేయాలని సూచించారు. రైతుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే పేర్కొన్నారు.



# అమెరికాలో నల్గొండ జిల్లా యువతి దుర్మరణం...

**(నల్గొండ జిల్లా నేషనలిస్ట్ వాయిస్18)**

నార్కట్ పల్లి మండలంలోని చెర్వుగట్టుకు చెందిన యువతి మృతి చెందారు. చెర్వుగట్టుకు చెందిన గడసు శ్రీనివాస్ రెడ్డి, శోభ దంపతులకు ఇద్దరు కుమార్తెలు. పెద్ద కుమార్తె నవ్య (24) స్థానికంగా – బీటెక్ పూర్తి చేశారు. ఎంఎస్ చదివేందుకు – రెండున్నర సంవత్సరాల క్రితం అమెరికా వెళ్లారు. షికాగోలోని రూజ్వెల్ట్ యూనివర్సిటీలో చేరారు. శనివారం రాత్రి స్నేహితులతో కలిసి కారులో పార్టమ్ జాబ్ కు వెళ్తుండగా ఆమె ఉన్న కారును మరోకారు వెనక నుంచి వేగంగా వచ్చి ఢీకొంది. ఈ ప్రమాదంలో కారులో వెనకసీటులో కూర్చున్న నవ్యకు తీవ్ర గాయాలు కావడంతో అక్కడికక్కడే ప్రాణాలు విడిచారు. ఈ ఘటన చెర్వుగట్టులో తీవ్ర



విషాదం నింపింది. ఈ సమాచారాన్ని మంత్రి కోమటి రెడ్డి వెంకట్రెడ్డి, ప్రభుత్వ వీపు వేములవీరేశంకు తెలియజేశామని వారి సహకారంతో మృతదేహాన్ని స్వగ్రామానికి తీసుకువస్తున్నట్లు మృతురాలి బంధువులు తెలిపారు.

# ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రం పరిశీలించిన ఎంపీడీవో

**నేషనలిస్ట్ వాయిస్ న్యూస్ మే 18:**

నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం కమ్మర్‌పల్లి మండల కేంద్రంలోని బషీరాబాద్ గ్రామంలో ఏర్పాటు చేసిన ఐకెపి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎంపీడీవో రాజ శ్రీనివాస్ సందర్శించారు. ఈ సందర్భంగా కేంద్రంలో జరుగుతున్న ధాన్యం కొనుగోలు ప్రక్రియను పరిశీలించి సెంటర్ ఇన్‌చార్జికి పలు సూచనలు చేశారు.రైతులు తీసుకొచ్చే ధాన్యాన్ని నాణ్యత ప్రమాణాల ప్రకారం కొనుగోలు చేయాలని, ఎలాంటి అవకతవకలు చోటుచేసుకోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా వేగవంతంగా ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు. అలాగే కేంద్రంలో తాగునీరు, నీడ వంటి కనీస సౌకర్యాలు కల్పించాలని, రైతులతో మర్యాద పూర్వకంగా వ్యవహరించాలని తెలిపారు. రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించేలా అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఎంపీడీవో రాజ శ్రీనివాస్ పేర్కొన్నారు.



# పిప్రి లో మన ఊరు మన భద్రత మన బాధ్యత

**ఆర్మూర్, నేషనలిస్ట్ వాయిస్, మే 18 :**

ఆర్మూర్ మండలంలోని పిప్రి గ్రామపంచాయతీ కార్యాలయంలో సోమవారం 'మన ఊరు–మన భద్రత – మన బాధ్యత' కార్యక్రమంపై ఆర్మూర్ పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ ఓ సత్యనారాయణ గౌడ్ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ గౌడ్ ప్రజలకు పలు సూచనలు చేశారు. మన ఊరు, మన భద్రత, మన బాధ్యత అనే భావనతో ప్రతి ఒక్కరూ గ్రామ భద్రతకు సహకరించాలని, సమాజంలో పెరుగుతున్న రోడ్డు ప్రమాదాల నేపథ్యంలో యువకులు వాహనాలు నడిపేటప్పుడు జాగ్రత్తలు పాటించాలని, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, హెల్మెట్ ప్రాణరక్షణకు ఎంతో ఉపయోగపడుతుందని, అలాగే గంజాయి వంటి మత్తు పదార్థాల జోలికి యువకులు వెళ్లకుండా ఉండాలని, సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కిరణ్, గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు, వార్డు మెంబర్లు, ఐకెపి మహిళా సంఘాల సభ్యులు, యువజన సంఘాల సభ్యులు పాల్గొన్నారు.



# టి.వై.జె.ఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఎన్నికైన షేక్ మహబూబ్‌కు ఘన సన్మానం

**నారాయణఖేడ్, మే 18 నేషనలిస్ట్ వాయిస్.**

తెలంగాణ యూత్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీ.వై.జె.ఎఫ్) తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఎన్నికైన షేక్ మహబూబ్‌కు నారాయణఖేడ్ నియోజకవర్గానికి చెందిన టీ.వై.జె.ఎఫ్ సభ్యులు ఘనంగా సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా షేక్ మహబూబ్ కు శాలువా కప్పి అభినందనలు తెలిపారు. జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ, సంక్షేమం కోసం ఆయన చేస్తున్న కృషిని కొనియాడారు. రాష్ట్ర స్థాయిలో కీలక బాధ్యతలు చేపట్టడం పట్ల నారాయణఖేడ్ ప్రాంత జర్నలిస్టులు హర్షం వ్యక్తం చేశారు. షేక్ మహబూబ్ నాయకత్వంలో జర్నలిస్టుల సమస్యల పరిష్కారం, అక్రిడిటేషన్, సంక్షేమ పథకాల అమలుకు మరింత ప్రాధాన్యం లభిస్తుందని సభ్యులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో టీ.వై.జె.ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఫయాజ్, తెలంగాణ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ సభ్యుడు ఇబ్రాహీం, తెలంగాణ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ సభ్యుడు అబ్దుల్ జబ్బార్, మండల అధ్య క్షుడు అంజనేయులు, యూనియన్ సభ్యుడు ఆనంద్ తదితరులు పాల్గొని షేక్ మహబూబ్‌కు శుభాకాంక్షలు తెలిపారు.



# ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు చేర్పించండి

## తల్లిదండ్రులను వేడుకున్న బాలల హక్కుల ప్రజా వేదిక రాష్ట్ర అధ్యక్షుడు వలస సుభాష్ చంద్రబోస్

**(కరీంనగర్ జిల్లా నేషనలిస్ట్ వాయిస్ దినపత్రిక మే 18 )**



కేంద్రానికి వచ్చిన సందర్భంగా బాలల హక్కుల ప్రజా వేదిక రాష్ట్ర అధ్యక్షుడు వలస సుభాష్ చంద్రబోస్ విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు జూన్ మాసంలో ప్రారంభించే సందర్భంగా తల్లిదండ్రులు విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించారని వేడుకున్నారు పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థుల కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా వసతి గృహాలు ఉన్నాయని విద్యార్థులను చేర్పించాలని తల్లిదండ్రులు కోరారు గ్రామీణ స్థాయిలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం కోసం అందరూ కృషి చేయాలని విద్యార్థులను చేర్పించాలని ఆయన వేడుకున్నారు బాలల హక్కుల కోసం బాల కార్మిక నిర్మూల కోసం బాల్య వివాహ నిర్మాణం కోసం గత రెండు దశాబ్దాలుగా మా బాలల హక్కుల ప్రజావేదిక కృషి చేస్తున్నట్టు ఆయన తెలిపారు తల్లిదండ్రులారా విజ్ఞప్తి మా బాలల హక్కుల ప్రజావేదిక నుండి వేడుకుంటున్నాం విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పిస్తే నాణ్యమైన విద్య ఉంటుందని ప్రభుత్వ ఉపాధ్యాయులు నిరంతరంగా పేద బడుగు బలహీన వర్గాల కోసం ఉపాధ్యాయులు ఎంతగానో కృషి చేస్తున్నట్టు ఆయన తెలిపారు ప్రైవేట్ పాఠశాలలో ఫీజుల మోత తప్ప ఏమి ఉండదని తల్లిదండ్రులు గుర్తుంచుకోవాలని ఆయన కోరారు అందుకే విద్యార్థులను ప్రభుత్వ పాఠశాల చేర్పిస్తే క్రమశిక్షణ క్రీడలు సాంస్కృతి కార్యక్రమాలు విద్యార్థులకు సృజనాత్మ శక్తి పెంచేందుకు ఉపాధ్యాయులు కృషి చేస్తున్నట్టు ఆయన తెలిపారు రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు సిలబస్ ఆధారంగా విద్యాసామర్థ్యాలు పెంచేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని ఆయన అన్నారు గ్రామాల్లో ఉన్న ప్రభుత్వ పాఠశాలలను బలోపేత కోసం గ్రామాల్లో ఉన్న మహిళా సంఘాలు యువజన సంఘాలు స్వచ్ఛంద సంస్థ కార్యకర్తలు మేధావులు తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించినందుకు కృషి చేయాలని బాలల హక్కుల ప్రజావేదిక రాష్ట్ర అధ్యక్షుడు వలస సుభాష్ చంద్రబోస్ వేడుకున్నారు

# పెట్రోల్, డీజిల్ ధరలను వెంటనే తగ్గించాలి

**విజయనగరం జిల్లా నేషనలిస్ట్ వాయిస్18**

రాజాం పట్టణంలో వినూత్నంగా మోటారు వాహనం పడుకుని పెట్టి పూలమాల వేసి నిరసన చేపట్టిన డా.రాజేష్ తలే ఆధ్వర్యంలో వై యస్ ఆర్ సీపీ శ్రేణులు. అనంతరం తహసీల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందజేసిన రాజాం అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జ్ డా. రాజేష్ తలే మరియు రాజాం అసెంబ్లీ నియోజకవర్గ పరిశీలకులు కె.వి. సూర్యనారాయణ రాజు, గజపతినగరం అసెంబ్లీ నియోజకవర్గ పరిశీలకులు సిరిపురం జగన్ మోహన్ రావు మరియు నాలుగు మండలాలు ఎంపీపీలు, జెడ్పీటీసీలు, వైస్ ఎంపీపీలు, అనుబంధ విభాగాలు అధ్యక్షులు కార్యవర్గ సభ్యులు వైసీపీ నాయకులు, కార్యకర్తలు.రాష్ట్రంలో పెరిగిన పెట్రోల్, డీజిల్ ధరలను వెంటనే తగ్గించాలని డిమెండ్ చేస్తూ వైయస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆదేశాల మేరకు వైయస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ రాజాం అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జ్ డా రాజేష్ తలే ఆధ్వర్యంలో రాజాం పట్టణంలో వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఎన్నికల సమయంలో పెరిగిన పెట్రోల్ డీజిల్ ధరలను మేము అధికారంలోకి వస్తే తగ్గిస్తాం అని చెప్పిన కూటమి ప్రభుత్వం నేడు అధికారంలోకి వచ్చినాక తర్వాత ప్రజల నడ్డి విరిచే విధంగా నిత్యవసర సరుకులతో పాటు, దేశంలో ఎక్కడ లేని విధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పెట్రోల్, డీజిల్ ధరలు పెంచారన్నారు. వెంటనే పెరిగిన పెట్రోల్ డీజిల్ ధరలు తగ్గించి ప్రజలకు ఉపశమనం కలిగించాలని కోరుతూ రాజాం తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రాజాం అసెంబ్లీ నియోజకవర్గంలోని వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.






# కార్పొరేట్ స్కూళ్లకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు

## కోనాపూర్ ప్రధానోపాధ్యాయుడు రాం ప్రసాద్

**నేషనలిస్ట్ వాయిస్ న్యూస్ మే 18: నిజామాబాద్**

బాల్కొండ నియోజకవర్గం కమ్మర్‌పల్లి మండల కేంద్రంలోని కోనాపూర్ గ్రామ విద్యార్థుల సర్వతోముఖ అభివృద్ధి కోసం తెలంగాణ ప్రభుత్వం కార్పొరేట్,ప్రైవేట్ పాఠశాలలకు ఏమాత్రం తీసిపోని విధంగా అనేక మౌలిక వసతులు,విద్యా సదుపాయాలు కల్పిస్తోందని కోనాపూర్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు చౌడారపు రామ్ ప్రసాద్ తెలిపారు. సోమవారం గ్రామపంచాయతీ జనరల్ బాడీ సమావేశంలో ఆయన మాట్లాడారు.
ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ తరగతి గదులు ఏర్పాటు చేసి,అత్యాధునిక ప్రొజెక్టర్లు,స్మార్ట్ బోర్డుల ద్వారా పాఠాలను దృశ్య--శ్రావ్య రూపంలో సులభంగా అర్థమయ్యేలా బోధిస్తున్నామని తెలిపారు.పాఠశాల భవనాలకు రంగులు వేయడం,గ్రీనరీ, మొక్కలు,కిచెన్ గార్డెన్లు పెంచడం ద్వారా పాఠశాలలను ఆకర్షణీయంగా తీర్చిదిద్దుతున్నామని పేర్కొన్నారు.
విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తూ రక్షిత తాగునీరు, ఆర్ఓ ప్లాంట్లు,మిషన్ భగీరథ నీటి సౌకర్యం, బాలబాలికలకు ప్రత్యేక ఆధునిక మరుగుదొడ్లు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. ప్రతి విద్యాసంవత్సరం ప్రారంభంలోనే 1వ,తరగతి నుంచి 10వ,తరగతి వరకు విద్యార్థులకు ఉచితంగా టెక్స్ట్ బుక్స్, వర్క్ బుక్స్,నోట్ బుక్స్,అభ్యాస దీపికలు పంపిణీ చేస్తున్నామని తెలిపారు.మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియం బోధన అందుబాటులోకి తీసుకొచ్చామని, విద్యార్థుల సౌకర్యార్థం ద్విభాషా పాఠ్యపుస్తకాలు అందిస్తున్నామని చెప్పారు.ప్రభుత్వ పాఠశాలల్లో అత్యున్నత అర్హతలు సాధించి,కఠిన పోటీ పరీక్షల ద్వారా ఎంపికైన అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు బోధన అందిస్తున్నారని తెలిపారు.కోనాపూర్ పాఠశాలలో 25 నుంచి 40 సంవత్సరాల బోధన అనుభవం కలిగిన ఉపాధ్యాయులు సేవలందిస్తున్నారని చెప్పారు.విద్యార్థుల్లో పోషకాహార లోపం నివారణకు ప్రతిరోజూ గుడ్డు,పప్పు, సాంబారు,వెజిటేబుల్ రైస్‌తో నాణ్యమైన వేడి పౌష్టికాహారం అందిస్తున్నామని తెలిపారు.ప్రతి ఏడాది రెండు జతల ఉచిత యూనిఫాంలు అందజేస్తూ విద్యార్థుల మధ్య సమానత్వ భావన



పెంపొందిస్తున్నామని పేర్కొన్నారు.రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమం (ఆర్‌బీఎస్‌కే), ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ద్వారా విద్యార్థులకు ఉచిత ఆరోగ్య,కంటి పరీక్షలు నిర్వహిస్తున్నారని తెలిపారు.సైన్స్, గణిత పాఠాలను ప్రాక్టికల్‌గా నేర్చుకునేందుకు ప్రయోగశాలలు, మ్యాథ్స్ కిట్లు, కంప్యూటర్ పరిజ్ఞానం పెంపొందించేందుకు కంప్యూటర్ ల్యాబ్‌లు ఏర్పాటు చేశామని వివరించారు.విద్యార్థుల శారీరక, మానసిక వికాసానికి ప్రాధాన్యం ఇస్తూ ఫుట్‌బాల్,వాలీబాల్, హ్యాండ్‌బాల్, క్యారమ్స్,చెస్, బ్యాడ్మింటన్, స్కిప్పింగ్‌తో పాటు కరాటే వంటి ఆత్మరక్షణ క్రీడల్లో శిక్షణ అందిస్తున్నామని తెలిపారు. నాణ్యమైన విద్యతో పాటు అన్ని వసతులు ఉచితంగా లభిస్తున్నందున పదో తరగతి ఫలితాల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధిస్తున్నామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కోనాపూర్ గ్రామ సర్పంచ్ రిక్కల అరుణ్ రెడ్డి, ఉపసర్పంచ్ మోర్తాడ్ ఉదయ్,పంచాయతీ కార్యదర్శి నవీన్, వార్డు సభ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# జి.డి.కే 1 మరియు3 ఇంక్లైన్ నందు మల్టి డిపార్ట్ మెంటల్ సమావేశం

## ఆర్జీవన్ జనరల్ మేనేజర్ లలిత కుమార్ ప్రదేశానుసారం

**గోదావరిఖని మే 18 నేషనలిస్ట్ వాయిస్**

సోమవారం ఆర్జీ.వన్ జియం లలిత్ కుమార్ అదేశాను సారం జి.డీ.కే 1&3 ఇంక్లైన్ నందు "మల్టి డిపార్ట్ మెంటల్" సమావేశంలో వన్ గ్రుప్ ఏజంట్ యల్ రమేష్ అధ్యక్షతన మన సంస్థ,మన గని,మన బాధ్యతలను వివరించే మల్టీ డిపార్ట్మెంట్ సమావేశం మొదటి బదిలీ మరియు రెండవ బదిలీలలో నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా ఎజియం ఐఈడి ఆంజనేయులు మరియు వక్తలు మాట్లాడుతూ మన సంస్థ, మన గని, మన బాధ్యతలను వివరించే ఇట్టి "మల్టి డిపార్ట్ మెంటల్ సమావేశంలో వివిధ అంశాల గురించి కమిటి సభ్యులు తెలియజెస్తూ సంస్థ పురోభివృద్ధికి సాధించవలసిన అంశాల గురించి తెలియజేస్తూ ఉత్పత్తి ఉత్పాదకతా పెంచుకోవడం కొరకు గనిలో పని చేస్తున్న వివధ విభాగాల వారిగా వారు ఒక సమిష్టిగా ఏర్పాడి సమాలోచనలు జరిపి వాటిని అమలు చేయుటకు సలహాలు సూచనలు పరిగణలోకి తీసుకోవలని ఇట్టి సమిష్టి నిర్ణయాల వలన ఉత్పత్తి, ఉత్పదకతలు పెంచుటకు అవకాశం లభిస్తుందని తెలిపారు. మల్టి డిపార్ట్మెంట్ కమిటీ సభ్యులు వివిధ అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సింగరేణి లోని గనులు వాటి పని తీరు గురించి బొగ్గ ఉత్పత్తి, ఉత్పాదకత, బొగ్గు రవాణా, నెలల వారిగా నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి, రవాణా సాదించుటకు ప్రణాళికల గురించి వివరించారు. ఈ ఆర్థిక సంవత్సరం ఆర్.జి వన్ ఏరియాకు నిర్దేశించిన ఉత్పత్తి పెంపునకు తీసుకోవలసిన ప్రణాళికల గురించి వివరించారు. అనంతరం ఉద్యోగులచే రక్షణ ప్రతిజ్ఞ చేయించడము జరిగినది.



ఈ కార్యక్రమంలో ఏ.ఐ.టి.యు.సి గుర్తింపు సంఘం డిప్యూటీ జనరల్ సెక్రటరీ మడ్డి ఎల్లయ్య, బ్రాంచి సెక్రటరీ రంగు శ్రీను, ఎజియం ఐఈడి ఆంజనేయులు, ఏరియా ఇంజనీరు రామమోహనరావు, ఏజంట్ శ్రీ యల్ రమేష్ , యస్.ఓ.యం క్వాలిటి బ్రహ్మాజీ, పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి, గని మేనేజర్ సుదీర్ జక్కుల్ వార్ యస్.ఇ సి.హెచ్ రాజన్న, ఫిట్ సెక్రటరి మానాల శ్రీనివాస్, సంక్షేమాదికారి నిహాల్ సాయి మరియు కమిటి సభ్యులు మరియు ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# కమ్మర్‌పల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడిగా బోనగిరి భాస్కర్ నియామకం

**నేషనలిస్ట్ వాయిస్ న్యూస్ మే 18:**

నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం కమ్మర్‌పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా ఉప్లూర్ గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయ కుడు బోనగిరి భాస్కర్‌ను నియ మిస్తూ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఉత్తర్వులు జారీ చేసింది.పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, డీసీసీ అధ్యక్షుడు నాగేష్ రెడ్డి సమన్వయంతో ఈ నియామక ఉత్తర్వులు నిన్న విడుదలయ్యాయి.ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నూతన అధ్యక్షుడు బోనగిరి భాస్కర్‌తో పాటు తాజా మాజీ అధ్యక్షుడు సుంకేట రవిని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా మాజీ అధ్యక్షుడు సుంకేట రవి మాట్లాడుతూ.. పార్టీ అధికారంలో ఉన్నా లేకపోయినా అన్ని ఒత్తిడులను తట్టుకుని తనకు అండగా నిలిచిన ప్రతి కాంగ్రెస్ కార్యకర్తకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.పార్టీ అధికారంలోకి రావడానికి కృషి చేసిన ప్రతి కార్యకర్త సేవలను కొనియాడారు.నూతన అధ్యక్షుడు బోనగిరి భాస్కర్ మాట్లాడుతూ.. పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకునేందుకు కృషి చేస్తానన్నారు. అధిష్టానం అప్పగించే ప్రతి బాధ్యతను సమర్థంగా నిర్వహిస్తూ, నాయకులు,కార్యకర్తలందరినీ కలుపుకుని సమన్వయంతో మండలంలో పార్టీని మరింత బలోపేతం చేయడానికి కృషి చేస్తానని తెలిపారు.తనకు ఈ అవకాశం కల్పించిన పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్,డీసీసీ అధ్యక్షుడు నాగేష్ రెడ్డి,మినరల్ డెవలప్మెంట్ చైర్మన్ ఈరవత్రి అనిల్, యూనియన్ కో-ఆపరేటివ్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి,బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ సునీల్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ పాలెపు నర్సయ్య, వైస్




చైర్మన్ సుంకేట బుచ్చన్న,ఉప్లూర్ గ్రామ సర్పంచ్ ఇనుగందుల శైలేందర్,పడిగల ప్రవీణ్,ఉపసర్పంచ్ తక్కూరి ముత్యం, రాజేష్,నిమ్మ రాజేంద్రప్రసాద్, శైలేందర్, ఆనంద్,జగదీష్, శేఖర్,నరేష్, శ్రీనివాస్, తిరుపతి రెడ్డి,విజయ్,బైండ్ల శ్రీనివాస్, కమ్మరి నరేష్,తక్కురి రాజశేఖర్,చౌట్‌పల్లి సర్పంచ్ అభ్యర్థి అల్లకొండ రాజేష్, నాగుల ప్రదీప్, అడ్వకేట్ సుంకరి విజయ్,బోనగిరి లక్ష్మణ్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ జై డి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# అడవి జంతువులకు తాగునీటి ఏర్పాట్లు

## బషీరాబాద్ గ్రామ పాలకవర్గం ప్రత్యేక చర్యలు

**నేషనలిస్ట్ వాయిస్ న్యూస్ మే 18:**

నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం కమ్మర్‌పల్లి మండల కేంద్రంలోని బషీరాబాద్ గ్రామ పరిసర అటవీ ప్రాంతంలో అడవి జంతువులకు తాగునీటి కొరత లేకుండా గ్రామ పాలకవర్గం ప్రత్యేక చర్యలు చేపట్టింది. ఎండాకాలంలో నీటి కొరతతో వన్యప్రాణులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో అటవీ ప్రాంతాల్లో నీటి తొట్టెలను ఏర్పాటు చేసి వాటిలో నిత్యం నీరు నింపే విధంగా ఏర్పాట్లు చేశారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ బైకని జమున మహేష్ మాట్లాడుతూ.. అడవి జంతువుల సంరక్షణలో భాగంగా తాగునీటి సౌకర్యం కల్పించడం అత్యంత అవసరమని తెలిపారు.గ్రామ ప్రజలు కూడా అటవీ ప్రాంతాల్లోని నీటి వనరులను కాపాడాలని, వన్యప్రాణులకు ఎలాంటి హాని కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. గ్రామ పాలకవర్గ సభ్యులు మాట్లాడుతూ.. ప్రకృతి సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, జంతువులకు నీటి సౌకర్యం కల్పించడం ద్వారా పర్యావరణ సమతుల్యతను కాపాడవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చెలివేరి భూమేశ్వర్, గ్రామపంచాయతీ కార్యదర్శి ప్రభాకర్, మెల్ల రమేష్,బందెల రాజేందర్,అంకడి రాజశేఖర్,బీట్ ఆఫీసర్ తదితరులు పాల్గొన్నారు.




# ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులపై తక్షణ స్పందన

## - బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు : జిల్లా ఎస్పీ డి.జానకి

**మహబూబ్నగర్ నేషనలిస్ట్ వాయిస్ మే 18**

జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం నందు సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన 26 ఫిర్యాదులను జిల్లా ఎస్పీ డి.జానకి, క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రజల సమస్యలను ఓర్పుతో విని, సంబంధిత పోలీసు అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, ప్రజలు పోలీసు శాఖపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకోవడం ప్రతి పోలీసు అధికా బాధ్యత అని తెలిపారు. ప్రజావాణికి వచ్చే ప్రతి దరఖాస్తును పారదర్శకంగా పరిశీలించి, చట్టపరమైన చర్యల ద్వారా సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉన్నామని పేర్కొన్నారు. బాధితులకు వేగవంతమైన సేవలు అందించేందుకు అధికారులు స్పందనాత్మకంగా పనిచేయాలని సూచించారు.



# బేగం బజార్ పరిధిలో మోస్ట్ వాంటెడ్ అంతర్రాష్ట్ర దొంగ అరెస్ట్

## రూ. 30 లక్షల విలువైన 206 గ్రాముల బంగారు ఆభరణాలు, రూ. 2,14,600 నగదు రికవరీ

**హైదరాబాద్ నేషనలిస్ట్ వాయిస్**

డీసీపి జి. చంద్రమోహన్ మార్గదర్శకత్వంలో, గోషామహల్ డివిజన్ ఏసీపీ కె. చంద్రశేఖర్ రెడ్డి పర్యవేక్షణలో బేగం బజార్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ పి. భరత్ కుమార్, డిటెక్టివ్ ఎస్ఐ కె. జగదీశ్వర్ రావు మరియు వారి క్రైమ్ బృందం అత్యంత చాకచక్యంగా వ్యవహరించి, ఒక ప్రమాదకరమైన అలవాటుగా మారిన ఇండ్ల దొంగతనాలు చేసే నిందితుడిని అరెస్ట్ చేశారు. నిందితుడి నుంచి సుమారు రూ. 30 లక్షల విలువైన 206 గ్రాముల బంగారు ఆభరణాలను, రూ. 2,14,600 నగదును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

నిందితుడి వివరాలు: పేరు: అమర్ సోన్‌కాంబ్లే (వయస్సు: 20 సంవత్సరాలు, పుట్టిన తేదీ: 21.08.2005),తండ్రి పేరు: దివంగత యాదవ్ సోన్‌కాంబ్లే,ఉద్యోగం: ఫంక్షన్ హాళ్లలో వెయిటర్, ప్రస్తుత నివాసం: ఫుట్‌పాత్ పక్కన, ఎన్.ఎమ్ గూడ, కిషన్ బాగ్, హైదరాబాద్.,స్వస్థలం: ఉద్గీర్ గ్రామం, లాతూర్ జిల్లా, మహారాష్ట్ర.

నిందితుడు అమర్ సోన్‌కాంబ్లే తల్లిదండ్రులు మహారాష్ట్రకు చెందినవారైనప్పటికీ, అతను హైదరాబాద్‌లోని కిషన్ బాగ్‌లోనే పుట్టి పెరిగాడు. చిన్న వయస్సులోనే మద్యం, సిగరెట్లు మరియు పబ్బులకు తిరగడం వంటి విలాసవంతమైన అలవాట్లకు బానిసయ్యాడు. ఫంక్షన్ హాళ్లలో వెయిటర్‌గా వచ్చే సంపాదన తన జులాయి ఖర్చులకు సరిపోకపోవడంతో, సులభంగా డబ్బు సంపాదించడానికి దొంగతనాల మార్గాన్ని ఎంచుకున్నాడు. ఇప్పటివరకు ఇతనిపై హైదరాబాద్ నగరంలో (03) ఇండ్ల దొంగతనాలు మరియు ఒక (01) పోక్సో (గూజుగూ) కేసు నమోదై ఉన్నాయి.

నిందితుడిపై ఉన్న పాత కేసుల వివరాలు:

1. బేగం బజార్ పీఎస్ – జతీ. చీశీ. 191/2025 ఖ/o 331(4), 305 దీచీూ
2. అత్తాపూర్ పీఎస్ – జతీ. చీశీ. 987/2025 ఖ/o 305(ూ) దీచీూ
3. బేగం బజార్ పీఎస్ – జతీ. చీశీ. 129/2026 ఖ/o 331(4), 305 దీచీూ
4. అత్తాపూర్ పీఎస్ – జతీ.చీశీ.

ఈ నెల 06.05.2026 తెల్లవారుజామున 03:30 గంటల నుండి 05:30 గంటల మధ్య కాలంలో గోషామహల్, హిందీ నగర్ పరిధిలోని ఒక ఇంట్లో రాత్రి వేళ తాళాలు పగలగొట్టి దొంగతనం



జరిగినట్లు బేగం బజార్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు నమోదైంది. బాధితుడు ఎమ్. కృష్ణ ఇచ్చిన ఫిర్యాదు ప్రకారం... బేగం బజార్, గోషామహల్, హిందీ నగర్‌లోని తన నివాసం (ఇంటి నంబర్: 5–5–726/ూ) నుండి సుమారు 235 గ్రాముల బంగారు ఆభరణాలు మరియు రూ. 10,00000/– (పది లక్షల రూపాయల) నగదు చోరీకి గురైనట్లు తెలిపారు. ఈ ఫిర్యాదుపై బేగం బజార్ పోలీసులు కేసు నమోదు చేసి (జతీ. చీశీ. 129/2026 ఖ/o 331(4), 305 దీచీూ) దర్యాప్తు ప్రారంభించారు.

దర్యాప్తులో భాగంగా బేగం బజార్ క్రైమ్ బృందం ఘటనా స్థలంలోని మరియు పరిసర ప్రాంతాలలోని సీసీటీవీ (జజుఎ) ఫుటేజీలను క్షుణ్ణంగా పరిశీలించింది. లభించిన ఆధారాల ఆధారంగా నిందితుడిని గుర్తించి, 17.05.2026 తేదీన నిందితుడు అమర్ సోన్‌కాంబ్లేను అదుపులోకి తీసుకున్నారు. విచారణలో నిందితుడు నేరాన్ని అంగీకరించగా, అతని వద్ద నుండి దొంగిలించబడిన సొత్తును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

తక్కువ వ్యవధిలోనే కేసును చేధించి, నిందితుడిని పట్టుకోవడంలో మరియు దొంగిలించబడిన సొత్తును రికవరీ చేయడంలో కీలక పాత్ర పోషించిన బేగం బజార్ పోలీస్ సిబ్బందిని గోల్కొండ జోన్ డీసీపీ జి. చంద్రమోహన్ ప్రత్యేకంగా అభినందించారు.

# నకిరేకల్ మండలం టేకులగూడెం, మరియు నకిరేకల్ టౌన్ మూసీ రోడ్డులో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వ విప్

**(నకిరేకల్ నేషనలిస్ట్ వాయిస్ దినపత్రిక మే 18 )**

ఎమ్మెల్యే వేముల వీరేశంఆకస్మికంగా తనిఖీ చేశారుఈ సందర్భంగా కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే ఆదేశించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసి రైతులకు సకాలంలో చెల్లింపులు జరిగేలా చూడాలని సూచించారు.అదేవిధంగా కేంద్రాలలో తాగునీరు, టార్పాలిన్లు, హమాలీల సౌకర్యాలు అందుబాటులో ఉంచాలని అధికారులకు తెలిపారు. రైతులు తీసుకొచ్చిన ధాన్యాన్ని నాణ్యత ప్రమాణాల ప్రకారం వెంటనే కొనుగోలు చేసి ఎటువంటి ఆలస్యం లేకుండా మిల్లులకు తరలించాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు.



# కిషోర బాలికల ఆరోగ్య రక్షణకు ప్రత్యేక చర్యలు

## బస్తీ దవాఖానలో రక్తహీనత, డయాబెటిస్‌పై అవగాహన

**రాయికల్, మే 18: నేషనలిస్ట్ వాయిస్:**

ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా పట్టణ కేంద్రంలోని బస్తీ దవాఖానలో సోమవారం కిషోర బాలికలకు రక్తహీనత (అనీమియా), డయాబెటిస్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్‌బీఎస్‌కే ఎంఓ డా. కస్తూరి రేవతి మాట్లాడుతూ కిషోర బాలికలు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. రక్తహీనత, షుగర్ పరీక్షలను ఉచితంగా నిర్వహించి అవసరమైన మందులను అందిస్తున్నట్లు తెలిపారు. రక్తహీనత తీవ్రంగా ఉన్న బాలికలను మెరుగైన చికిత్స కోసం ఉన్నత వైద్య కేంద్రాలకు తరలిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో బస్తీ దవాఖాన వైద్యుడు డా. సబీర్ మొహమ్మద్, హెల్త్ సూపర్వైజర్ ఉమారాణి, మున్సిపల్ చైర్మన్ కట్కం రవీందర్, స్టాఫ్ నర్స్ వసంత, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, మెప్మా ఆర్పీలు,కిషోర బాలికలు, మహిళలు పాల్గొన్నారు.



# పంచాయతీరాజ్ ట్రిబ్యునల్ సభ్యుడు భాషా వేణుగోపాల్ యాదవ్‌కు ఉప్లూర్ గ్రామ ప్రజల ఘన స్వాగతం

**నేషనలిస్ట్ వాయిస్ న్యూస్ మే 18:**

నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం కమ్మర్‌పల్లి మండలం ఉప్లూర్ గ్రామానికి చెందిన టీపీసీసీ అధికార ప్రతినిధి భాషా వేణుగోపాల్ యాదవ్ ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీరాజ్ ట్రిబ్యునల్ సభ్యునిగా నియమితులైన విషయం తెలిసిందే. పదవి బాధ్యతలు స్వీకరించిన అనంతరం తొలిసారిగా స్వగ్రామానికి విచ్చేసిన ఆయనకు గ్రామ ప్రజలు, మహిళలు, యువకులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు భారీ ఎత్తున ఘన స్వాగతం పలికారు. గ్రామంలోని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం వద్ద నుంచి ప్రారంభమైన స్వాగత ర్యాలీలో పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం గ్రామ ప్రజలతో కలిసి బాల రాజేశ్వర స్వామి దేవాలయం వరకు ర్యాలీగా వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

తదుపరి ఏర్పాటు చేసిన సభలో గ్రామ సర్పంచ్ ఎనుగందుల శైలేందర్ మాట్లాడుతూ.. "ఉప్లూర్ గ్రామ ముద్దుబిడ్డ అయిన వేణుగోపాల్ యాదవ్ పేద కుటుంబంలో జన్మించి ఎన్నో రాజకీయ ఒడి దుడుకులను ఎదుర్కొంటూ పట్టుదలతో ముందుకు సాగి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సన్నిధిలో మంచి గుర్తింపు పొందడం గర్వకారణం. ఆయనను పంచాయతీరాజ్ ట్రిబ్యునల్ సభ్యునిగా నియమించడం గ్రామానికి ఎంతో గౌరవప్రదమైన విషయం" అని అన్నారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు చేపట్టి గ్రామాభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు.

ఈ సందర్భంగా భాషా వేణుగోపాల్ యాదవ్ మాట్లాడుతూ.. "నాకు ఇంత పెద్ద ఎత్తున ఘన స్వాగతం పలికిన గ్రామ ప్రజలకు, మహిళా సోదరీమణులకు, యువతకు,పార్టీ నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాపై ఉంచిన నమ్మకాన్ని



నిలబెట్టుకుంటూ, నాకు అప్పగించిన బాధ్యతలను నిష్పాక్షికంగా నిర్వహిస్తాను.అలాగే ఉప్లూర్ గ్రామ అభివృద్ధికి అవసరమైన నిధులు మంజూరు చేయించే దిశగా కృషి చేస్తాను" అని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ తక్కురి శేఖర్,మండల ఉపాధ్యక్షుడు వన్నెల రాజేశ్వర్,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నరేందర్, కాంగ్రెస్ నాయకులు గంగారెడ్డి,తిరుపతి రెడ్డి,అడ్వకేట్ సుంకరి విజయ్,సాదుల్లా రాకేష్,అనిల్,డాక్టర్ నరేష్,శ్రీనివాస్, సాదిక్, ఆంజనేయులు, సల్మాన్,క్రాంతి రెడ్డి, సాగర్,రమేష్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# పిల్లలను ప్రభుత్వ బడిలో చేర్పించండి చక్కగా చదివిస్తాం

**రాయికల్ మే 18. నేషనలిస్ట్ వాయిస్:**

కార్పొరేట్ స్థాయి విద్య ప్రభుత్వ పాఠశాలల్లో అందుతుందని,తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని ఆలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు భీమనాతి లక్ష్మయ్య అన్నారు.సోమవారం రాయికల్ మండలంలోని ఆలూరు గ్రామంలో విద్య వారోత్సవాలు బడిబాట కార్యక్రమంలో భాగంగా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులు చేస్తున్న పని ప్రదేశానికి వెళ్లి తమ పిల్లలను ఆలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చేర్పించి వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతోపాటు ఉచిత పుస్తకాలు,దుస్తులు,మధ్యాహ్న భోజన పథకం,తదితర సౌకర్యాలను ప్రభుత్వం కల్పిస్తుందన్నారు.అనంతరం కూలీలకు ఉపాధ్యాయులు ఎండ వేడిమిని నుండి ఉపశమనం పొందడానికి మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నల్లాల స్వామి,జడ్పీహెచ్ఎస్ ఆలూరు ప్రధానోపాధ్యాయులు భీమనాతి లక్ష్మయ్య,ఉప సర్పంచ్ సల్ల మహేష్, ఉపాధ్యాయులు ఆకు రమేష్,కురిమిళ్ళ మల్లేష్,వార్డు సభ్యులు వేల్పుల జీవరత్నం,నల్లాల శేఖర్,చిలుక సంజీవ్,ఫీల్డ్ అసిస్టెంట్ గాజెంగి నర్సయ్య,కూలీలు తదితరులు పాల్గొన్నారు.



# ఆలూర్ మండలంలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్-2026 కార్యక్రమం

## డోర్ టు డోర్ ఓటర్ వెరిఫికేషన్ సర్వేకు ప్రజలు సహకరించాలి... తహసీల్దార్ రమేష్...

**ఆలూర్ మే 18 నేషనలిస్ట్ వాయిస్**

ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఆలూర్ మండలంలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ూ×=)––2026 కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ ౘ ఏఈఆర్ఓ ఎం. రమేష్ తెలిపారు. జూన్ 25 నుంచి జూలై 24 వరకు మండల వ్యాప్తంగా డోర్ టు డోర్ ఓటర్ వెరిఫికేషన్ సర్వే చేపట్టనున్నట్లు వెల్లడించారు. ప్రీ––ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా 2002 ఓటరు జాబితాలో ఉన్న ఓటర్లతో పాటు వారి కుటుంబ సభ్యుల మ్యాపింగ్ కొనసాగుద తోందన్నారు. ప్రతి ఓటరు తమ బీఎల్ఓను సంప్రదించి వివరాలు నమోదు చేసుకోవాలని సూచించారు.ప్రతి ఇంటికి బీఎల్ఓలు వెళ్లి ఓటర్ల వివరాలను పరిశీలిస్తారని, ఓటరు జాబితా పారదర్శకంగా రూపొందించేందుకు ప్రజలు పూర్తి సహకారం అందించాలని తహసీల్దార్ రమేష్ కోరారు.



# ఫిట్ అండ్ యాక్టివ్ తెలంగాణ 2కే రన్‌లో ఎమ్మెల్యే జారె

**అశ్వారావుపేట, మే 18, నేషనలిస్ట్ వాయిస్.**

ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాల్లో భాగంగా ఆరోగ్యవంతమైన తెలంగాణ నిర్మాణమే లక్ష్యంగా సోమవారం అశ్వారావుపేట నియోజకవర్గ కేంద్రం మరియు దమ్మపేట మండల కేంద్రాలలో నిర్వహించిన "ఫిట్ అండ్ యాక్టివ్ తెలంగాణ 2కే రన్" కార్యక్రమం ఉత్సాహభరితంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే జారె ఆదినారాయణ నాయకత్వం వహించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, యువత, విద్యార్థులు, పోలీస్ శాఖ సిబ్బంది, వివిధ శాఖల అధికారులు, క్రీడాభిమానులు భారీగా పాల్గొని పరుగులు తీశారు. ప్రజలు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, ప్రతి ఒక్కరూ నిత్యం వ్యాయామం, నడక, క్రీడలను జీవితంలో భాగంగా మార్చుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి క్రీడలపై ఆసక్తి పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమం అనంతరం పాల్గొన్న వారిని ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జూపల్లి రమేష్, ఆత్మ కమిటీ చైర్మన్ సుంకపల్లి వీరభద్రరావు, మున్సిపల్ కమిషనర్, మండల అధ్యక్షులు చిన్నశెట్టి సత్యనారాయణ, కక్కిరాల రమేష్, మాజీ మండల అధ్యక్షుడు తుమ్మా రాంబాబు, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు జూపల్లి కోదండ వెంకట రామారావు, దమ్మపేట మండల అధ్యక్షుడు కాకా రమేష్, రేమల్ల కేదార్నాథ్, ఎంపీడీవో రవీందర్ రెడ్డి, ఎంపీవో రామకోటి రెడ్డి, ఎస్ఐలు వై.రాజు, సాయి కిషోర్ రెడ్డి, ఎంఈఓ, దమ్మపేట సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబు, వైస్ సర్పంచ్ ఆంగోతు శ్రీను, వార్డ్ మెంబర్లు మరియు మున్సిపల్ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.





# "రైతులను రెచ్చగొట్టొద్దు...

## ప్రతి గింజను కాంగ్రెస్ ప్రభుత్వమే కొంటుంది"

**నేషనలిస్ట్ వాయిస్ న్యూస్ మే 18:**

నిజామాబాద్ జిల్లా కమ్మర్‌పల్లి మండల కేంద్రంలోని కోనసముందర్ గ్రామంలో వరి ధాన్యం కొనుగోళ్లు వేగంగా కొనసాగుతున్నాయని, ఇప్పటివరకు 90 శాతం కొనుగోళ్లు పూర్తయ్యాయని కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు సామ మహేందర్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రైతుల సమస్యలను పరిష్కరించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందన్నారు. ప్రతి రైతు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని స్పష్టం చేశారు. మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి రాజకీయ ప్రయోజనాల కోసం రైతులను తప్పుదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ఓటు బ్యాంకు రాజకీయాల కోసమే కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. రైతులు ఎలాంటి అపోహలకు లోనుకాకుండా ప్రభుత్వంపై నమ్మకం ఉంచాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో ప్రతి గింజ వరి ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని స్పష్టం చేశారు, మిగిలిన ధాన్యాన్ని కూడా త్వరితగతిన కొనుగోలు చేస్తామని తెలిపారు.



# దారుణ హత్య

**సికింద్రాబాద్..మే 18. నేషనలిస్ట్ వాయిస్**

మోండా మార్కెట్ పోలీస్ స్టేషన్ పరిధిలో దారుణ హత్య చోటుచేసుకుంది..పెద్ద నర్సింహులు అనే వ్యక్తిని అతని స్నేహితుడు బొట్ల ఉత్తమ్ హతమార్చాడు..హరిహరా కళాభవన్ ఎదురుగా ఉన్న ఎన్.టి.పి.సి భవనంలోని ఐదవ అంతస్తుపై ఉన్న టెర్రస్ పై ఈ ఘటన చోటుచేసుకుంది..నిన్న రాత్రి ఇద్దరు స్నేహితులు మద్యం సేవించిన అనంతరం తలెత్తిన గొడవలో విచక్షణ కోల్పోయిన ఉత్తమ్ నర్సింహులు ను అక్కడే ఉన్న రాడ్డు..మద్యం సీసా తో బలంగా కొట్టగా అక్కడికి అక్కడే నరసింహులు మృతి చెందాడు..ఉదయం లేటు గా సమాచారం తెలుసుకున్న మార్కెట్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు.. అదే బిల్డింగ్ఐదవ అంతస్తు లో స్టయిల్స్ వర్క్ కోసం పని కోసం వస్తున్న నర్సింహులు..ఉత్తమ్ లు టెర్రస్ పై మద్యం సేవిస్తుండగా గొడవకు దారితీసి ఉండవచ్చు అని పోలీసులు భావిస్తున్నారు..ఇద్దరు ఇతర జిల్లాల నుండి బ్రతుకుదెరువు కోసం బేగంపేట ఓల్డ్ కస్టమ్స్ బస్తీ కి వచ్చి అక్కడే అడ్డా కూలీలుగా కొనసాగుతున్నట్లు పోలీసులు తెలిపారు..నిందితుడు ఉత్తమ్ పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు..



# కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో ఏఐటీయూసీ విఫలం




**మందమర్రి, మే 18 నేషనలిస్ట్ వాయిస్:**

కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో ఏఐటీయూసీ సంఘం పూర్తిగా విఫలమైందని ఐఎన్టీయూసీ నాయకులు కాంపల్లి సమ్మయ్య, దేవి భూమయ్య, నరేందర్ లు తెలిపారు. సోమవారం పట్టణంలోని ప్రెస్ క్లబ్ ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, గుర్తింపు సంఘంగా ఉన్న ఏఐటీయూసీ కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైందని అన్నారు. రెండు సంవత్సరాల ఆరు నెలలు నుండి కార్మికులకు ఇచ్చిన హామీలను ఇప్పటివరకు అమలు చేయలేకపోయారని ఆరోపించారు. 10 సంవత్సరాలు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ కార్మిక అనుబంధ సంస్థ టీబీజీకేఎస్ చేసింది ఏమీ లేదని అన్నారు. ఎన్నో కార్మిక సమస్యలను పోరాడి సాధించిన ఐఎన్టీయూసీ సంఘాన్ని నిందించడం సరైనది కాదన్నారు. కార్మికుల సమస్యలు తెలంగాణ కనీస వేతనాల బోర్డ్ చైర్మన్ సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ నాయకత్వంలోనే పరిష్కారం అవుతాయని తెలిపారు. రాబోయే రోజుల్లో ఐఎన్టీయూసీ విజయం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. డిపెండెంట్ ఉద్యోగాల విషయంలో ఐఎన్టీయూసీ నిరంతరం చిత్తశుద్ధితో కృషి చేస్తోందని తెలిపారు. సంబంధిత అధికారులు, మంత్రులను ఎప్పటికప్పుడు కలిసి కార్మికుల సమస్యలను వివరిస్తున్నామని తెలిపారు. జూన్‌లో 300కు పైగా డిపెండెంట్ ఉద్యోగాల అపాయింట్‌మెంట్ లెటర్లు వారి ఇళ్లకు చేరనున్నాయని వెల్లడించారు. గుర్తింపు సంఘంగా గెలిచిన ఏఐటీయూసీ ఇప్పటివరకు కార్మికులకు ఉపయోగపడే విధంగా ఏ పని చేయలేదని, కార్మికులు ఈ విషయాన్ని గమనించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పి వెంకటస్వామి, ఆర్ శ్రీనివాస్, కె ఒదెలు, డి చంద్రశేఖర్ రెడ్డి, బిక్షపతి ఆంజనేయులు, బి సదయ్య, కె తిరుపతి, ఎస్ రాములు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో బాల్య వివాహాల నివారణలో విశేష సేవలు అందిస్తున్న పోలీస్ అక్క బృందం

**ఆదిలాబాద్ జిల్లా నేషనలిస్ట్ వాయిస్ మే 18**

స్వయంగా సమాచారం అందిస్తున్న పాఠశాల విద్యార్థులు షి టీం బృందం తో ప్రత్యేక పర్యవేక్షణ 2025 లో 11, 2026 లో 26 నిలిపివేసిన బాల్య వివాహాలు పోలీస్ అక్క సిబ్బంది తో సమావేశం ఏర్పాటు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ బాల్య వివాహాల నిర్మూలనకు ఆదిలాబాద్ జిల్లా పోలీస్ శాఖ ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ తెలిపారు. ఈ రోజు పోలీస్ అక్క సిబ్బంది తో పోలీస్ ముఖ్య కార్యాలయం లో సమావేశం ఏర్పాటు చేసి సిబ్బందికి పలు సూచనలు చేశారు. జిల్లాలో బాల్య వివాహాలను అరికట్టేందుకు పోలీస్ అక్క, షీ టీం బృందాలు నిరంతరం అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ, ఫిర్యాదులపై తక్షణ స్పందనతో చర్యలు తీసుకుంటున్నాయని పేర్కొన్నారు. 2025 సంవత్సరంలో మొత్తం 11 బాల్య వివాహాలను అడ్డుకోగా, అందులో పోలీస్ అక్క బృందం 3, షీ టీం 8 కేసుల్లో కీలక పాత్ర పోషించిందన్నారు. 2026 సంవత్సరంలో ఇప్పటివరకు మొత్తం 26 బాల్య వివాహాలను అడ్డుకోగా, పోలీస్ అక్క బృందం 23, షీ టీం 3 కేసుల్లో స్పందించి బాలికల భవిష్యత్తును కాపాడినట్లు తెలిపారు. పాఠశాలలు, గ్రామాలు, కళాశాలల్లో నిరంతరం అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ తల్లిదండ్రులకు చట్టాలపై అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. బాల్య వివాహాలు నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. గత నెల లో పోలీస్ అక్క సిబ్బంది 225 గ్రామాలను సందర్శించి, 207 అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. 15 ఈ పెట్టి కేసులు నమోదు కావడం జరిగిందని తెలిపారు. పాఠశాలలు, గ్రామాలను సందర్శించి వేధింపులపై మరింత సమాచారం సేకరించాలని, మహిళలు న్యాయం చేయాలని తెలిపారు. ప్రస్తుతం జరుగు నేరాలను తెలిపి చైతన్య పరచడం చేయాలని తెలిపారు. బాల్య వివాహాలపై



అనుమానాస్పద సమాచారం తెలిసిన వెంటనే డయల్-100 లేదా సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. జిల్లాలో ప్రతి బాలిక విద్యను కొనసాగించి, సురక్షిత భవిష్యత్తు వైపు అడుగులు వేయాలనే లక్ష్యంతో పోలీస్ శాఖ పనిచేస్తోందని జిల్లా ఎస్పీ తెలిపారు. స్వయంగా సమాచారం అందిస్తున్న పాఠశాల విద్యార్థులు, అది అభినందనీయం అని తెలిపారు. నెల రోజులలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన పోలీస్ అక్క సిబ్బందికి ప్రశంసా పత్రాలు అందజేసి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిఐ లు బి డి ప్రేమ్ కుమార్, కె ఫణిదర్, షి టీం సిబ్బంది సుశీల,వాణిశ్రీ, లావణ్య, రోహిణి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఈఏపీసెట్‌లో కృష్ణవేణి వికాస్ విజయభేరి!!

## -అగ్రికల్చర్, ఫార్మసీ, ఇంజనీరింగ్ విభాగాల్లో విద్యార్థుల ప్రతిభ

## -విద్యార్థులను అభినందించిన కళాశాల కరస్పాండెంట్ నాగండ్ల రవికుమార్

**గోదావరిఖని మే 18 నేషనలిస్ట్ వాయిస్**

గోదావరిఖనికి చెందిన కృష్ణవేణి వికాస్ జూనియర్ కాలేజీ విద్యార్థులు తెలంగాణ ఈఏపీసెట్--2026 ఫలితాల్లో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయిలో మెరుగైన ర్యాంకులు సాధించారు. విద్యార్థుల విజయాలతో కళాశాల మరోసారి తన ప్రతిష్టను చాటుకుంది.

అగ్రికల్చర్ అండ్ ఫార్మసీ విభాగంలో ఎం. సాత్విక 4585 ర్యాంకు సాధించగా, మెహక్ ఫాతిమున్నిసా 21396 ర్యాంకు పొందింది. ఇంజనీరింగ్ విభాగంలో మహమ్మద్ అజీజ్ 23183, జి. సాయి హర్షిత్ 23675, సిహెచ్. వర్షిత్ 23900 ర్యాంకులు సాధించి సత్తా చాటారు.

ఈ సందర్భంగా కళాశాలలో నిర్వహించిన అభినందన కార్యక్రమంలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కళాశాల చైర్మన్ డాక్టర్ రవికుమార్ నాగండ్ల మాట్లాడుతూ... నాణ్యమైన బోధన, క్రమశిక్షణతో కూడిన అకాడమిక్ షెడ్యూల్, నిత్యనూతన స్టడీ మెటీరియల్, వారాంతపు పరీక్షలు, ప్రత్యేక శిక్షణ తరగతులే ఈ విజయాలకు ప్రధాన కారణమన్నారు. ఇంటర్మీడియట్ విద్యతో పాటు ప్రారంభం నుంచే ఈఏపీసెట్ కోచింగ్ అందించడం వల్ల విద్యార్థుల్లో పోటీ ధోరణి పెరిగిందని తెలిపారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల విద్యార్థులకు గత 13 సంవత్సరాలుగా ఉన్నత స్థాయి విద్య అందిస్తూ కృష్ణవేణి వికాస్ విద్యా సంస్థలు విశ్వసనీయతను నిలబెట్టు కుంటు న్నాయని పేర్కొన్నారు.

అధ్యాపకుల సమర్థ బోధన, ప్రత్యేక తరగతులు, సగటు విద్యార్థులపై చూపుతున్న ప్రత్యేక శ్రద్ధ ఫలితంగానే రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధ్యమయ్యాయని ప్రిన్సిపల్ ఎం. వెంకన్న తెలిపారు.

ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్లు నాగండ్ల జమున, రవికుమార్, వైస్ ప్రిన్సిపల్ నర్సింగరావు, ఫిజిక్స్ లెక్చరర్ సనా శ్రీనివాస్, కెమిస్ట్రీ లెక్చరర్ మురళి, మ్యాథ్స్ లెక్చరర్లు సుధాకర్, నరేందర్, బోటనీ లెక్చరర్ అనూష, జువాలజీ లెక్చరర్ స్రవంతి తదితరులు పాల్గొని విద్యార్థులను అభినందించారు.

## ప్రజా పాలన--ప్రగతి ప్రణాళికలో 99 భాగంగా

## యోగ, వాకింగ్‌తో ఆరోగ్య పరిరక్షణ : ఎంపీడీవో ఆదర్శ్ గౌడ్

**నేషనలిస్ట్ వాయిస్ దినపత్రిక చిన్నంబావి, మే 18:**



ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమాల్లో భాగంగా చిన్నంబావి మండల కేంద్రంలో సోమవారం 2కే రన్ నిర్వహించారు. ఎంపీడీవో సూర్ణ ఆదర్శ్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, అంగన్‌వాడీ టీచర్లు, క్రీడాకారులు, వివిధ శాఖల సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో ఆదర్శ్ గౌడ్ మాట్లాడుతూ ప్రతిరోజూ యోగ, రన్నింగ్, వాకింగ్. శ్వాస ధ్యానం వంటి వ్యాయామాలు చేయడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడు కోవచ్చ న్నారు. శారీరక దృఢత్వంతో పాటు మానసిక ప్రశాంతత కూడా లభిస్తుందని తెలిపారు. ప్రజల్లో ఆరోగ్య చైతన్యం పెంపొందించేందుకే ప్రభుత్వం ఇలాంటి కార్యక్రమాలు నిర్వహి స్తోందన్నారు. కార్యక్రమంలో ఎంపీఓ రామస్వామి, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాసులు, కంప్యూటర్ ఆపరేటర్లు సంపంగి ఈశ్వర్, నరేష్ నాయుడు, సర్పంచులు, ఉప సర్పంచులు, గ్రామ కార్యదర్శులు, 108 సిబ్బంది, అంగన్‌వాడీ టీచర్లు, ప్రభుత్వ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 48వ డివిజన్లో ఇందిరమ్మ చీరల పంపిణీ చేసిన కార్పొరేటర్ నిర్మల తిరుపతి

## ఎమ్మెల్యే ఠాకూర్ మక్కాన్సింగ్

**ద్వారకా నగర్ మే 18 నేషనలిస్ట్ వాయిస్**

తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన లిఇందిరమ్మ చీరలు పంపిణీ కార్యక్రమం ఈరోజు 48వ డివిజన్ లో రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ ఆదేశాల మేరకు రామగుండం కార్పొరేషన్ మేయర్ మహంకాళి స్వామి సహకారం తో స్వశక్తి పొదుపు మహిళా సంఘాల మహిళలకు ఈ ఇందిరమ్మ చీరలను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రామగుండం 48 వ డివిజన్ కార్పొరేటర్ రేణుకుంట్ల నిర్మలాదేవి తిరుపతి పాటుఅంజలీ,ా లు వనజ,రాజాలక్ష్మిమరియు పొదుపు సంఘాల మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా 48 వ కార్పొరేటర్ రేణుకుంట్ల నిర్మలాదేవి తిరుపతి కృతజ్ఞతలు తెలియజేసినారు.



# తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయండి

## -అధికారులకు ఎమ్మెల్యే జిఎంఆర్ ఆదేశం

**దేవరకద్ర, మే 18 నేషనలిస్ట్ వాయిస్ :**

తడిసిన ధాన్యాన్ని సైతం కొనుగోలు చేయాలని అధికారులను మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి (జిఎంఆర్) ఆదేశించారు. దేవరకద్ర నియోజకవర్గ పరిధిలోని కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలో నూతన మున్సిపల్ భవన నిర్మాణానికి సంబంధించిన డిజైన్ను ఎమ్మెల్యే జీఎంఆర్ పరిశీలించారు. అనంతరం స్థానిక పిఎసిఎస్ కార్యాలయంలో వరి కొనుగోలుకు సంబంధించి కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని గుత్తేదార్లతో ఎమ్మెల్యే మాట్లాడారు. అలాగే లారీలను సకాలంలో ఏర్పాటు చేయాలని కూడా ఎమ్మెల్యే ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, సంబంధిత అధికారులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పలు అభివృద్ధి పనుల కొరకు ఎంపీకి వినతి పత్రం అందజేసిన రేగుంట సర్పంచ్

**మల్లాపూర్,మే 18,నేషనలిస్ట్ వాయిస్:**

మల్లాపూర్ మండలంలోని రేగుంట గ్రామానికి చెందిన పల్లె దావఖాన భవనం శిథిలావస్థకు చేరడంతో అట్టి భవనాన్ని కూల్చి కొత్త భవనాన్ని నిర్మించవలసిందిగా అలాగే అంగన్వాడి భవనాల గురించి మరియు గ్రామంలోని పలు సమస్యల గురించి రేగుంట సర్పంచ్ తీట్ల లహరి రాజేష్ నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ కి వినతి పత్రం అందజేశారు. ఇట్టి విషయమై ఎంపీ అరవింద్ సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ మండల బిజెపి అధ్యక్షులు గోపిడి శ్రీనివాస్, లవంగ శివ, ఎర్ర లక్ష్మి, బండారి వెంకటేష్, బాస రాజారెడ్డి, కుందేళ్ళ వినోద్ తదితరులు పాల్గొన్నారు.




# కెమిస్ట్ ల సమస్యలను పార్లమెంట్ లో ప్రస్తావించాలి

## హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ కి విజ్ఞప్తి చేసిన కెమిస్ట్ లు

**హైదరాబాద్, మే 18:**

దేశ వ్యాప్తంగా కెమిస్ట్ లు ఎదుర్కొంటున్న సమస్యలను పార్లమెంట్ లో ప్రస్తావించి పరిష్కరించే విధంగా చూడాలని కోరుతూ తెలంగాణ ఛాంబర్ ఆఫ్ కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్ అధ్యక్షుడు డాక్టర్ ఫీసులాల్ జైన్ ఆధ్వర్యంలో ప్రతినిధి బృందం సోమవారం హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఓవైసీని కలిసి వినతి పత్రం అందజేశారు. కెమిస్ట్ ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ... ఈ నెల 20వ తేదీన ఆల్ ఇండియా ఆర్గనైజేషన్ ఆఫ్ కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్ ఇచ్చిన పిలుపు మేరకు దేశ వ్యాప్త మెడికల్ షాపుల బంద్ కు మద్దతు ఇవ్వాలని వారు ఎంపీ అసదుద్దీన్ ను కోరారు. అన్ లైన్ ద్వారా మెడిసిన్ విక్రయాలు, కార్పొరేట్ సంస్థల అధిక డిస్కౌంట్లను వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. నకిలీ, నాణ్యత లేని మందుల విక్రయాలను పూర్తిగా అరికట్టాలని, ఇది ప్రజారోగ్య భద్రతకు అత్యంత అవసరమని అన్నారు.



# కాజ్ వే నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే జీఎంఆర్

**దేవరకద్ర, మే 18 నేషనలిస్ట్ వాయిస్**

మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం పరిధిలోని మదనాపురం మండలం దంతనూరు మరియు శంకరంపేట గ్రామాల మధ్యలో ఉన్న వాగుపై దాదాపు 1 కోటి రూపాయల నిధులతో నిర్మించే బ్రిడ్జ్ (కాజ్ వే) నిర్మాణానికి సోమవారం నిర్వహించిన భూమి పూజలో ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి (జిఎంఆర్) పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాలలో పాల్గొన్న ఎమ్మెల్యే జీఎంఆర్

**దేవరకద్ర,మే 18 నేషనలిస్ట్ వాయిస్ :**

మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గ పరిధిలోని కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలో సోమవారం ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ కార్యక్రమాలలో దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి (జిఎంఆర్) పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు తమ కుటుంబం తరఫున నూతన వస్త్రాలు అందజేసి ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పలు వివాహ శుభకార్యాలలో పాల్గొని నూతన వధూవరులను ఎమ్మెల్యే జిఎంఆర్ ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# తెలంగాణలోకి రుతుపవనాలు జూన్ తొలి వారంలో వర్షాలు

మే 18, నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి:




ఎండల తీవ్రతతో అల్లాడుతున్న ప్రజలకు వాతావరణ శాఖ శుభవార్త తెలిపింది. నైరుతి రుతుపవనాలు అండమాన్ సముద్రంలోకి ప్రవేశించాయని, ఇవి మే 26 నాటికి కేరళ తీరాన్ని తాకే అవకాశ ముందని అధికారులు వెల్లడించారు. రుతుపవనాల పురోగతిని బట్టి జూన్ తొలి వారంలో తెలుగు రాష్ట్రాల్లోకి ప్రవేశించే అవకాశముందని అంచనా వేస్తున్నారు. దీంతో తెలంగాణలోని పలు జిల్లాల్లో ఉరు ములు, మెరుపులు, ఈదురు గాలులతో కూడిన వర్షాలు కురిసే సూచనలు కనిపిస్తున్నాయి.అయితే రాష్ట్రం లో మరో నాలుగు రోజుల పాటు ఎండల తీవ్రత కొనసాగనుందని వాతావరణ శాఖ హెచ్చరించింది. పగటి ఉష్ణోగ్రతలు అధికంగా నమోదయ్యే అవకాశం ఉండ టంతో ప్రజలు అవసరం లేకుండా బయటకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది.రుతుపవనాల రాకతో రైతుల్లో ఆశలు చిగురించగా, ఎండలతో ఇబ్బందులు పడుతున్న ప్రజలు ఉపశమనం కోసం ఎదురుచూస్తున్నారు.

# సెల్ టవర్ పనులు నిలిపివేయాలి కాలనీవాసుల వినతి

మెదక్, మే, 18. నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి:

మెదక్ మున్సిపాలిటీ తొలి వార్డు ఔరంగాబాద్ కాలనీలో నివాస గృహాల మధ్య నిర్మాణంలో ఉన్న సెల్ టవర్ పనులను వెంటనే నిలిపివేయాలని కాలనీవాసులు జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్‌లకు వినతి పత్రం సమర్పించారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో యువకులు కిరణ్ కుమార్, ఇసాక్ చాంద్, పాషా స్వామి తదితరులు పాల్గొని సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ కాలనీలోని సర్వే నెంబర్ 204లో జియో సంస్థ సెల్ టవర్ నిర్మాణ పనులు చేపట్టిందని తెలిపారు. టవర్ నిర్మాణం ఇళ్లకు అత్యంత సమీపంలో, సుమారు 50 మీటర్ల పరిధిలో జరుగుతోందని పేర్కొన్నారు. గతంలో కూడా ఇదే టవర్ నిర్మాణ పనులు ప్రారంభించగా, మెదక్ మున్సిపల్ కమిషనర్ మరియు హవేలి ఘనపూర్ ఎమ్మార్వోకు ఫిర్యాదు చేయడంతో పనులు నిలిపివేశారని గుర్తుచేశారు. అయితే ప్రస్తుతం మళ్లీ అదే ప్రాంతంలో టవర్ నిర్మాణం కొనసాగుతుండటంపై కాలనీవాసులు ఆందోళన వ్యక్తం చేశారు. నివాస ప్రాంతాల మధ్య సెల్ టవర్ ఏర్పాటు చేయడం వల్ల ఎలక్ట్రో మాగ్నెటిక్ రేడియేషన్ ప్రభావం చిన్నపిల్లలు, వృద్ధులు మరియు ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉందని వారు పేర్కొన్నారు. అందువల్ల టవర్ నిర్మాణానికి ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతులు ఇవ్వవద్దని అధికారులను కోరారు.



# మే 26న ప్రతిఘటనోద్యమ నేత కామ్రేడ్ జెన్ను స్మారకోపన్యాస సభ

## జెన్ను సభ కరపత్రాలు ఆవిష్కరణ

(నకిరేకల్ నేషనలిస్ట్ వాయిస్ మే 18 )

సీపీఐ (యం-యల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు, ప్రతిఘటనోద్యమ నేత, ఉమ్మడి నల్లగొండ జిల్లా విప్లవోద్యమ అగ్ర శిఖరం కామ్రేడ్ జలగం జనార్దన్ ఏ జెన్ను సార్ ఏ జెన్ను భాయ్ 5వ వర్ధంతి సందర్భంగా జిల్లా వ్యాప్తంగా మే 21 నుండి 26 వరకు స్మారక సభలు జరపాలని, మే 26న నకిరేకల్ పట్టణంలోని యానాల మల్లారెడ్డి స్మారక భవనంలో పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జెన్ను స్మారకోపన్యాసం దేశంలో "నక్సలైట్ ఉద్యమం - దాని ప్రాధాన్యత" అనే అంశంపై జిల్లా సభ ఉంటుందనీ ఈ సభకు అన్ని వర్గాల ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని సీపీఐ (యం-యల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి సాగర్ పిలుపు నిచ్చారు.కామ్రేడ్ జెన్ను సార్ 5వ వర్ధంతి కరపత్రాలను నకిరేకల్ పట్టణంలోని యానాల మల్లారెడ్డి స్మారక భవనంలో ఆవిష్కరణ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కామ్రేడ్ జెన్ను నల్లగొండ జిల్లా విప్లవోద్యమానికి వెన్నెముకలా పని చేశాడని అన్నారు. దేశంలో దోపిడీ, పీడన, అసమానతలు లేని సమాజం కోసం నూతన ప్రజాస్వామిక విప్లవ వెలుగులో జరిగే పోరాటాలకు నల్లగొండ జిల్లాలో జెన్ను నాయకత్వం వహించాడని అన్నారు. సూర్యాపేట ప్రాంతంలో దొరలు, పటేల్లు, భూస్వామ్య వ్యతిరేక పోరాటాలకు సారద్యం వహించాడని తెలిపారు. సారా వ్యతిరేక పోరాటశీ, కూలీ రేట్ల పెంపు ఉద్యమం, జీతగాండ్ల సమ్మెలకు నాయకత్వం వహించాడని తెలిపారు. పీడితులకు నాయకత్వం చైతన్యం అందించి నాయకులు గా మార్చడంలో ఎనలేని కృషి చేశాడని అన్నారు. ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో జేఏసీ కి వెన్నెముకలా పని చేశాడని అన్నారు.కా,, గజ్జి రవి ఏ.ఐ.కె.ఎం.ఎస్ జిల్లా ఉపాధ్యక్షులు మాట్లాడుతూ నక్సల్బరీ సామజిక అవసరమైనదని అన్నారు. కమ్యూనిజం దేశంలో నిరుపేదలకు లక్షల ఎకరాల భూములను పంచిపెట్టిందని తెలిపారు. 1967లో వచ్చిన నక్సల్బరీ ఉద్యమం ప్రజా పోరాటాలకు దిక్సూచిగా నిలిచిందని అన్నారు. సామజిక వెనకబాటుకు కారణమైన వర్గ, కుల సమస్యల నిర్మూలన కై ఉద్యమించినదని తెలిపారు. నేడు దేశంలో ఆర్ ఎస్ ఎస్ నేత్రుత్వంలోని బీజేపీ కేంద్ర ప్రభుత్వం కమ్యూనిజం పై, విప్లవకారులపై ముప్పేట దాడి చేస్తుందని అన్నారు. ఈనేపథ్యంలో జెన్ను స్మారక సభను నక్సలిజం-దాని ప్రాముఖ్యత అనే అంశంపై సభ నిర్వహిస్తున్నామని, ఈసభకు అన్ని వర్గాల ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలన్నారు.
ఈ కార్యక్రమంలో పి వై యల్ జిల్లా అధ్యక్షులు మామిడోజు వెంకటేశ్వర్లు, న్యూడెమోక్రసీ నాయకులు చెరుకు సైదులు, పిట్టల అనిల్, ప్రమోద్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజావాణి సమస్యల పరిష్కారంపై అధికారులు సమన్వయంతో కృషి చేయాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్







మంచిర్యాల జిల్లా ప్రతినిధి, మే 18 (నేషనలిస్ట్ వాయిస్):

ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తుల పరిష్కారంపై అధికారులు సమన్వయంతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్లు పి చంద్రయ్య, వి రాములు లతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. మంచిర్యాల పట్టణం జాఫర్ నగర్ ప్రాంతానికి చెందిన పర్వీన్ సుల్తానా, ఫర్జానా నిరుపేద అయిన తమకు రెండు పడక గదుల ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ వేరువేరుగా అర్జీలు సమర్పించారు. మంచిర్యాల పట్టణానికి చెందిన కమ్మరి రాజేశ్వరి నిరుపేద అయిన తనకు ఒంటరి మహిళ పింఛన్ ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మంచిర్యాల పట్టణం ఎన్టిఆర్ నగర్ కు చెందిన ముజ్జిగ స్వప్న కూలి పని చేసుకుంటూ జీవిస్తున్న నిరుపేద అయిన తనకు ఇందిరమ్మ ఇల్లు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. బెల్లంపల్లి మండలం చాకేపల్లి గ్రామస్తులు తమ గ్రామంలో ఎస్సి నేతకాని గూడెంలో మంజూరు అయిన బోర్ వెల్ ఏర్పాటు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. జన్నారం మండలం వినాయక నగర్ కాలనీవాసులు తమ కాలనీలో ఇండ్ల మధ్యలో నిర్వహిస్తున్న బీడీ ఫ్యాక్టరీని తొలగించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. దండేపల్లి మండలం మాకులపేట గ్రామానికి చెందిన ముత్తినేని రాజమణి తన పొలంలో సాగు చసిన మొక్కజొన్న పంట చేతికి వచ్చే సమయంలో అడవి పందులు పూర్తిగా నాశనం చేశాయని, నష్టపరిహారం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, ప్రజావాణి కార్యక్రమంలో 64 దరఖాస్తులు అందాయని, ప్రతి దరఖాస్తులు క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించే విధంగా అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. మండల ప్రత్యేక అధికారులుగా నియమించబడిన జిల్లా అధికారులు తమ మండలాల పరిధిలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి రైతులకు ఎలాంటి సమస్యలు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మద్దతు ధర చెల్లించి రైతుల వద్ద నుండి ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. రైతుల వద్ద నుండి కొనుగోలు చేసిన వరి ధాన్యాన్ని కేటాయించిన ప్రకారంగా రైస్ మిల్లులు, గోదాములకు తరలించాలని, దిగుమతి, హమాలీల సంఖ్య పెంపుదల అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. అనంతరం ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా మే 18వ తేదీ నుండి 23వ తేదీ వరకు పర్యాటక రంగం ఆధ్వర్యంలో నిర్వహించవలసిన కార్యక్రమాల సంబంధిత కరపత్రాలు, గిరిజనుల సంక్షేమం కోసం దేశవ్యాప్తంగా చేపట్టిన జన జాతీయ గరిమ ఉత్సవ్ 2026 సంబంధిత గోడ ప్రతులను అధికారులతో కలిసి ఆవిష్కరించారు. యువ టూరిజం క్లబ్, అవగాహన కార్యక్రమాలు, హెరిటేజ్ వాక్, స్థానిక ఇన్ఫ్లుయెన్సర్, యూట్యూబర్స్తో సమావేశం, స్వచ్ఛత, టూరిజం బ్రాండ్ విడుదల, పారిశుధ్యం వంటి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ధర్తీ ఆబా జన జాతీయ గ్రామ్ ఉత్కర్ష అభియాన్ లో భాగంగా గిరిజన గ్రామాలలో రహదారులు, త్రాగునీరు, ఆరోగ్యం, విద్యుత్, ఇండ్ల నిర్మాణం వంటి కనీస సదుపాయాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య తెలంగాణ లక్ష్యంగా ప్రభుత్వం కృషి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్







మంచిర్యాల జిల్లా ప్రతినిధి, మే 18 (నేషనలిస్ట్ వాయిస్ ):

ఆరోగ్య తెలంగాణ లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా జిల్లా యువజన క్రీడా శాఖ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కేంద్రంలోని ఐబి చౌరస్తా నుండి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, జిల్లా క్రీడాధికార సంస్థ మైదానం వరకు చేపట్టిన తెలంగాణ మారథాన్-ఫిజికల్ లీటరసి కార్యక్రమంలో డిసిపి భాస్కర్, గుడిపేట 13వ బెటాలియన్ కమాండెంట్ వెంకటేశ్వర్లు, జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి హనుమంత రెడ్డి, జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు చాతరాజుల దుర్గాప్రసాద్, ఎసిపి ప్రకాష్, యువతీ యువకులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, మన దేశం యువ భారతదేశం అని, దేశంలో యువ జనాభా అధికంగా ఉందని తెలిపారు. రాష్ట్ర, దేశ అభివృద్ధిలో యువత అత్యంత కీలకమని, దేశ అభివృద్ధి కార్యక్రమాలలో ఉత్సాహంగా పాల్గొనాలని తెలిపారు. ఆరోగ్యం, క్రమశిక్షణ కలిగి ఉండాలని, వ్యాయామం, యోగ దైనందిన జీవితంలో భాగంగా చేసుకోవాలని తెలిపారు. మాదక ద్రవ్యాలు, మద్యం వల్ల కలిగే అనర్థాలను తెలుసుకొని యువత వాటికి దూరంగా ఉండాలని, మాదకద్రవ్య రహిత తెలంగాణగా సమిష్టిగా కృషి చేయాలని తెలిపారు. నో టు డ్రగ్స్ - ఎస్ టు ఎక్సర్సైజ్ నినాదం దిశగా ప్రతి ఒక్కరు ఆరోగ్యం వైపు అడుగులు వేయాలని, ప్రతి ఒక్కరికి ఆరోగ్యం ఆవశ్యకతపై అవగాహన కల్పించాలని తెలిపారు. ప్రతిరోజు వ్యాయామం చేయడం ద్వారా శారీరక రుగ్మత, మానసిక ఆందోళనల నుంచి బయటపడవచ్చునని, అనారోగ్యం దరిచేరకుండా కాపాడుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, యువతి యువకులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో ఇంధన కొరత లేదు

### -పెట్రోల్, డీజిల్, ఎల్పీజీ సరఫరా పూర్తి స్థాయిలో కొనసాగుతోంది-పుకార్లను నమ్మొద్దంటూ ప్రజలకు ఓఎంసీల విజ్ఞప్తి

### -డీఏసీ విధానం అమలులో తెలంగాణ దేశంలోనే ముందంజ

హైదరాబాద్, మే 18, నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి:




తెలంగాణ రాష్ట్రంలో పెట్రోల్, డీజిల్, గృహావసర ఎల్పీజీ సరఫరా ఎటువంటి అంతరాయం లేకుండా కొనసాగుతోందని చమురు మార్కెటింగ్ సంస్థలు (ఓఎంసీలు) స్పష్టం చేశాయి. రాష్ట్రవ్యాప్తంగా ఇంధన నిల్వలు సమృద్ధిగా ఉన్నాయని, ఎక్కడా కొరత పరిస్థితులు లేవని వెల్లడించాయి. ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, సోషల్ మీడియాలో వస్తున్న తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని సూచించాయి.ఓఎంసీల రాష్ట్ర కో-ఆర్డినేటర్ విడుదల చేసిన ప్రకటన ప్రకారం, రాష్ట్రంలో పెరుగుతున్న అవసరాలకు అనుగుణంగా ఇంధన సరఫరాను నిరంతరం పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. రవాణా, పంపిణీ వ్యవస్థలను మరింత వేగవంతం చేసేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు. ఈ నెల తొలి 15 రోజుల్లోనే పెట్రోల్ సరఫరాలో 14.2 శాతం, డీజిల్ సరఫరాలో 15.7 శాతం వృద్ధి నమోదైందని వెల్లడించారు.వేసవి కాలంలో అధిక ఉష్ణోగ్రతల కారణంగా గృహావసర ఎల్పీజీ వినియోగంలో సాధారణ తగ్గుదల కనిపిస్తోందని తెలిపారు. దీంతో సిలిండర్ బుకింగ్స్ కూడా కొంత మేర తగ్గాయని పేర్కొన్నారు. అయినప్పటికీ రాష్ట్రవ్యాప్తంగా ఎల్పీజీ సరఫరా ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనసాగుతోందని వెల్లడించారు. ఈ నెలలో నిన్నటి వరకు మొత్తం 20.06 లక్షల గృహావసర ఎల్పీజీ సిలిండర్లను వినియోగదారులకు అందజేసినట్లు తెలిపారు. ఇది వేసవి సీజన్‌కు సాధారణ సరఫరా స్థాయేనని వివరించారు. ఎల్పీజీ వినియోగదారులు ఎస్ఎంఎస్, మిస్డ్ కాల్, ఐవీఆర్ఎస్, ఆన్‌లైన్ వేదికల ద్వారా సులభంగా సిలిండర్లు బుక్ చేసుకోవచ్చని ఓఎంసీలు సూచించాయి. అక్రమాలను అరికట్టేందుకు, అసలైన లబ్ధిదారులకు గ్యాస్ సబ్సిడీ ప్రయోజనాలు అందేలా చూసేందుకు డెలివరీ అథెంటికేషన్ కోడ్ (డీఏసీ) విధానాన్ని కచ్చితంగా అమలు చేస్తున్నట్లు వెల్లడించాయి. ప్రస్తుతం తెలంగాణలో డీఏసీ అమలు 95 శాతానికి పైగా ఉందని, త్వరలోనే వంద శాతానికి చేర్చే లక్ష్యంతో పనిచేస్తున్నట్లు పేర్కొన్నాయి. ఇందుకు వినియోగదారులు, గ్యాస్ ఏజెన్సీల సహకారం అవసరమని కోరాయి.ఇటీవల సోషల్ మీడియాలో ఇంధన కొరత, పెట్రోల్ బంకుల మూసివేత వంటి తప్పుడు వార్తలు ప్రచారంలోకి వస్తున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఓఎంసీలు విజ్ఞప్తి చేశాయి. అధికారిక సంస్థలు విడుదల చేసే సమాచారాన్నే విశ్వసించాలని, వదంతులను నమ్మి ఆందోళనకు గురికావద్దని మరోసారి స్పష్టం చేశాయి.

# ప్రకృతి వైపరీత్యాలను ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలి

## -జిల్లా కలెక్టర్ అంకిత్-బూర్గంపాడులో వివిధ శాఖల సమన్వయంతో మాక్ డ్రిల్ నిర్వహణ







**భద్రాద్రి కొత్తగూడెం,మే18(నేషనలిస్ట్ వాయిస్ ):**

తెలంగాణ రాష్ట్రంలో విపత్తుల నిర్వహణ వరదలు అగ్నిప్రమాదాల సమయంలో తీసుకోవాల్సిన ముందు జాగ్రత్తలు సహాయక చర్యలపై సోమవారం రాష్ట్రవ్యాప్తంగా 11 జిల్లాల్లో నిర్వహించిన మాక్ డ్రిల్ కార్యక్రమాన్ని రాష్ట్ర రెవెన్యూ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, విపత్తు నిర్వహణ శాఖ కార్యదర్శి హరిచందన, రాష్ట్ర విపత్తు స్పందన అగ్నిమాపక శాఖ డీజీ విక్రమ్ సింగ్ మాన్, హైడ్రా కమిషనర్ రంగనాథ్, ఎన్‌డీఎంఏ లీడ్ కన్సల్టెంట్ మేజర్ జనరల్ (రిటైర్డ్) సుధీర్ బెల్, ఎన్‌డీఆర్ఎఫ్, ఎస్‌డీఆర్ఎఫ్ ఉన్నతాధికారులతో కలిసి జూమ్ మీటింగ్ ద్వారా పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో విపత్తుల నిర్వహణ వ్యవస్థను మరింత పటిష్టం చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని అందులో భాగంగానే రాష్ట్రవ్యాప్తంగా మాక్ డ్రిల్స్ నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రాణనష్టాన్ని నివారించడమే ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమని ప్రజలు ఎలాంటి భయాందోళనలకు గురికావద్దని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తూ ప్రజలకు తక్షణ సహాయం అందించేలా యంత్రాంగం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఐడీఓసీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఎమర్జెన్సీ ఆపరేషన్ సెంటర్ నుండి జిల్లా కలెక్టర్ అంకిత్, అదనపు కలెక్టర్ వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందనతో కలసి పాల్గొని బూర్గంపాడులో నిర్వహిస్తున్న మాక్ డ్రిల్ కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తూ వివిధ శాఖల అధికారులకు అవసరమైన సూచనలు చేశారు. అనంతరం బూర్గంపాడు మండలంలోని అంబేద్కర్ నగర్, ఎస్సీ కాలనీ ప్రాంతాల్లో క్షేత్రస్థాయిలో పర్యటించి రెస్క్యూ, పునరావాస చర్యలను పరిశీలించారు. ఫైర్ శాఖ అధికారి క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ మాక్ డ్రిల్‌కు ఆరవ బెటాలియన్ టీజీఎస్పీకి చెందిన
కే. శంకర్, సీఆర్పీఎఫ్ కమాండర్ రాజేష్ దోగ్రా అబ్జర్వర్లుగా వ్యవహరించారు. వరద ప్రభావిత ప్రాంతాల నుంచి ప్రజలను లైఫ్ జాకెట్లు, బోట్లు సహాయంతో సురక్షిత ప్రాంతాలకు తరలించడం అంబులెన్స్‌ల ద్వారా పునరావాస కేంద్రాలకు చేర్చడం బాధితులకు త్రాగునీరు భోజనం వైద్య సేవలు తాత్కాలిక నివాస సదుపాయాలు కల్పించడం వంటి చర్యలను డెమో రూపంలో ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో భాగంగా బూర్గంపాడు ఎస్సీ కాలనీ నుంచి 10 మంది గర్భిణీలు, 45 మంది చిన్నారులు సహా మొత్తం 200 మందిని, 26 పశువులను సురక్షితంగా బూర్గంపాడు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రానికి తరలించారు. అక్కడ బాధితులకు తక్షణ వైద్య సేవలు ఆశ్రయం త్రాగునీరు ఆహార సదుపాయాలు కల్పించారు. వివిధ శాఖల అధికారులు ప్రత్యేక స్టాల్స్ ఏర్పాటు చేసి అత్యవసర పరిస్థితుల్లో చేపట్టాల్సిన చర్యలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఫైర్, రెవెన్యూ, ఇరిగేషన్, వైద్య, పశుసంవర్ధక శాఖల సిబ్బంది సమన్వయంతో సేవలు అందించారు. గజఈతగాళ్ల సహాయంతో చేపట్టే రెస్క్యూ విధానాలను కూడా ప్రాక్టికల్‌గా ప్రదర్శించారు. బూర్గంపాడు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రం ఆపరేషన్ సెంటర్లు వైద్య శిబిరాలను జిల్లా కలెక్టర్ అంకిత్ పరిశీలించారు. బాధితులకు అందిస్తున్న త్రాగునీరు, భోజనం, తాత్కాలిక నివాస సదుపాయాలు, అత్యవసర వైద్య సేవలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. వైద్య శిబిరాల ద్వారా అందిస్తున్న సేవలు మందుల పంపిణీ అత్యవసర పరిస్థితుల్లో చేపట్టాల్సిన చర్యలపై అధికారులకు తగిన సూచనలు చేశారు. పునరావాస కేంద్రంలో ఏర్పాటు చేసిన పశువైద్య శిబిరాన్ని కూడా పరిశీలించి పశువులకు అవసరమైన వైద్య సేవలు అందుబాటులో ఉండేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ఎమర్జెన్సీ మేనేజ్‌మెంట్ సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది బాధితులకు సమన్వయంతో సేవలు అందించాలన్నారు. ప్రకృతి వైపరీత్యాలను ఎదుర్కొనేందుకు అధికారులు సిబ్బంది యువత విద్యార్థులు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉండాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో ముందస్తు అప్రమత్తత శాఖల మధ్య సమన్వయం ద్వారా ప్రాణ ఆస్తి నష్టాలను తగ్గించవచ్చన్నారు. ఎన్‌సీసీ విద్యార్థులతో మాట్లాడి అత్యవసర పరిస్థితుల్లో వారు చేపట్టాల్సిన చర్యలపై అవగాహన కల్పించారు. విపత్తుల సమయంలో “గోల్డెన్ అవర్”లో తీసుకునే చర్యలు ప్రాణ రక్షణకు కీలకమని శాఖల మధ్య సమన్వయం ద్వారా తక్షణ సహాయం అందించాల్సిన అవసరం ఉందని తెలిపారు. మాక్ డ్రిల్ ద్వారా జిల్లా యంత్రాంగం అత్యవసర పరిస్థితుల్లో సమన్వయంతో క్రమశిక్షణతో పనిచేసే సామర్థ్యాన్ని ప్రదర్శించిందని భవిష్యత్తులో సంభవించే ప్రకృతి వైపరీత్యాలను సమర్థవంతంగా ఎదుర్కోవడానికి ఇలాంటి మాక్ డ్రిల్‌లు ఎంతో ఉపయోగకరమని జిల్లా కలెక్టర్ అంకిత్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈవో నాగలక్ష్మి, జిల్లా వైద్య శాఖ అధికారి తుకారాం రాథోడ్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, బూర్గం పహాడ్ తాసిల్దార్, ఎంపీడీవో, సంబంధిత శాఖల అధికారులు, ఎన్ డి ఆర్ ఎఫ్, ఎస్ డి ఆర్ ఎఫ్, ఎన్ ఎన్ సి సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

# డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పూర్తి చేయాలి

## సిపిఐ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మునిగడప వెంకటేశ్వర్లు

**భద్రాద్రి కొత్తగూడెం,మే18(నేషనలిస్ట్ వాయిస్):**

పాత కొత్తగూడెంలో గత ప్రభుత్వంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన డబల్ బెడ్ రూమ్ ల నిర్మాణానికి అదనపు నిధులు కేటాయించి నిర్మాణాలను పూర్తి చేసి అర్హులైన లబ్ధిదారులకు అందించాలని మాజీ సిపిఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మునిగడప వెంకటేశ్వర్లు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సోమవారం డివిజన్లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ హయాంలో డబల్ బెడ్రూంల నిర్మాణాన్ని చేపట్టి పూర్తి కాకుండానే లబ్ధిదారులను కేటాయించడం జరిగిందని తెలిపారు. ఇది ఆనాడు ఓట్ల కోసం ప్రభుత్వం చేసిన మోసంగా పరిగణించక తప్పదని ఆయన విమర్శించారు. 2016లో పాత కొత్తగూడెంలో 826 డబుల్ బెడ్ రూమ్ లను నిర్మాణాన్ని ప్రారంభించారని అందులో కనీసం 200 గృహాలు కూడా పూర్తి కాలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల కోసం ఆరోజు హడావుడిగా నిర్మాణాలు పూర్తి కాకుండానే డ్రా తీయడం జరిగిందని అన్నారు. లబ్ధిదారులకు ఎలాంటి మంజూరు పత్రాలు ఇవ్వకుండానే మోసం చేశారని ఆయన విమర్శించారు. అప్పుటి నుండి ఇప్పటికి నిర్మాణాలు పూర్తికాక ఇటు 75 గజాల స్థలంకు, ఇందిరమ్మ గృహాలకు లబ్ధిదారులను అనరులుగా తెల్చారని చెప్పారు. డబుల్ బెడ్ రూమ్ల నిర్మాణం పూర్తికాక ఇటు ఇందిరమ్మ గృహాలు మంజూరు కాక సంకట స్థితిలో డబల్ బెడ్ రూమ్ లబ్ధిదారులు కొట్టుమిట్టాడుతున్నారని అన్నారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి నిధులను కేటాయించి నిర్మాణాలను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. అర్హులైన లబ్ధిదారులకు డబల్ బెడ్రూంలు కేటాయించాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అందులో అనర్హులు ఉంటే వాటి వరకే ఆ జాబితా నుండి తొలగించాలే తప్ప మొత్తానికి మల్ల డ్రా తీస్తామంటే అనేకమంది పేదవారికి అన్యాయం జరిగే ప్రమాదం ఉందని తక్షణమే వాటికి నిధులు కేటాయించి అప్పుడు డ్రా తీసిన అర్హులైన వారికే డబుల్ బెడ్ రూమ్ కేటాయించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో నాయకులు ఓంనారాయణ, గడిదాసు కుమార్, బత్తుల పద్మ, గౌస్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.



# యువత టూరిజం రంగంలో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి

## యువ టూరిజం క్లబ్ పోస్టర్‌ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ అంకిత్

**భద్రాద్రి కొత్తగూడెం,మే18(నేషనలిస్ట్ వాయిస్):**

ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక యాక్షన్ ప్లాన్‌లో భాగంగా రాష్ట్ర పర్యాటక శాఖ ఆధ్వర్యంలో మే 18 నుండి 23 వరకు నిర్వహించనున్న టూరిజం వారోత్సవాల సందర్భంగా “యువ టూరిజం క్లబ్” పోస్టర్‌ను జిల్లా కలెక్టర్ అంకిత్ సోమవారం తన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పర్యాటక రంగానికి విస్తృత అవకాశాలు ఉన్నాయని యువత టూరిజం రంగంపై అవగాహన పెంపొందించుకొని ఉపాధి అవకాశాలను సద్విని యోగం చేసుకోవాలని సూచించారు. టూరిజం శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్యక్రమాలు యువతలో పర్యాటక ప్రదేశాల పట్ల ఆసక్తి పెంచడంతో పాటు వారసత్వ సంపద పరిరక్షణపై అవగాహన కల్పిస్తాయని తెలిపారు. టూరిజం వారోత్సవాల సందర్భంగా జిల్లాలో పలు కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. మే 19న పాల్వంచలోని కిన్నెరసాని ప్రాజెక్ట్ వద్ద టూరిజం అవేర్‌నెస్ డ్రైవ్, మే 20న లక్ష్మీదేవిపల్లి మండలంలోని కారుకొండ రామవరం బౌద్ధ రాక్ కేవ్స్ వద్ద హెరిటేజ్ వాక్, మే 21న జిల్లాలోని యూట్యూబర్లతో సమావేశం, మే 22న బౌద్ధ రాక్ కేవ్స్ ప్రాంతంలో స్వచ్ఛత డ్రైవ్, మే 23న పాల్వంచలోని ఐడాక్‌లో బ్రాండ్ కిట్ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. టూరిజం శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సర్టిఫికేట్ కోర్స్ ఆన్ మ్యూజియాలజీ, సర్టిఫికేట్ కోర్స్ ఆన్ ఆర్కియాలజీ కోర్సులను యువత వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ కోర్సుల ద్వారా పర్యాటక పురావస్తు మ్యూజియం రంగాల్లో ఉపాధి అవకాశాలు పొందవచ్చని తెలిపారు. కోర్సులకు సంబంధించిన పూర్తి వివరాల కోసం కో-ఆర్డినేటర్ డాక్టర్ పి. నాగరాజును సంప్రదించవచ్చని అధికారులు తెలిపారు.



# వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ నిబంధనల ప్రకారం చేపట్టాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్





**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, మే 18 (నేషనలిస్ట్ వాయిస్):**

వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా నిబంధనల ప్రకారం రైతుల వద్ద నుండి నాణ్యమైన ధాన్యం కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. సోమవారం జిల్లాలోని భీమారం మండలం పోలంపల్లి, భీమారం లలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మద్దతు ధర చెల్లించి రైతుల వద్ద నుండి నిబంధనల ప్రకారం నాణ్యమైన ధాన్యం కొనుగోలు చేస్తుందని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఇబ్బందులు లేకుండా త్రాగునీరు, నీడ సౌకర్యాలు కల్పించడంతో పాటు గోనె సంచులు, టార్పాలిన్ కవర్లు, తేమ యంత్రాలు, ప్యాడి క్లీనర్లు ఇతర సదుపాయాలు అందుబాటులో ఉంచాలని నిర్వాహకులకు సూచించారు. వరి ధాన్యం కొనుగోలు విషయంలో ఎలాంటి పొరపాట్లకు తావివ్వకూడదని, కొనుగోలు కేంద్రాల నుండి కొనుగోలు చేసిన ధాన్యాన్ని కేటాయించిన ప్రకారంగా రైస్ మిల్లులకు, గోదాములకు తరలించాలని తెలిపారు. భీమారం మండలం అంకుశపూర్, నస్పూర్ మండల కేంద్రంలో గల రైస్ మిల్లులను జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి బ్రహ్మారావు, జిల్లా మేనేజర్ శ్రీకళలతో కలిసి సందర్శించి ధాన్యం దిగుమతి ప్రక్రియ పరిశీలించారు. రైస్ మిల్లర్లు కొనుగోలు కేంద్రాల నుండి వచ్చిన ధాన్యాన్ని త్వరగా దిగుమతి చేసుకోవాలని తెలిపారు. ఒకరోజులో కనీసం 10 నుంచి 15 లారీల ధాన్యాన్ని దిగుమతి చేసుకోవాలని, అవసరం మేరకు హమాలీల సంఖ్య పెంపొందించుకోవాలని సూచించారు. రవాణా శాఖ ఆధ్వర్యంలో ధాన్యం తరలింపుకు అవసరమైన లారీలను సమకూర్చడం జరుగుతుందని, రైస్ మిల్లుల యజమానులు ధాన్యం దిగుమతి ప్రక్రియ వేగవంతంగా చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికలో భాగంగా నకిరేకల్‌లో మారథాన్ ర్యాలీ లో పాల్గొన్న ప్రభుత్వ విప్ నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

**(నకిరేకల్ నియోజకవర్గం నేషనలిస్ట్ వాయిస్ మే 18 )**

ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా నకిరేకల్ పట్టణంలో నిర్వహించిన మారథాన్ ర్యాలీలో ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా పాలన కార్యక్రమాల ద్వారా ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజలకు చేరవేయడం జరుగుతుందన్నారు. యువత ఆరోగ్యంగా ఉండేందుకు క్రీడలు, వ్యాయామం, మారథాన్‌లాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. ప్రజల్లో ఆరోగ్య చైతన్యం పెంపొందించడంతో పాటు సామాజిక బాధ్యతను గుర్తు చేసే ఉద్దేశంతో ఈ మారథాన్ ర్యాలీ నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, యువత, పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు పట్టణ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కొనుగోలు చేసి తరలించిన ధాన్యం సిఎంఆర్ ప్రక్రియ వెంటనే ప్రారంభించాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, మే 18 (నేషనలిస్ట్ వాయిస్):**

వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా నిబంధనల ప్రకారం రైతుల వద్ద నుండి నాణ్యమైన ధాన్యం కొనుగోలు చేసి రైస్ మిల్లులకు తరలించడం జరుగుతుందని, ఈ క్రమంలో రైస్ మిల్లర్లు ధాన్యం సిఎంఆర్ ప్రక్రియ వెంటనే ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి రాములు, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి బ్రహ్మారావు, జిల్లా మేనేజర్ శ్రీకళ, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్ లతో కలిసి రైస్ మిల్లర్ల అసోసియేషన్ ప్రతినిధులు, రైస్ మిల్లర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి నిబంధనల ప్రకారం మద్దతు ధర చెల్లించి నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేస్తుందని, అకాల వర్షాల నేపథ్యంలో ధాన్యం తడవకుండా గోదాములు, రైస్ మిల్లులకు కేటాయించిన ప్రకారం తరలించడం జరుగుతుందని తెలిపారు. ఈ క్రమంలో గత ఖరీఫ్ లక్ష్యాలు పూర్తి చేసిన రైస్ మిల్లర్లు ఈసారి కేటాయించిన ధాన్యం లక్ష్యాల సాధన ప్రారంభించాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాల నుండి లారీల ద్వారా తరలించిన ధాన్యాన్ని రైస్ మిల్లర్లు త్వరగా దిగుమతి చేసుకోవాలని, రోజుకు 10 నుండి 15 లారీలు దిగుమతి చేసుకునేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఇందు కొరకు అవసరమైన హమాలీల సంఖ్య పెంపొందించుకోవాలని, ధాన్యం దిగుమతిలో ఆలస్యం లేకుండా పర్యవేక్షించాలని తెలిపారు. రవాణా శాఖ ఆధ్వర్యంలో ధాన్యం తరలింపుకు అవసరమైన లారీలను సమకూర్చడం జరుగుతుందని, రైస్ మిల్లుల యజమానులు తమకు కేటాయించిన లక్ష్యాలను నిర్దేశిత సమయంలోగా పూర్తి చేసే విధంగా అధికారుల సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

PRINTED AND PUBLISHED by VASISTA PRINTERS 18-97, 306, 3RD FLOOR, RAJINIGANDHA COMPLEX, KAMALA NAGAR, CHAITANYAPURI, SAROORNAGAR, RANGAREDDY, TELANGANA - 500060, RNI No :TGTEL/25/A4284 EDITOR KOMMU SRINIVAS, Contact - 9666023180 & 8096660656